మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

తిరుపతి | ఆదివారం • 19-2-2023 • సంపుటి:7 • సంచిక:45 • పేజీలు:8 • వెల:రూ.5

AMARAVATHI | ANANTHAPURAM | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHBUBNAGAR | WARANGAL | KHAMMAM

మాఘ మాసం, ఆదివారం, తిథి : చతుర్దశి సా.4.18 వరకు, నక్షత్రం: శ్రవణ, మ :2.44 వరకు, వర్జ్యం: సా.06.14-07.38 వరకు, దుర్ముహూర్తం: సా.04.43-05.29 వరకు, రాహుకాలం: సా.4.49-6.15 వరకు

నందమూరి తారకరత్న

కన్నుమూత

నందమూరి కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి

2

వర్క్ ఫ్రం హోం నుంచి విముక్తం

కనీసం మూడ్రోజులు ఆఫీస్ నుంచి పని చేయాలి

అమెజాన్ సంస్థ కీలకనిర్ణయం

2

శ్రీశైలంలో శివరాత్రి శోభ

భారీగా తరలి రావడంతో సందడిగా గిరులు

పాతాళగంగలో పుణ్యాస్నానాలు అచరించిన భక్తులు

శ్రీశైలం, ఫిబ్రవరి 18 (మనం న్యూస్): ప్రసిద్ధి పుణ్యక్షేత్రం శ్రీశైలం శ్రీభ్రమరాంబికామల్లికార్జున స్వామి దేవాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు కన్నులపండువగా జరుగుతున్నాయి. భక్తులతో శ్రీశైలం కిటకిటలాడుతోంది. శివనామస్మరణతో ఆలయ పురవీధులు మారుమ్రోగు తున్నాయి. స్వామి దర్శనం కోసం శ్రీశైలం ఆలయానికి భక్త జనం పోటె త్తింది. ఆలయ క్యూలైన్లు భక్తులతో కిక్కిరిశాయి. 13 కంపార్ట్‌మెంట్లు భక్తులతో నిండిపోయాయి. స్వామివారి దర్శనానికి సుమారు 8 గంటల సమయం పడుతోంది. శ్రీశైలం ఆలయం శివనామ స్మరణతో మార్మోగిపోతోంది. పాతాళగంగలో భక్తులు పుణ్య స్నానాలచరిస్తున్నారు. అలాగే శ్రీశైలంలో వైభవంగా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి. సాయంత్ర ..మిగతా 2లో

ప్రజలందరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు

పరమ శివుని పర్వదినం శ్రీకరం శుభకరం సకల మంగళకరం : సీఎం జగన్

తాడేపల్లి, ఫిబ్రవరి 18 (మనం న్యూస్) : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలందరికీ మహాశివరాత్రి శుభా కాంక్షలు తెలిపారు. శివరాత్రి పర్వదినాన్ని పుర స్కరించు కొని ప్రజలకు శుభాకాంక్షలు తెలుపు తూ సీఎం వైయస్ జగన్ ట్వీట్ చేశారు. ఊూ ఊూసర్వ సృష్టికీ సంకేతంగా, స్థావర జంగమ సంగమ స్వరూపంగా, లింగమయ్యగా జంగమయ్యగా, శివునిగా భవునిగా సాంబశివునిగా, అనునిత్యం కొలుచుకుంటున్న పరమ శివుని పర్వదినం శ్రీకరం శుభకరం సకల మంగళకరం. పార్వతీ పరమేశ్వరుల శుభాశీస్సులు మనందరికీ అందాలని కోరుకుంటున్నానుఊూఊ అని సీఎం ట్వీట్ చేశారు.

తిరుగుబాట్లు, హింసాత్మక ఘటనలు 80 శాతం తగ్గాయ్: అమిత్ షా

నాగ్‌పూర్, ఫిబ్రవరి 18 : దేశంలో హిం సాత్మక ఘటనలు, తిరుగబాట్లు తగ్గుముఖం పట్టాయని కేంద్రం హోంమంత్రి అమిత్ షా అన్నారు. ప్రధాని మోదీ హయాంలో కశ్మీర్లో ఉగ్రదాడులు, ఈశాన్య రాష్ట్రాల్లో తిరుగుబాట్లు, వామపక్ష తీవ్రవాదం దాదాపు 80 శాతం తగ్గుముఖం పట్టాయని చెప్పారు. ప్రపంచంలో భారత్‌ను అగ్రస్థానంలో చూడాలన్నదే మోదీ ఆకాంక్ష అని పేర్కొన్నారు. ఈ మేరకు లోక్మత్ మీడియా సంస్థ నిర్వహించిన ఓ కార్యక్రమంలో షా మాట్లాడారు. ఈ సందర్భంగా అమృత్‌కాల్‌లో భాగంగా పెట్టుకున్న మూడు లక్ష్యాలను వివరించారు. ''మోదీ ప్రభుత్వం అధికారంలో రాకముందు దేశంలో అంతర్గత భద్రత ఎన్నో సవాళ్లు ఎదుర్కొంది. కశ్మీర్లో ఉగ్రదాడులు జరిగేవి. ఈశాన్య రాష్ట్రాల్లో తిరుగుబాట్లు, వామపక్ష తీవ్రవాదం అధికంగా ఉండేవి. ఇప్పుడు అవి దాదాపు 80 శాతం తగ్గుముఖం పట్టాయి. కశ్మీర్ లోయను ఒక్క ఏడాదే దాదాపు కోటీ 80 లక్షల మంది పర్యాటకులు సందర్శించారు. గడిచిన 70 ..మిగతా 2లో

'దండియాత్ర' స్ఫూర్తితో

'అనపర్తి మార్చ్' నిర్వహిస్తున్నా

- ప్రజల్లో వ్యతిరేకతతోనే ప్రభుత్వంలో అసహనం
- సజ్జల డైరెక్షన్‌లోనే పోలీసుల దాడులు
- గాయపడ్డ టిడిపి కార్యకర్తలకు చంద్రబాబు పరామర్శ
- న్యాయపరంగా పోరాడుతామని హెచ్చరిక

కాకినాడ, ఫిబ్రవరి 18 (మనం న్యూస్): ప్రజల్లో వ్యతిరేకత గమనించే వైసీపీ ప్రభుత్వం అరాచకాలకు పాల్పడుతోందని టిడిపి అధి నేత, ప్రతిపక్షనేత చంద్రబాబు ధ్వజమెత్తారు. అనపర్తిలో పోలీసులను తనపైకి పురిగొల్పి పంపారని మండిపడ్డారు. ముందురోజు సభ నిర్వహణకు అనుమతి ఇచ్చి... ఆ తర్వాత అప్పటికప్పుడు అనుమతి లేదంటూ అరాచకం సృష్టించారని నిప్పులు చెరిగారు. ఇదంతా సజ్జల ..మిగతా 2లో

పోలవరం నిర్వాసితులకు టీడీపీ అండ

2

అధికారంలోకి రాగానే వారికి న్యాయం

నిర్వాసితులకు హామీ ఇచ్చిన చంద్రబాబు

తక్షణమే రాష్ట్రాలకు జిఎస్టీ బకాయిలు

పలు వస్తువులపై జిఎస్టీ తగ్గింపులు

మండలి సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు నిర్మల వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18 (మనం న్యూస్): రాష్ట్రాలకు బకాయి ఉన్న జీఎస్టీ పరిహారం మొత్తాన్ని తక్షణమే విడుదల చేస్తున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. 49వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశం అనంతరం ఆమె ఈ ప్రకటన చేశారు. జూన్‌కు సంబంధించి రూ.16,982 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని నిర్మల చెప్పారు. ప్రస్తుతం కాంపన్సేషన్ ఫండ్‌లో అంత మొత్తం లేకపోయినా కేంద్రం సొంత నిధుల నుంచి ఆ ..మిగతా 2లో

విల్లు-బాణాన్ని చోరీ చేశారు..!'

మేం దానిని మండే 'కాగడా'తో ఎదుర్కొంటాం : ఉద్ధవ్ ఠాక్రే

ముంబయి, ఫిబ్రవరి 18 : శివసేన ఎన్ని కలగుర్తు 'విల్లు- బాణం'ను చోరీ చేశారని శివసేన(యూబీటీ) వర్గం అధినేత ఉద్ధవ్ ఠాక్రే శనివారం మండిపడ్డారు. ఈ క్రమంలో నిందితుడికి గుణపాఠం ..మిగతా 2లో

జొమాటో డెలివరీ బాయ్స్ కోసం

షెల్టర్ హోమ్స్

విశ్రాంతి కోసం ఏర్పాటు చేస్తున్న సంస్థ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18 : జొమాటో.. డెలివరీ బాయ్‌ల అవసరాలను తీర్చేందుకు 'ది షెల్టర్ ప్రాజెక్ట్' అనే కాన్సెప్ట్ ను తీసుకొచ్చింది. వీటినే రెస్ట్ స్టాప్ లు అని కూడా అంటారు. ఈ షెల్టర్ స్టాప్ లో ఫుడ్ డెలివరీ ఎగ్జిక్యూటివ్ లు విశ్రాంతి తీసుకోవచ్చు. 'ప్రతీరోజు కష్టమర్ల ఆకలి తీర్చడంలో డెలివరీ బాయ్స్ కీలక పాత్ర పోషిస్తారు. వాతావరణం ఎలా ఉన్నా అనుకున్న ..మిగతా 2లో

మహామహులే మట్టి కరిచారు.. జగన్ ఓ లెక్కా

పోలీసులే రోడ్డుకు అడ్డంగా ఎలా కూర్చుంటారు

అనపర్తికి రాకుండా చంద్రబాబును అడ్డుకోవడం దారుణం

చంద్రబాబు ఘటనపై గాటుగా స్పందించిన యనమల

కాకినాడ, ఫిబ్రవరి 18 (మనం న్యూస్): జగన్ నిరంకుశ విధానాలు రాష్ట్రంలో సివిల్ వార్‌కు దారితీసేలా ఉన్నాయని టీడీపీ పోలిట్‌బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు ఆందోళన వ్యక్తం చేశారు. రేపు సివిల్ వార్ గాని వస్తే దానికి జగన్ రెడ్డే ప్రధాన కారకుడన్నారు. జగన్ రెడ్డి దుశ్చర్యలకు పోలీసుల వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. ఈ మేరకు సీఎం జగన్ ..మిగతా 2లో

గుండెపోటుతో పాతపాటి సర్రాజు మృతి

పాతపాటి సర్రాజు భౌతికకాయానికి సీఎం వైయస్ జగన్ నివాళులు

పశ్చిమగోదావరి, ఫిబ్రవరి 18 (మనం న్యూస్) : గుండెపోటుతో మరణించిన వైయస్ఆర్సీపీ నాయకుడు, క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్ పాతపాటి సర్రాజు భౌతికకాయానికి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి నివాళులు అర్పించారు. శనివారం మధ్యాహ్నం పశ్చిమగోదావరి జిల్లాలోని పాతపాటి సర్రాజు నివాసానికి చేరుకున్న సీఎం వైయస్ జగన్.. సర్రాజు ..మిగతా 2లో

27 నుంచి ఏపీ బడ్జెట్ సమావేశాలు

అమరావతి, ఫిబ్రవరి 18 (మనం న్యూస్): ఆంధ్రప్రదేశ్ అ సెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు తేదీలు ఖరారు అయ్యాయి. ఈ నెల 27, 28 రెండు రోజుల పాటు బడ్జెట్ సమావేశాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. మొదటి రోజు గవర్నర్ ప్రసంగం, ఆ తర్వాత బీఏసీ సమావేశం ఉండనుంది. అలాగే రెండో రోజు సంతాప తీర్మానాలు, తర్వాత సభ వాయిదా వేయనున్నారు. మళ్లీ తిరిగి మార్చి 6 నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. కాగా, మొత్తం 13 పని దినాల్లో ఏపీ బడ్జెట్ సమావేశాలు జరగనున్నాయి.

కునో జాతీయ పార్క్‌కు మరో 12 చీతాలు

పార్క్‌లో విడుదల చేసిన సిఎం శివరాజ్

2

మాజీ సీఎస్ సోమేశ్ కుమార్ స్వచ్ఛంద పదవీ విరమణ

విఆర్ఎస్‌ను ఆమోదించిన సీఎం జగన్

అమరావతి, ఫిబ్రవరి 18 (మనం న్యూస్): తెలంగాణ ప్రభుత్వ మాజీ సీఎస్, సీనియర్ ఐఏఎస్ అధికారి సోమేశ్ కుమార్ వాలంటరీ రిటైర్మెంట్ తీసుకున్నారు. ఆయన వీఆర్ఎస్ అప్లికేషన్‌కు ఏపీ సీఎం వైఎస్ జగన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఏపీ క్యాడర్ అధికారి అయిన సోమేశ్.. క్యాట్ ఆర్డర్స్ తెచ్చుకుని తెలంగాణలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా కొనసాగారు. అయితే ఏపీ క్యాడర్‌కు ..మిగతా 2లో

ఈ సంజీవినితో డిజిటల్ ఆరోగ్య సేవలు బలోపేతం

ఎంపి విజయసాయిరెడ్డి

విజయవాడ, ఫిబ్రవరి 18 మనం బ్యూరో : డిజిటల్ వైద్య సేవల్లో ఈ-సంజీవిని యాప్ సరికొత్త చరిత్ర సృష్టించిందని, యాప్ ద్వారా దేశ వ్యాప్తంగా 10 కోట్ల టెలీ-కన్సల్టేషన్లు అందించిందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ట్విట్టర్ వేదికగా శనివారం ఆయన పలు అంశాలను వెల్లడించారు. దేశంలో డిజిటల్ హెల్త్ ఎకో సిస్టం నిరంతరంగా బలోపేతం అవుతోందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన ఈ-సంజీవిని యాప్ ద్వారా ప్రజలు తమ ఇంటివద్ద ..మిగతా 2లో

ఎంపీ అవినాష్‌రెడ్డికి సీబీఐ నోటీసులు

కడప, ఫిబ్రవరి 18 (మనం న్యూస్) : ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ బాబాయి, మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య కేసులో కడప ఎంపీ వై.ఎస్.అవినాష్‌రెడ్డికి శనివారం సీబీఐ మరోసారి నోటీసులు జారీ చేసింది. గత నెల 28న ఆయన హైదరాబాద్లోని సీబీఐ కార్యాలయంలో విచారణకు హాజరైన విషయం తెలిసిందే. తాజాగా మరోసారి ఈనెల 24వ తేదీ మధ్యాహ్నం 3గంటలకు హైదరాబాద్లోని కార్యాలయంలో ..మిగతా 2లో

మంచిమాట

గెలవాలన్న కసి నీ కళ్ళల్లో లేనప్పుడు.. సరిపడేంత కృషి నువ్వు చెయ్యలేనప్పుడు.. కలలు నిజమౌతాయని కలగనకు.. అవి ఎప్పటికీ కలలుగానే మిగిలిపోతాయి..!

శుభోదయం

నందమూరి తారకరత్న కన్నుమూత

బెంగళూరు, ఫిబ్రవరి 18: నందమూరి తారకరత్న(39) కన్నుమూశారు. గత 23 రోజుల నుంచి బెంగళూరులోని నారాయణ హృదయాలయలో చికిత్స పొందుతూ శనివారం రాత్రి తుదిశ్వాస విడిచారు. తారకరత్న మృతితో నందమూరి కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఆయన మృతి పట్ల సినీ, రాజకీయ ప్రముఖులు సంతాపం ప్రకటిస్తున్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నారు. తారకరత్నను ప్రాణాలతో కాపాడేందుకు నారాయణ హృదయాలయ వైద్యులు తీవ్రంగా శ్రమించారు. కానీ ఫలితం లేకుండా పోయింది. తారకరత్న ఆరోగ్య పరిస్థితి మరింత విషమించిందని తెలియడంతో.. శనివారం సాయంత్రం వరకు హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ, ఆయన కుటుంబ సభ్యులు ఆస్పత్రికి చేరుకున్నారు. ఈ సందర్భంగా తారకరత్న ఆరోగ్య పరిస్థితి వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. కుప్పంలో నారా లోకేశ్ చేపట్టిన యువగళం యాత్రలో తారకరత్న గుండెపోటుతో కుప్పకూలిన విషయం తెలిసిందే. యాత్ర ప్రారంభమైన కాసేపటికి సమీపంలో ఉన్న మసీదులోకి నారా లోకేశ్ వెళ్లారు. లోకేశ్తో పాటు తారకరత్న కూడా మసీదులోకి వెళ్లారు. ఆ సమయంలో టీడీపీ కార్యకర్తలు అంతా గుంపుగా తరలివచ్చారు. అందరూ ఒక్కసారిగా మీద పడ్డట్టు రావడంతో తారకరత్నకు ఊపిరి ఆడలేదు. ఇదే విషయాన్ని సిబ్బందికి చెప్పడంతో వాళ్లు.. టీడీపీ కార్యకర్తలను దూరంగా వెళ్లాలని సూచించారు. అయినప్పటికీ వాళ్లు వినిపించుకోలేదు. ఈ క్రమంలో ఊపిరాడక తారకరత్న సొమ్మసిల్లి పడిపోయాడు. వెంటనే ఆయనకు ప్రాథమిక చికిత్స అందించి కుప్పం ఆస్పత్రికి తరలించారు. అక్కడి వైద్యులు తీవ్ర గుండెపోటుగా నిర్ధారించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో ప్రత్యేక అంబులెన్స్ ద్వారా బెంగళూరులోని నారాయణ హృదయాలయకు తరలించి చికిత్స అందించారు. చివరకు మృత్యువుతో పోరాడి ఓడిపోయారు తారకరత్న.

తిరుగుబాట్లు, హింసాత్మక ఘటనలు 80 శాతం తగ్గాయ్: అమిత్ షా

(మొదటిపేజీ తరువాయి)

ఏళ్లలో రూ.12 వేల కోట్లు పెట్టుబడులు రాగా.. గడిచిన మూడేళ్లలోనే రూ.12 వేల కోట్లు వచ్చాయి'' అని షా వివరించారు. దేశ స్వాతంత్ర్యం కోసం సమరయోధుల త్యాగాన్ని ఈ తరానికి తెలియజేయాలన్నదే తమ తొలి లక్ష్యమని అమిత్ షా చెప్పారు. 75 ఏళ్లలో సాధించిన ప్రగతిని ప్రజల ముందుకు తీసుకురావడం రెండో లక్ష్యమన్నారు. రాబోయే 25 ఏళ్లలో అన్ని రంగాల్లో భారత్ను అగ్రస్థానంలో నిలపడం మూడో లక్ష్యమని చెప్పారు. కశ్మీర్లోని ప్రతి ఇంటికి కుళాయి నీరు, విద్యుత్ అందిస్తున్నామన్నారు. వివాదాస్పదమైన సాయుధ బలగాల ప్రత్యేక చట్టం నుంచి 60 శాతం ప్రాంతాన్ని తప్పించామన్నారు. ప్రజలకు లబ్ధి చేకూర్చడమే లక్ష్యంగా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోందన్నారు.

విల్లు- బాణాన్ని చోరీ చేశారు..!

(మొదటిపేజీ తరువాయి)

చెప్పాల్సి ఉందని.. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్నాథ్ శిందేను ఉద్దేశించి విరుచుకుపడ్డారు. శనివారం 'మాతో శ్రీ' వద్ద ఉద్ధవ్ తన మద్దతుదారులతో ఈ మేరకు మాట్లాడారు. శివసేన పేరు, పార్టీ ఎన్నికల గుర్తు 'విల్లు- బాణం'.. మహారాష్ట్ర సీఎం ఏక్నాథ్ శిందే వర్గానికే చెందుతుందని కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసిన విషయం తెలిసిందే. ''విల్లు- బాణం' చోరీకి గురయ్యాయి. నిందితుడికి గుణపాఠం చెప్పాలి. విల్లు- బాణంతో మైదానంలోకి రమ్మని ఆయనకు సవాలు విసురుతోన్నా. మేం దానిని మండే 'కాగడా'తో ఎదుర్కొంటాం' అని శిందేను ఉద్దేశించి ఠాక్రే వ్యాఖ్యానించారు. ప్రస్తుతం శివసేన ఉద్ధవ్ వర్గానికి 'కాగడా' ఎన్నికల గుర్తుగా ఉంది. గత ఏడాది అక్టోబరులో మధ్యంతర ఉత్తర్వుల ద్వారా ఈసీ దీనిని కేటాయించింది. పుణె జిల్లాలోని కస్బా పేట్, చించ్వాడ్ ఉప ఎన్నికల వరకు ఈ గుర్తు ఉద్ధవ్ వర్గం వద్దే ఉంటుందని ఎన్నికల సంఘం తెలిపింది. ఈ స్థానాలకు ఫిబ్రవరి 26న ఉప ఎన్నికలు జరగనున్నాయి. మరోవైపు.. ఠాక్రే విధేయులు 'మాతోశ్రీ' వెలుపల పెద్ద సంఖ్యలో గూమిగూడారు. ఈ క్రమంలోనే ఏక్నాథ్ శిందేకు వ్యతిరేకంగా, ఉద్ధవ్కు మద్దతుగా నినాదాలు చేశారు. రాష్ట్రంలో పర్యటించి క్యాడర్ను సమీకరించాలని ఠాక్రే తన శ్రేణులకు సూచించినట్లు ఓ నేత తెలిపారు. అంతకుముందు.. శిందే వర్గానికి శివసేన పేరు, గుర్తును కేటాయించాలన్న ఎన్నికల సంఘం నిర్ణయాన్ని సవాల్ చేస్తూ ఉద్ధవ్ ఠాక్రే సుప్రీం కోర్టును ఆశ్రయించనున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. మరోవైపు.. నేడు పార్టీ నేతలతో ఉద్ధవ్ ఠాక్రే సమావేశమై, భవిష్యత్తు కార్యాచరణపై చర్చించనున్నట్లు సమాచారం.

జొమాటో డెలివరీ బాయ్స్ కోసం షెల్టర్ హోమ్స్

(మొదటిపేజీ తరువాయి)

సమయానికి డెలివరీ చేస్తారు. మా సిబ్బంది శ్రేయస్సు దృష్టిలో పెట్టుకొని ది షెల్టర్ ప్రాజెక్ట్ ని ప్రారంభించామ'ని జొమాటో సీఈఓ దీపెందర్ గోయల్ అన్నారు. ఇందులో భాగంగా జొమాటో ఉన్న నగరాల్లో డెలివరీ బాయ్స్ కోసం కొన్ని రూమ్స్ నిర్మించనున్నారు. అందులో సోఫా, నీళ్లు, టాయిలెట్స్, ఇంటర్నెట్, ఛార్జింగ్ పాయింట్స్ లాంటి సౌకర్యాలతో పాటు, ఫస్ట్ ఎడ్ కిట్స్, కొన్ని రకాల ఫుడ్ ఐటమ్స్ కూడా ఉంటాయి. డెలివరీ చేస్తూ అలసిపోతే ఇక్కడికి వచ్చి రెస్ట్ తీసుకోవచ్చు. జొమాటో తీసుకున్న ఈ నిర్ణయానికి సోషల్ మీడియాలో ప్రశంసలు కురిపిస్తున్నారు.

వర్క్ ఫ్రం హోం నుంచి విముక్తం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18 : ప్రముఖ ఈ కామర్స్ సంస్థ అమెజాన్ కీలక నిర్ణయం తీసుకుంది. సంస్థలో పని చేస్తున్న ఉద్యోగులను వారానికి మూడు రోజులు ఆఫీసు నుంచి పనిచేయాలని కోరింది. తాజాగా కంపెనీలో జరిగిన సమావేశంలో ఈ మేరకు అమెజాన్ సీఈవో ఆండీ జెస్సీ తన నిర్ణయాన్ని ప్రకటించారు. కరోనా మహమ్మారి కారణంగా వర్క్ ఫ్రం హోంకు అనుమతించిన అమెజాన్ సంస్థ.. ఈ ఏడాది మే నుంచి వర్క్ ఫ్రం ఆఫీస్ అంటూ ప్రకటించింది. కరోనా వల్ల విధించిన లాక్డౌన్ను సడలించినప్పటికీ.. అమెజాన్ ఉద్యోగులు ఇంకా వర్క్ ఫ్రం హోం చేస్తున్నారు. తమ ఉద్యోగులు ప్రధాన నగరాల్లోని కార్యాలయాలకు వస్తే మా వ్యాపారానికి ప్రోత్సాహం లభిస్తుందని అమెజాన్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆండీ జెస్సీ అమెజాన్ బ్లాగ్లో పోస్ట్ చేసిన సందేశంలో పేర్కొన్నారు. అయితే వర్క్ ఫ్రం ఆఫీసు నియమానికి మినహాయింపులు ఇస్తూ.. కస్టమర్ సపోర్ట్ రోల్స్, సేల్స్పీపుల్ రిమోట్గా పని చేసే అవకాశం కల్పించారు.

మాజీ సీఎస్ సోమేశ్ కుమార్ స్వచ్ఛంద పదవీ విరమణ

(మొదటిపేజీ తరువాయి)

వెళ్లాల్సిందేనని హైకోర్టు తీర్పు చెప్పడంతో ఆయన అక్కడ రిపోర్ట్ చేశారు. ఏపీ ప్రభుత్వం ఆయనకు ఇంకా పోస్టింగ్ ఇవ్వలేదు. ఈ క్రమంలో వీఆర్ఎస్కు పర్మిషన్ ఇవ్వాలంటూ సోమేశ్ కుమార్ ఏపీ సీఎస్ కేఎస్ జవహర్ రెడ్డికి దరఖాస్తు చేసుకున్నారు. దీనికి తాజాగా సీఎం జగన్ ఆమోద ముద్ర వేశారు. సోమేశ్ కుమార్ సర్వీస్ డిసెంబర్ వరకు ఉంది. అయితే ఆయన 10 నెలల ముందుగానే ఉద్యోగ బాధ్యతల నుంచి తప్పుకున్నారు. సవరించిన నిబంధనల ప్రకారం ఆల్ ఇండియా సర్వీస్ అధికారి వీఆర్ఎస్ అప్లికేషన్లను కేంద్రం అనుమతి లేకుండానే క్లియర్ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. 1989 బ్యాచ్ ఐఏఎస్ అధికారి అయిన సోమేశ్ కుమార్.. ఉమ్మడి ఏపీలో పలు బాధ్యతలు నిర్వహించారు. తెలంగాణ ఏర్పడిన సమయంలో జీహెచ్ఎంసీ కమిషనర్గా ఉన్నారు. అనంతరం గిరిజన సంక్షేమ శాఖ ప్రధాన కార్యదర్శిగా, అబ్కారీ శాఖ ముఖ్య కార్యదర్శిగా విధులు నిర్వర్తించారు. 2019 డిసెంబర్ 31న తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. రాష్ట్ర చరిత్రలో ఇప్పటి వరకు ఎక్కువ కాలం సీఎస్గా పనిచేసిన రికార్డు సోమేశ్ కుమార్ సొంతం చేసుకున్నారు.

శ్రీశైలంలో శివరాత్రి శోభ

(మొదటిపేజీ తరువాయి)

ం స్వామి అమ్మవార్లకు నంది వాహన సేవ అందించనున్నారు. నంది వాహనంపై స్వామి అమ్మవార్లు భక్తులకు దర్శనమివ్వనున్నారు. అర్ధరాత్రి పాగాలంకరణ, కళ్యాణోత్సవం నిర్వహించనున్నారు. శ్రీశైలానికి 2లక్షల మంది భక్తులు వస్తారని అధికారుల అంచనా వేస్తున్నారు. 1500 మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. సాయంత్రం శ్రీశైల పురవీధులలో గజవాహనంపై స్వామిఅమ్మవార్లకు గ్రామోత్సవం జరుగ నుంది. శ్రీశైల పుణ్యక్షేత్రం భక్తులతో రద్దీగా మారింది. శివరాత్రి పర్వ దినం సందర్భంగా స్వామిదర్శనం చేసుకోవటానికి నల్లమల అటవీ ప్రాంతం నుంచి భారీగా భక్తులు తరలి రావడంతో శ్రీగిరులు భక్తులతో కోలాహలంగా మారాయి. భక్తజనం ఓంకారం నడుమ దేవదేవులకు నందిమండపం, బయలువీరభద్రస్వామి ఆలయం వరకు గ్రామోత్సవం కనుల పండువగా జరిగింది. శ్రీగిరి పురవీధుల్లో పుష్పపల్లకీ సేవ అంగరంగ వైభవంగా జరిగింది. ఆదిదంపతులైన శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లు కల్యాణశోభతో ముస్తాబయ్యారు. ఆలయ ప్రాంగణంలోని అలంకారమండపంలో స్వామి అమ్మవార్లకు అర్చకులు, వేద పండితులు వేదమంత్రోచ్చరణ లతో విశేషపూజలు నిర్వహించారు. అనంతరం వేలాది మంది భక్తజనం నడుమ గ్రామోత్సవానికి తీసుకొచ్చారు. ఉత్సవం ముంగిట మహిళల కోలాటాలు, వేషధారణలు, డోలు విన్యాసాలు, నందికోళ విన్యాసాలు, బుట్టబొమ్మలు వంటి సాంస్కృతిక కళారూపాలు విశేషంగా ఆకట్టుకు న్నాయి. ఆలయ ప్రాంగణం నుంచి అడుగడుగునా ఉత్సవమూర్తులకు మంగళహారతులు ఇచ్చుకుంటూ పురవీధుల్లోకి తీసుకువచ్చారు. గంగాధరమండపం వద్ద రంగు రంగుల పుష్పాలు, విద్యుద్దీపాలం కరణలతో ముస్తాబు చేసిన పుష్పపల్లకీలో శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను అధిష్ఠింపజేసి అర్చకులు మంగళహారతులిచ్చారు.

'దండియాత్ర' స్ఫూర్తితో... 'అనపర్తి మార్చ్' నిర్వహిస్తున్నా

(మొదటిపేజీ తరువాయి)

డైరెక్షన్లోనే జరిగిందన్నారు. తూర్పుగోదావరి జిల్లా అనపర్తిలో ప్రతిపక్ష నేత చంద్రబాబు పర్యటన తీవ్ర ఉద్రిక్తతలను సృష్టించిన సంగతి తెలిసిందే. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా అనపర్తి చేరుకున్న చంద్రబాబును పోలీసులు అడ్డుకోవడం సభకు అనుమతి ఇచ్చి తర్వాత లేదనడం టీడీపీ కార్యకర్తలపై లాఠీచార్జి చేయడం వివాదాస్పదమయ్యాయి. పోలీసుల చర్యలను జనసేనాని పవన్ కల్యాణ్ ఓ ప్రకటనలో తప్పుబట్టారు. ప్రతిపక్షాల గొంతు నొక్కేయడానికి జగన్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో తూర్పు గోదావరి జిల్లా అనపర్తిలో పోలీసుల దాడిలో గాయపడిన పార్టీ కార్యకర్తలను టీడీపీ అధినేత చంద్రబాబు పరామర్శించారు. పోలీసులు లాఠీఛార్జ్ చేయడంతో పలువురు టీడీపీ కార్యకర్తలు తీవ్రంగా గాయపడ్డ సంగతి తెలిసిందే. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించిన చంద్రబాబు వైద్యులను అడిగి వారి పరిస్థితిని తెలుసుకున్నారు. బాధితులతో మాట్లాడి వారికి పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. కార్యకర్తలు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అక్రమ కేసులపై న్యాయబద్ధంగా పోరాడుదామని వారికి చంద్రబాబు ధైర్యం చెప్పారు. అనంతరం చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ.. జగ్గంపేట పెద్దాపురంలలో లేని ఆంక్షలు అనపర్తిలో ఎందుకొచ్చాయని నిలదీశారు. ప్రతిపక్షాలు నిర్వహించే సభలను అడ్డుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం చూస్తోందని మండిపడ్డారు. తద్వారా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం చూస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. చట్టవ్యతి రేకంగా పనిచేయాలని పోలీసులపై ఒత్తిడి తీసుకొస్తున్నారని దుయ్యబట్టారు. ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి డైరెక్షన్లోనే కొంతమంది పోలీసులు అరాచకం సృష్టిస్తున్నారని చంద్రబాబు ధ్వజమెత్తారు. పోలీసులు కావాలనే టీడీపీ కార్యకర్తలపై గురిపెట్టి దాడి చేశారని మండిపడ్డారు. కార్యకర్త ప్రకాశ్ నాయుడిని గుండెలపై కొట్టడంతో అతడి పరిస్థితి ఆందోళనకరంగా ఉందన్నారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పోలీసులు సహకరించొద్దని కోరారు. చట్టానికి అనుగుణంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. రోజంతా సృష్టించిన రచ్చతో తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నిప్పులు చెరిగారు. 'ఇకపై పోలీసులకు సహకరించం.

సహాయ నిరాకరణ ప్రకటిస్తున్నా' అని ఉద్ఘాటించారు. నాడు మహాత్ముడు నిర్వహించిన 'దండియాత్ర' స్ఫూర్తితో... 'అనపర్తి మార్చ్' నిర్వహిస్తున్నా అంటూ వేలాదిమంది కార్యకర్తలు కదిలిరాగా, ఆరు కిలోమీటర్ల మేర కదం దొక్కారు. అన్ని అడ్డంకులనూ ఛేదించుకుని అనపర్తి దేవీచౌక్ రైల్వే స్టేషన్ రోడ్డులో జరిగిన సభకు భారీగా తరలివచ్చిన ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. పోలీసుల వైఖరిపై నిప్పులు చెరిగారు. ఏదిఏమైనా ఆయన ప్రసంగాన్ని అడ్డుకోవాలని పోలీసు అధికారులు... 'మైక్ దగ్గరికొస్తే సహించేది లేదు' అని చంద్రబాబు హెచ్చరికలు చేశారు.

ఎంపీ అవినాష్‌రెడ్డికి సీబీఐ నోటీసులు

(మొదటిపేజీ తరువాయి)

విచారణకు హాజరు కావాలని సీబీఐ అధికారులు వాట్సప్ ద్వారా అవినాష్‌రెడ్డికి నోటీసులు పంపారు. తనకు నోటీసులు అందిన విషయం వాస్తవమేనని ఎంపీ అవినాష్‌రెడ్డి ధ్రువీకరించారు. మొదటి సారి విచారణ సమయంలో కడప ఎంపీ కాల్ డేటా ఆధారంగా సుదీర్ఘంగా విచారణ జరిపిన సీబీఐ అధికారులు.. ఇప్పుడు రెండోసారి మరిన్ని విషయాలపైన విచారించే అవకాశముంది. అవినాష్ రెడ్డి ఫోన్కాల్ డేటా ఆధారంగా వివేకా హత్య జరిగిన రోజు తాడేపల్లి కార్యాలయంలో పనిచేసే నవీన్, సీఎం ఓఎస్డీ కృష్ణమోహన్‌రెడ్డి మొబైల్స్‌కు ఫోన్ చేసినట్టు సీబీఐ అధికారులు గుర్తించారు. నవీన్, కృష్ణ మోహన్ రెడ్డిని కూడా ఈ నెల మొదటి వారంలో కడపలో సీబీఐ అధికారులు సుదీర్ఘంగా విచారించారు. వారిచ్చిన సమాచారాన్ని ఆధారంగా చేసుకుని ఇప్పుడు రెండోసారి అవినాష్ రెడ్డిని సీబీఐ అధికారులు విచారణకు పిలవడం చర్చనీయాంశమైంది. 2019 మార్చి 15న వివేకా హత్య జరిగినప్పటి నుంచి.. ప్రతిపక్షాల వేళ్లన్నీ ఎంపీతో పాటు ఆయన తండ్రి వైఎస్ భాస్కరరెడ్డి వైపే చూపిస్తున్నాయి. 2020 మార్చి 11న హైకోర్టు ఆదేశాల మేరకు సీబీఐ దర్యాప్తు చేపట్టి 248 మంది సాక్షులు, అనుమానితులను విచారించి.. వాంగ్మూలాలను రికార్డు చేసింది. ఆ వాంగ్మూలాలు, సేకరించిన ఆధారాలతో ఇప్పుడు కీలకమైన అవినాష్‌రెడ్డిని విచారిస్తోంది. సుప్రీంకోర్టు ఆదేశాలతో వివేకా కేసు హైదరాబాద్ సీబీఐ కోర్టుకు బదిలీ అయినందున విచారణ ముమ్మరం చేయాలని కేంద్ర దర్యాప్తు సంస్థ భావిస్తోంది.

అవినాష్‌రెడ్డిపై ఆరోపణలివే..

వివేకా దారుణ హత్యకు గురికాగా, గుండెపోటుతో చనిపోయారని దేవిరెడ్డి శివశంకరరెడ్డి ద్వారా ప్రచారం చేయించినా.. మృతదేహం వద్ద రక్తపు మరకలు, సాక్ష్యాధారాలు చెరిపేస్తున్నా.. పులివెందుల సీఐ శంకరయ్యని శివశంకరరెడ్డి బెదిరిస్తున్నా.. ఎంపీ స్థాయిలో ఉన్న వ్యక్తి అడ్డుకోలేదనే ఆరోపణలను అవినాష్‌రెడ్డి ఎదుర్కొంటున్నారు. 2019 ఎన్నికల్లో కడప ఎంపీ టికెట్ అవినాష్‌రెడ్డికి కాకుండా.. షర్మిలకో, విజయమ్మకో లేదంటే తనకో ఇవ్వాలనేది వివేకా పట్టుదల. ఇది తెలిసే అవినాష్‌రెడ్డి కుటుంబం కుట్రకు పాల్పడి ఉంటుందనే అనుమానాలను సీబీఐ వ్యక్తం చేస్తోంది.

గుండెపోటుతో పాతపాటి సర్రాజు మృతి

(మొదటిపేజీ తరువాయి)

భౌతికకాయానికి ఘనమైన నివాళులు అర్పించారు. ఈ క్రమంలోనే పాతపటి సర్రాజు కుటుంబ సభ్యులను సీఎం వైయస్ జగన్ పరామర్శించారు. పాతపాటి సర్రాజు మరణవార్త తెలిసిన వెంటనే ఆయన మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసిన సీఎం వైయస్ జగన్.. ఆపై వెంటనే పశ్చిమగోదావరి జిల్లాలోని సర్రాజు నివాసానికి బయల్దేరి వెళ్లారు. కాగా, పాతపాటి సర్రాజు గుండెపోటుతో మృతిచెందిన సంగతి తెలిసిందే. 1954లో కాళ్ల మండలం జక్కవరం గ్రామంలో జన్మించిన ఆయన.. కాంగ్రెస్ పార్టీ ద్వారా సర్రాజు రాజకీయాల్లోకి వచ్చారు. కోపల్లె సహకార సంఘం అధ్యక్షుడిగా, ఆకివీడు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్గా ఆయన పని చేశారు. 2004లో ఉండి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి గెలిచి వైయస్ఆర్ హయాంలో తొలిసారి ఎమ్మెల్యేగా అసెంబ్లీలోకి ఆయన అడుగుపెట్టారు. 17 జులై 2021న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్గా నియమితులయ్యారు.
14 ఆగష్టు 2021న ఛైర్మన్గా బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం పోలవరం నియోజక వర్గ పరిశీలకులుగా సర్రాజు ఉన్నారు.

పోలవరం నిర్వాసితులకు టీడీపీ అండ

ఏలూరు, ఫిబ్రవరి 18 (మనం న్యూస్): పోలవరం నిర్వాసితులకు టీడీపీ అండగా ఉంటుందని ఆ పార్టీ అధినేత చంద్రబాబు భరోసా ఇచ్చారు.టిడిపి అధికారంలోకి రాగానే వారికి న్యాయం చేస్తామన్నారు. వేలేరుపాడు మండలానికి చెందిన అఖిలపక్ష నాయకులను నియోజకవర్గం కన్వీనర్ బొరగం శ్రీనివాసులు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పర్యటనలో ఉన్న టీడీపీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు దగ్గరకు తీసుకుని వెళ్ళి నిర్వాసితుల సమస్యను వివరించటం జరిగింది. చంద్రబాబు సానుకూలంగా స్పందించి మాట్లాడారు. నిర్వాసితులకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని, న్యాయం జరిగేవరకు అందరినీ కలుపుకుని ప్రభుత్వంపై పోరాటం చేస్తామని తెలియజేశారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణంతో ముంపుకు గురవుతున్న గ్రామాల్లో ఆర్ / ఆర్ పక్రియలో భాగంగా 2017వ సంవత్సరంలో నిర్వాసితులు నివహిస్తున్న గృహాలకు సర్వేలు నిర్వహించి గ్రామ సభలు నిర్వహించి 2019లో అవార్డ్ పాస్ చేయటం జరిగింది. కానీ కొద్దిరోజుల క్రితం పేపర్ డ్రాప్ట్ నోటీఫికేషన్ ఇచ్చి గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహిస్తున్న అధికారుల దగ్గర ఉన్న ఇంటి విలువలో వైసీపీ ప్రభుత్వం 2019 ఇంటి విలువలు కంటే భారీగా కోతలు విధించటంతో నిర్వాసితులు, అఖిలపక్షంతో కలిసి గ్రామ సభలను బహిష్కరించటం జరిగింది. చంద్రబాబును కలిసిన వారిలో తెలుగుదేశం నుంచి మండల పార్టీ అధ్యక్షులు అమరవరపు అశోక్ తదితరులు ఉన్నారు.

తక్షణమే రాష్ట్రాలకు జిఎస్టీ బకాయిలు

(మొదటిపేజీ తరువాయి)

మొత్తం చెల్లిం చాలని నిర్ణయించామని స్పష్టం చేశారు. భవిష్యత్తులో వసూలు చేసే సెస్ నుం చి ఆ నిధులను సర్దుబాటు చేయనున్నట్లు నిర్మలా సీతారామన్ ప్రకటించారు. తాజా నిర్ణయంతో జీఎస్టీ యాక్ట్ 2017 ప్రకారం రాష్ట్రాలకు గత ఐదేళ్లలో బాకీ ఉన్న మొత్తం క్లియర్ అవుతుందని చెప్పారు. ఇకపోతే తాజా సమావేశంలో పెన్సిళ్లు, షార్పనర్లపై ఉన్న 18శాతం జీఎస్టీని 12 శాతానికి తగ్గిస్తున్నట్లు నిర్మల ప్రకటించారు. డ్యూరబుల్ కంటైనర్లకు ఉపయోగించే ట్యాగ్స్ ట్రాకింగ్ డివైజ్లపై ప్రస్తుతం ఉన్న 18శాతం పన్నును పూర్తిగా రద్దు చేస్తున్నట్లు చెప్పారు. కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలో జరిగిన 49వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశానికి ఏపీ ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన హాజరుకాగా.. తెలంగాణ మంత్రి హరీష్ రావు హాజరు కాలేదు.

ఈ సంజీవినితో డిజిటల్ ఆరోగ్య సేవలు బలోపేతం

(మొదటిపేజీ తరువాయి)

నుంచే వైద్యుల సలహాలు పొందవచ్చని అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ శాసనసభ్యులు,క్షత్రియ కార్పొరేషన్ డెవలప్మెంట్ చైర్మన్ పాతపాటి సర్రాజు మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు విజయసాయిరెడ్డి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు..

కునో జాతీయ పార్క్‌కు మరో 12 చీతాలు

గ్వాలియర్, ఫిబ్రవరి 18: దేశంలో చీతాల సంఖ్య మరింత పెరిగింది. దక్షిణాఫ్రికాతో ఒప్పందంలో భాగంగా 12 చీతాలను శనివారం భారత్‌కు తీసుకొచ్చారు. ఈ వన్యప్రాణులను తీసుకుని జోహన్నెస్‌బర్గ్ నుంచి బయల్దేరిన వాయుసేనకు చెందిన సీ17 విమానం ఈ ఉదయం గ్వాలియర్ ఎయిర్‌బేస్‌లో దిగింది. అక్కడి నుంచి ఈ చీతాలను శ్యోపూర్ జిల్లాలోని కునో జాతీయ పార్కుకు తరలించారు. శనివారం మధ్యాహ్నం మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, కేంద్రమంత్రి భూపేంద్ర యాదవ్ వీటిని కునో నేషనల్ పార్క్‌లో విడుదల చేసారు. ఇందులో ఏడు మగ, అయిదు ఆడ చీతాలున్నాయి. వీటి కోసం కునో పార్కులో పది క్వారంటైన్ ఎన్‌క్లోజర్లను సిద్ధం చేశారు. నిబంధనల ప్రకారం నెల రోజుల పాటు వీటిని క్వారంటైన్‌లో ఉంచనున్నారు.

మాజీమంత్రి, దళిత నేతపై ఇంత అక్కసా?

ఆయనను పోలీస్ స్టేషన్‌లో నేలపై కూర్చోబెడతారా

దళితులకు వ్యతిరేకంగా సీఎం జగన్ కక్షకట్టారు

మండిపడ్డ టిడిపి నేత అచ్చన్నాయుడు

అమరావతి, ఫిబ్రవరి 18 (మనం న్యూస్) : టీడీపీ నేత, మాజీ మంత్రి కె.యస్ జవహర్ పట్ల పోలీసులు దురుసుగా ప్రవర్తించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఇది యావత్ దళిత జాతికి అవమానమన్నారు. జవహర్ ను అవమానించిన పోలీస్ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలన్నారు. ముఖ్యమంత్రి దళితులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని అచ్చెన్నాయుడు డిమాండ్ చేశారు.శనివారం మీడియాతో మాట్లాడుతూ.. మాజీ మంత్రిని పోలీస్‌స్టేషన్లో నేలపై కూర్చోబెట్టి అవమానిస్తారా అంటూ మండిపడ్డారు. దళితులంటే జగన్‌కి ఎందుకంత చిన్నచూపు అని ప్రశ్నించారు. తమ పాలనలో దళితులు కనీసం కుర్చీపై కూర్చోవడానికి కూడా అర్హులు కాదా అని నిలదీశారు. జగన్ వైసీపీ దళిత నేతలను తన ఇంటి గుమ్మం బయట నిలబెడుతున్నారని, టీడీపీ దళిత నేతలను పోలీసు స్టేషన్లలో నేలపై కూర్చోబెడుతున్నారని విమర్శించారు. కాగా.. మాజీ మంత్రి జవహర్‌కు తూర్పుగోదావరి జిల్లాలో తీవ్ర అవమానం జరిగింది. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనలో జవహర్ కూడా ఉన్నారు. ఈ క్రమంలో చంద్రబాబు పర్యటనను పోలీసులుఅడ్డుకునేందుకు యత్నించగా.. జవహర్ పోలీసులతో వాగ్వాదానికి దిగారు. దీంతో ఆయనను పోలీసులు అరెస్ట్ చేసి జైలు తరలించారు. అంతటితో ఆగకుండా మాజీ మంత్రి అని కూడా చూడకుండా ఆయనను జైల్లో నేలపై కూర్చోబెట్టి అవమానించారు. జవహర్‌కు జరిగిన అవమానంపై టీడీపీ శ్రేణులు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు జిల్లాలో చంద్రబాబు పర్యటనకు పోలీసులు అడుగడుగునా అడ్డంకులు సృష్టించారు. బలభద్రపురంలో చంద్రబాబు కాన్వాయ్‌ను పోలీసులు అడ్డుకుని.. రోడ్డుకు అడ్డంగా పోలీసులు కూర్చున్నారు. దీంతో చంద్రబాబు కారు దిగి కాలినడకన అనపర్తి బయలుదేరి వెళ్లారు.

మహామహులే మట్టి కరిచారు.. జగన్ ఓ లెక్కా

(మొదటిపేజీ తరువాయి)

మోహన్ రెడ్డి పై యనమల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... రాజ్యాంగాన్ని కాపాడాల్సిన పోలీసులిలా చేయడం దారుణమన్నారు. చంద్రబాబు జిల్లా పర్యటన రెండు రోజులు ప్రశాంతంగా జరిగిందని.. ఈ రెండు రోజుల్లో ఎక్కడా ఉద్రిక్తత తలెత్తలేదని తెలిపారు. మరి మూడవరోజు అనపర్తిలో ఎందుకిలా దురాగతానికి పాల్పడ్డారని ప్రశ్నించారు. అక్కడో చట్టం, ఇక్కడో చట్టమా..? అక్కడ ప్రశాం

అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నేత చమర్తి జగన్ రాజు

రాజంపేట, ఫిబ్రవరి 18, మనం న్యూస్: అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గంలోని,హత్యరాల గ్రామంలో శ్రీ కామాక్షి సమేత త్రితేశ్వరస్వామి శివరాత్రి వేడుకలు పురస్కరించుకుని తెలుగు యువత పార్లమెంట్ అధికార ప్రతినిధి జగదాభి పాండురాజు మరియు వారి మిత్రబృందం వారి ఆహ్వానం మేరకు వారు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ విద్యావేత్త, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చమర్తి జగన్ రాజు. ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం శుభ పరిణామం, ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేపట్టాలని వారిని వారి మిత్ర బృందాన్ని అభినందించారు తదనంతరం పాండురాజు మరియు వారి మిత్రబృందం చమర్తి జగన్ రాజుని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు అనసూయమ్మ, మల్లికార్జున రాజు, సుబ్బ నరసయ్య, జయసింహ రాజు, రాజేష్ వర్మ తదితరులు ఉన్నారు.

శివపార్వతుల కళ్యాణంలో పాల్గొన్న మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు

రాయచోటి రూరల్, ఫిబ్రవరి 18, మనం న్యూస్: అన్నమయ్య జిల్లారాయచోటి నియోజకవర్గం లోనికమ్మపల్లె,దిగువ అబ్బవరం శివాలయంలో మహాశివరాత్రి సందర్భంగా జరుగు శివపార్వతుల కళ్యాణం కార్యక్రమానికి ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు రాయచోటి తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీసుగవాసి ప్రసాద్ బాబు గారు,ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికి స్వామివారికి ప్రసాద్ బాబు చేత ప్రత్యేక పూజలు జరిపించారు, తరువాత శివపార్వతుల కళ్యాణంలో పూజలు జరిపించి,ప్రసాద్ బాబు గారికి ఘాజమాల వేసి శాలువ తో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు,రవీంద్ర నాయుడు,బాలకృష్ణ నాయుడు,తిరుపాల్ నాయుడు, సుబ్బయ్య నాయుడు, మల్లి నాయుడు,రాజేంద్ర నాయుడు,శ్రీనివాసులు నాయుడు,ఆంజనేయులు నాయుడు,మేస్త్రి రమణ,గంగయ్య, స్వామికొండ నాయుడు,వెంకటేశ్వర్లు, చౌడయ్య, మన్నేరు రామాంజనేయులు,బడిశెట్టి రవి,ఖ ప్రసాద్,కోటి తదితరులు పాల్గొన్నారు.

హసన పురం శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మద్దెరేవుల సుదర్శన్ రెడ్డి

లక్కిరెడ్డిపల్లె, ఫిబ్రవరి 18, మనం న్యూస్: మహాశివరాత్రి సందర్భంగా రామపురం మండలం హసనపురం గ్రామంలో పవిత్రమైనటువంటి శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంపీపీల జిల్లా అధ్యక్షులు మద్దెరేవుల సుదర్శన్ రెడ్డి ,ఆయనకు ఆలయం అర్చకులు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వాదించారు.అయనతో పాటు సర్పంచ్ వెంకటనారాయణ రెడ్డి, ఉపసర్పంచ్ రాజారెడ్డి ,యంపిటిసి లక్ష్మీనారాయణ, తదితరులు ఉన్నారు.

రాష్ట్రంలో ప్రతిపక్షం గొంతు వినిపిస్తే ఉలికిపాటు ఎందుకు..?

- టిడిపి రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్జే వెంకటేష్

మదనపల్లి, ఫిబ్రవరి 18, మనం న్యూస్: వైసీపీ ప్రభుత్వానికి ప్రజాస్వామ్యం, వాక్ స్వాతంత్ర్యం, భావ ప్రకటన లాంటి మాటలకు అర్థం తెలియదని టిడిపి రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్జే వెంకటేష్ మండిపడ్డారు. శనివారం నిమ్మనపల్లె సర్కిల్ వద్ద టిడిపి కార్యాలయం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆర్జే వెంకటేష్ మాట్లాడారు. అనపర్తిలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును అడుగడుగునా పోలీసులు అడ్డుకొని ఇబ్బందులు సృష్టించడంపై జగన్మోహన్ రెడ్డి తన తాత రాజారెడ్డి రాజ్యాన్ని అమలు చేస్తూ అంబేద్కర్ రాజ్యాన్ని అపహాస్యం చేస్తున్నాడని విమర్శించారు.ప్రజా పక్షం వహిస్తూ మాట్లాడే ప్రతిపక్షాలను నిలువరించడమే పరిపాలన అని వైసీపీ ముఖ్యమంత్రి భావిస్తున్నారని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. శుక్రవారం సాయంత్రం తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటనను అడ్డుకున్న విధానం ప్రభుత్వ నిరంకుశ పోకడలను తెలియచేస్తోందన్నారు. ప్రజా జీవితంలో 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా, 40 సంవత్సరాలు ప్రతిపక్ష నాయకుడుగా పని చేసిన చంద్రబాబు నాయుడును అడ్డుకొనేందుకు పోలీసులను రోడ్డుకు అడ్డంగా కూర్చోబెట్టడం, లారీలను అడ్డు పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. సభకు అనుమతి ఇచ్చిన పోలీసులే రద్దు చేసి అడుగున అడ్డు కావలసిన వచ్చిందంటే వారిపై పాలకుల ఒత్తిడి ఏ స్థాయిలో ఉందో అర్థమవుతోంది. అనపర్తిలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, అన్ని శాఖల మంత్రి సజ్జల ఆదేశాలతో పోలీసుల ద్వారా చేయిస్తున్న చర్యలు అప్రజాస్వామికంగా ఉన్నాయన్నారు. ఈ సమావేశంలో తెలుగు రైతు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాటకొండ మధుబాబు, వట్టికొండ వెంకటేష్, విజయమ్మ పాల్గొన్నారు.

వైభవంగా మహాశివరాత్రి వేడుకలు

- పల్లికొండేశ్వర స్వామి సేవలో జిల్లా కలెక్టర్ వెంకట రమణారెడ్డి

- రామచంద్రయ్య, సినీ జర్నలిస్ట్

తిరుపతి, ఫిబ్రవరి 18, మనం న్యూస్: తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం నాగలాపురం మండలం సురుటుపల్లి గ్రామంలో ప్రదోష క్షేత్రంగా వెలుగొందుతున్న శ్రీ పల్లికొండేశ్వర స్వామి ఆలయాన్ని జిల్లా కలెక్టర్ వెంకట రమణారెడ్డి సందర్శించారు. మహాశివరాత్రి సందర్భంగా శనివారం జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఆలయ ప్రవేశానికి చేరుకున్నారు.ఈ నేపథ్యంలో సురుటపల్లి ఆలయ చైర్మన్ ఏవీఎం బాలాజీ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు కార్తికేసన్ బృందం పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం జిల్లా కలెక్టర్ వెంకట రమణారెడ్డి శ్రీ మరగదాంబిక వాల్మీకేశ్వర స్వామి అమ్మ వాళ్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపారు.అనంతరం మూల విరాట్ శ్రీపల్లికొండ స్వామిని దర్శించుకున్నారు. తధాంతరం జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి కుటుంబ సభ్యులను మంగళ వాయిద్యాలు వేదమంత్రోచ్చరణ మధ్య ఆలయ అర్చకులు ఆశీర్వదించారు. అనంతరం ఆలయ చైర్మన్ ఏవీఎం బాలాజీ రెడ్డి జిల్లా దేవాదాయ శాఖ అధికారి రామకృష్ణారెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ వెంకట రమణారెడ్డికి తీర్థ ప్రసాదలను అందించారు. ఈ సందర్భంగా సురుటుపల్లి ఆలయంలో కొనసాగుతున్న రథం, భక్తుల వసతి గృహాలు, కోనేటి నిర్మాణం తదితర అభివృద్ధి పనులను ఆలయ చైర్మన్ ఏవీఎం బాలాజీ రెడ్డి జిల్లా కలెక్టర్ వివరించారు. అనంతరం అల్పా హారం తీసుకుని జిల్లా కలెక్టర్ ఇక్కడి నుంచి తిరుగు ప్రయాణమయ్యారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు సురేష్, ఏడవ బాబు,చిత్ర రఘు,కవిత సందీప్, ఆలయ ప్రత్యేక ఆహ్వానితులు బాల్రెడ్డి రాధాకృష్ణారెడ్డి, వైఎస్ఆర్సిపి నాగలాపురం మండల కన్వీనర్ అపరంజి రాజు తదితరులు ఉన్నారు.

వి.కోటలో..

మండలంలోని శివాలయాలు శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శివనా మస్మరణతో మార్మొగాయి. అంతర్రాష్ట్ర సరిహద్దు వి కోట సమీపంలోని కర్నాటక రాష్ట్రం కమ్మసంద్రలో వెలసిన కోటిలింగాల క్షేత్రం శనివారం శివరాత్రి పండుగ సందర్భంగా భక్తులతో కిటకిటలాడింది. పాలకమండలి ఆధ్వర్యంలో ఆలయాన్ని సర్వాంగ సుందరంగా విద్యుద్దీపాలతో పూలమాలలతో అలంకరించారు. ఆలయ ప్రాంగణంలో ప్రతిష్టించిన 108 అడుగుల ఎత్తయిన భారి శివలింగానికి 37 అడుగుల ఎత్తైన నందీశ్వరుని విగ్రహానికి ఆలయ నిర్వాహకులు పంచామృతాభిషేకాలతో విశేష పూజలు నిర్వహించారు. ప్రధాన ఆలయంలోని స్వామి వారి మూల విరాట్‌ను సర్వాంగ సుందరంగా అలంకరించారు ఆంధ్రా కర్నాటక తమిళనాడు రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు విచ్చేసి స్వామి వారికి పూజలు నిర్వహించారు. సర్వాంగ సుందరంగా అలంకరించిన పూల రథంపై శివపార్వతులు కొలువుదీరగా భక్తుల హరోంహరల మధ్య రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. భక్తులకు ఆలయ ప్రాంగణంలో ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని తీర్థప్రసాదాలను అందజేశారు. శివరాత్రిని పురస్కరించుకుని జాగరణ కోసం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలనుఆలయనిర్వాహకులు ఏర్పాటు చేశారు. అదేవిధంగా మండల కేంద్రమైనవి కోటలోని కాశీ విశ్వేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు భక్తులు పెద్ద ఎత్తున విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు.

తిరుపతిలో...

తిరుపతిలోని శ్రీ కపిలేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మహాశివరాత్రి పర్వదినాన్ని శనివారం ఘనంగా నిర్వహి ంచారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేకంగా క్యూలైన్లు, చలువపందిళ్లు, పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేశారు. ఆలయంలో ఉదయం 5.30 గంటలకు సర్వదర్శనం ప్రారం భమైంది. పెద్దసంఖ్యలో భక్తులు శ్రీ కపిలేశ్వర స్వామి, శ్రీకామాక్షి అమ్మవారిని దర్శించు కున్నారు. భజనమండళ్ల కోలాటాలు, భజనలు, మంగళ వాయిద్యాల నడుమ పురవీధుల్లో రథోత్సవం కోలాహలంగా జరిగింది. ఆత్మ రథికుడు. శరీరమే రథం. బుద్ధి సారథి. మనస్సు పగ్గం. ఇంద్రియాలే గుర్రాలు. విషయాలే వీధులు. ఈ రీతిలో శరీరాన్ని రథంతో పోల్చడంతో స్థూల శరీరం వేరని, సూక్ష్మ శరీరం వేరని, ఆత్మ అందుకు భిన్నమనే ఆత్మానాత్మ వివేకం కలుగుతుంది. ఆ తరు వాత ఉదయం 10.30 నుండి 11.30 గంటల వరకు అర్చకులు స్నపన తిరుమంజనం నిర్వహించారు. శ్రీసోమస్కంద మూర్తి, శ్రీ కామాక్షి దేవి అమ్మవారికి పాలు, పెరుగు, తేనె, పండ్లరసాలు, చందనంతో అభిషేకం చేశారు. స్వామి, అమ్మవార్లకు ఉపచారాలు నిర్వహించారు.

ఫిబ్రవరి 19న శివపార్వతుల కల్యాణం

శ్రీ కామాక్షి సమేత కపిలేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మహాశివరాత్రి మరుసటి రోజైన ఆదివారం శివపార్వతుల కల్యాణ మహోత్సవం జరుగనుంది. సాయంత్రం 6 నుండి రాత్రి 7 గంటల వరకు ఆర్జితసేవగా ఈ కల్యాణోత్సవాన్ని నిర్వహిస్తారు. గృహస్తులు (ఇద్దరు) అప్పటికప్పుడు రూ.250/- చెల్లించి టికెట్ కొనుగోలు చేసి కల్యాణోత్సవంలో పాల్గొనవచ్చు. గృహస్తులకు లడ్డూ ప్రసాదం బహుమానంగా అందజేస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈఓదేవేంద్ర బాబు, ఏఈఓ పార్థసారధి, సూపరింటెండెంట్‌భూపతి, టెంపుల్ ఇన్స్ పెక్టర్లు రవికుమార్, బాలకృష్ణ, విశేషంగా భక్తులు పాల్గొన్నారు.

తిరుపతిలో..

తిరుపతి ప్రకాశం మున్సిపల్ పార్క్ లో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహాశివరాత్రి పర్వదినాన పరమశివుడికి ప్రత్యేక పూజలు అభిషేక అలంకారాలు నిర్వహించారు. పాలు పెరుగు నెయ్యి తేనె విభూది పంచామృతం పసుపు చందనం తదితర సుగంధద్రవ్యాలతో పరమశివుడి విగ్రహానికి అభిషేకం నిర్వహించారు. పూజారులు గృహస్థులకే సంకల్పం చెప్పించి మహాశివరాత్రి పర్వదిన విశిష్టతను వివరించారు. అనంతరం భక్తులందరికీ ప్రసాద వితరణ చేశారు. మున్సిపల్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటరెడ్డి, కార్యదర్శి గోపీనాథ్, ట్రెజరర్ జగన్నాథం, ఉపాధ్యక్షులు జాయింట్ సెక్రెటరీ కోలా లక్ష్మీపతి, చంద్రకాంత్, మధుబాబు, వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య, టీ దాసు, కేశవులు,తదితరులు పాల్గొన్నారు.

బంగారుపాలెంలో..

చిత్తూరు జిల్లా బంగారుపాలి మండలంలోని శ్రీ మొగలేశ్వర స్వామి ఆలయంలో శనివారం ఆలయంలో శ్రీ మొగలేశ్వర స్వామి ఆలయంలో హరహర మహాదేవ అని నామముతో భక్తకోటి భక్తులు భక్తులు స్వామి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా బంగారుపాలెం మండలంలోని మొగలి రేశ్వర స్వామి ఆలయానికి జిల్లా గాని జిల్లా తమిళనాడు. కర్ణాటక. ఆంధ్ర ప్రదేశ్. జిల్లాలోని పలమనేరు. మొగిలి. మొగలి వారి పల్లి. వీకోట. బైరెడ్డిపల్లి. మదనపల్లి. చౌడేపల్లి. కుప్పం. బంగారుపాళ్యం. ఇందిరమ్మ కాలనీ. అరగొండ. చిత్తూరు. తదితర గ్రామాలు నుండి మహాశివరాత్రి సందర్భంగా భక్తకోటి భక్తులు హరహర మహాదేవ అని నామముతో మారుమోగుతూ ఆలయానికి తరలివచ్చి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహిస్తున్నారు. మధు. బాలాజీ. ఆలయానికి తరలివచ్చిన భక్తులకు ఏ అటాకులు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అలాగే ఆలయంలో చుట్టుపక్కల పలమనేర్ డి.ఎస్.పి సుధాకర్ రెడ్డి. బంగారుపాలెం సిఐ నరసింహారెడ్డి. ఎస్సై మల్లికార్జున్ రెడ్డి మల్లికార్జున్ రెడ్డి. పలమనేరు. బంగారు పాలెం గంగవరం. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మొగిలి ఆలయానికిపట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే... బంగారు పాలెం మండలంలోని మొగలి శివాలయానికి పూతలపట్టు శాసనసభ్యులు ఎమ్మెస్ బాబు మహాశివరాత్రి సందర్భంగా స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించారు. అంతకుముందు పలమనేరు ఆర్డిఓ. రాజశేఖర్ . చిత్తూరు ఆర్డీవో రేణుక. బంగారుపాలెం తాసిల్దార్ బెల్ రాజ్. మాజీ జడ్పీ చైర్మన్ ఎం బి కుమార్ రాజా. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఎంఅ. జయప్రకాష్ నాయుడు. ఏయ డిఎస్పి.. ఇంతకుముందు తాసిల్దార్ కు ఆలయ సిబ్బంది ఘన స్వాగతం పలికి ఆయనకు సాలవాలు కప్పి ప్రసాదాలు అంద జేశారు. అలాగే మహాసముద్రం సమీపమున ఉన్న కొండపై ఉన్న శివపార్వతుల ఆలయానికి మాజీ సర్పంచి శరత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించారు. అంతకుముందు బంగారు పాళ్యం మండలంలోని బొమ్మాయిపల్లి పంచాయతీ చెందిన వజ్రపురం బోయకొండ ఆలయానికి ఆలయ వంశ పార ధర్మకర్త రాధమ్మ కృష్ణ వారి ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు గురించి వారి సభ్యులు బుసన్న నాగరాజ గౌడు.వారి సిబ్బంది అమ్మవారికి పట్టు వస్త్ర సమర్పించారు. మండలంలోని ముత్యాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని ఆలయాల్లో మహాశివరాత్రి సందర్భంగా అంగరంగ వైభవంగా పూజలు అభిషేకాలు హర హరమహాదేవ శంభో శంకర నామంతో మారుమోగిన పరమేశ్వరుడు. తరలివచ్చిన భక్తులకు మొగిలి ఆలయ సిబ్బంది పసుపు కుంకుమ ప్రసాదం చేశారు.

శాసన మండలి ఎన్నికల దృష్ట్యా స్పందన రద్దు : జిల్లా కలెక్టర్

తిరుపతిటౌన్, ఫిబ్రవరి 18, మనం న్యూస్ : జిల్లాలో ఆంధ్రప్రదేశ్ శాసనమండలికి జరగనున్న ఎన్నికలు జరగనున్న దృష్ట్యా మార్చి 21 వరకు ఎన్నికల కోడ్ వున్నందున , అధికారులు ఎన్నికల విధుల్లో నిమగ్నమై ఉన్నందున ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే స్పందన కార్యక్రమం ఈ నెల తేది లు 20, 27 మార్చి 6, 13, 20 న రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కె. వెంకటరమణా రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికలు పూర్తి అయిన తరువాత స్పందన కార్యక్రమం మార్చి 27 యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని, జిల్లా నలుమూలల నుండి వచ్చే ప్రజలు గమనించాలని జిల్లా కలెక్టర్ ఆప్రకటనలో తెలిపారు.

చంద్రబాబు పర్యటనను అడ్డుకోవడంపై టిడిపి శ్రేణుల నిరసన ర్యాలీ

రామకుప్పం, ఫిబ్రవరి 18, మనం న్యూస్ :తూర్పుగోదావరి జిల్లాలో టిడిపి అధినేత చంద్రబాబు పర్యటన ను పోలీసులు అడ్డుకోవడంపై శనివారం రామకుప్పంలో టి. డి. పి అధ్యక్షుడు ఏ. ఆనందరెడ్డి మాజీ అధ్యక్షుడు సి. ఆంజనేయరెడ్డి రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు మునస్వామీ నేతలు ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు ఈ సందందర్భంగా వీరు మాట్లాడతూ గత టి. డి. పి పాలనలో ఆంధ్రరాష్ట్రంలో వై. ఎస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర చేసిన సందర్భంలో నాటి సి. ఎం చంద్రబాబూనాయుడు ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్ బందోబస్తూ కల్పించారన్నారు ఆంధ్రారాష్ట్రనికి 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబునాయుడు ప్రస్తుత ప్రతి పక్ష నేతగా ప్రజలు కష్ట సుఖాలు తెలుకోవడానికి శుక్రవారం తుర్పు గోదావరి జిల్లాలో పర్యటనికి వెళ్ళిన వెంటనే పోలీసులు ద్వారా అడ్డగించడం దారుణమన్నారు రాజ్యాంగా నికి విరుద్దుంగా జాతీయ తెలుగుదేశంపార్టీ ప్రధాన కార్యదర్శి పాదయాత్రని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటన్ని అడగడుగునా అడ్డుకోవడం దారుణమన్నారు ఆంధ్ర రాష్ట్రంలో రాజ్యాంగ ఉల్లంగన టి. డి. పి నేతలుపై అక్రమకేసులు ప్రభుత్వ వైపల్యాలుపై ప్రశ్నిస్తే అక్రమకేసులు వేదిస్తున్నారన్నారుప్రతి వై. సి. పి ప్రభుత్వం పక్ష పార్టీలను అనగాదోక్కాలన్న ఆలోచనతో సభలు సమావేశాలు నిర్వహించకుండా పోలీసులతో అడ్డగించడం అక్రమ కేసులు బానాయించడం జి. ఓ నెంబర్ 1 తెచ్చి నియంతృత్వంగా వ్యవహరిస్తుందన్నారు జడ్. ప్లస్ రక్షణ కల్గిన చంద్రబాబూనాయుడి ట్రాపిక్ లేకుండా చూడాల్సిన పోలీసులే కార్యకర్తలను రెచ్చగొట్టి కాన్వాని అడ్డగించడం రాజ్యాంగ విరుద్ధమన్నారు ఈ ఆరాచక సైకో పాలన పోవాలని తెలుగు దేశం పాలన రావాలన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఏ ఆనందరెడ్డి మాజీ అధ్యక్షుడు సి. ఆంజనేయరెడ్డి రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు మునస్వామి నరసింహులు రామమూర్తి టి. వి రవి రామకృష్ణప్ప మహ్మద్ రపి మనోహర్ రామలింగారెడ్డి విజయ్ మోహన్ సుబ్రహ్మణ్యం మంజునాథ్ నియాజ్ పెరుమాల్ గిరిబాబు బాలు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

బిజినెస్ మింట్ వారిచే జాతీయస్థాయి ఫ్యాషన్ డిజైనర్ అవార్డు అందుకున్న శ్రీకాళహస్తి మహిళ

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 18, మనం న్యూస్ : శ్రీకాళహస్తి పట్టణం, కాసాగార్డెన్ చర్చి కాంపౌండ్కు చెందిన నెలుబల్లి సురేష్‌బాబు, సుజాతల కుమార్తె దివ్య ప్రియాంక (32 సంవలు) బిజినెస్ మింట్ ఇన్ ఫ్యాషన్ వారి జాతీయ మహిళా అవార్డుల ఎంపికలో జాతీయస్థాయి ఎమర్జెన్స్ ఫ్యాషన్ డిజైనర్గా సెలక్ట్ అయి, హైదరాబాద్లోని నోవాటెల్లో జరిగిన ఫంక్షన్లో ఈ అవార్డు అందుకొన్నది. ఈమె ప్రీలైన్ అనే ఆన్లైన్ షాపింగ్ సంస్థను నడుపుతూ విస్తృతమైన వినియోగదా రులను అతీత క్కువ కాలంలోనే సంపాదించుకొని బిజినెస్ మింట్ వారిని ఆకర్షించడంతో వారు జాతీయస్థాయి వుమెన్ ఆఫ్ ది ఇయర్ 2023 ఎంపికలో ఫ్యాషన్ రంగంలో ఈమెను ఎంపిక చేసి అవార్డు బహూకరించారు. ఈ సందర్భంగా ఫంక్షన్లో దివ్య ప్రియాంక మాట్లాడుతూ ... ఈ గుర్తింపు కేవలం ప్రీలైన్ కస్టమర్స్, రీసెల్లర్స్, వారి ఫ్యామిలీస్ కారణమని, ఈ సందర్భంగా వారందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని, అదేవిధంగా రాబోయే కాలంలో నిరుద్యోగ యువతకు మరిన్ని అవకాశాలు కలిగేలా, యువతలో వ్యాపార దృక్పథాన్ని పెంచడానికి ప్రీలైన్ ద్వారా కృషి చేస్తానని తెలిపారు.

మల్లప్ప కొండపై అన్నదాన కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు

కుప్పం, ఫిబ్రవరి 18, మనం న్యూస్ : శివరాత్రిని పురస్కరించుకొని కుప్పం లయన్స్ క్లబ్ వారు గుడిపల్లి మండలం సంగనపల్లి సమీపంలో లో ఉండు మల్లప్ప కొండపై శనివారం నాడు అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక బీసీఎన్ విద్యాసంస్థల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొని వారి సేవలను కూడా అందించడం జరిగింది. అన్నదాన కార్యక్రమానికి కుప్పం లయన్స్ క్లబ్ తరపున బియ్యం బస్తాలను అందించడం జరిగిందంటూ ఈ సంవత్సరం తమ సేవా సంస్థ కూడా ఈ కార్యక్రమంలో పాలు పంచుకోవడం ఎంతో ఆనందకరంగా ఉందంటూ లయన్స్ క్లబ్ అధ్యక్షులు డా. ఎ. మహేష్ తెలిపారు. అదేవిధంగా ఈ సంవత్సరం శివరాత్రి ఉత్సవాలలో లయన్స్ క్లబ్ సేవలను అందించడం తనకు ఎంతో ఆనందకరంగా ఉందంటూ ఆలయకమిటీ సభ్యులు లయన్స్ క్లబ్ వారిని అభినందించారు. లయన్స్ క్లబ్ అడ్మిని స్ట్రేటర్ సెల్వం, కోశాధికారి సెంథిల్ కుమార్, డైరెక్టర్లు శివ, లెనిన్, హరి మరియు బీసీఎన్ విద్యాసంస్థల ఎన్ ఎస్ ఎస్ అధ్యాపకులు మాధవన్,గంగాధర్ మరియు విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.

నేడు యూపీఎస్సీ ఇంజనీరింగ్ సర్వీసెస్ ప్రిలిమ్స్ 2023 పరీక్షలు

- ఆర్డీవో

తిరుపతిటౌన్, ఫిబ్రవరి 18, మనం న్యూస్: ఈనెల 19న ఆదివారం యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఇంజనీరింగ్ సర్వీసెస్ 2023 ప్రిలిమ్స్ పరీక్షలు జిల్లాలో రెండు కేంద్రాలలో నిర్వహించనున్నట్లు ఏర్పాట్లను పగడ్బందీగా చేపట్టాలని తిరుపతి రెవిన్యూ డివిజనల్ అధికారి కనక నరసారెడ్డి అన్నారు. శనివారం ఉదయం స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో పరీక్షల నిర్వహణపై కస్టోడినిగా వ్యవహరిస్తున్న ఆర్డీవో , యూపీఎస్సీ అండర్ సెక్రటరీ బి కే సింగ్ కలసి ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఆర్డీవో మాట్లాడుతూ ఎస్వి ఆరట్స్ కళాశాల వింగ్ ఏ , బి రెండు కేంద్రాలలో నిర్వహించనున్నామని 822 మంది అభ్యర్థులు ఈ పరీక్షలకు హాజరుకానున్నారని నిర్వహణ ఏర్పాట్లు పగడ్బందీగా చేపట్టాలని తెలిపారు. పరీక్ష సమయానికి 10 నిముషాల ముందే ప్రధాన గేట్లు మూసివేస్తారని అభ్యర్థులు పరీక్షా కేంద్రాలు చేరుకోవాలని అన్నారు. రెండు సెషేన్లలో ఉదయం 10 గంటల నుండి 12 వరకు,, మధ్యాహ్నం 2 గంటల నుండి 5 వరకు నిర్వహించనున్నామని పరీక్షా సమయాలలో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. పోలీస్ బందోబస్తు, పరీక్షా కేంద్రాల్లో త్రాగునీరు ఏర్పాటు వంటివి చూడాలని సూచించారు. ఈ సమీక్షలో తహసిల్దార్లు దస్తగిరి , హనుమాన్ నాయక్ , పరీక్ష కేంద్రాల సూపర్వైజర్లు ఎస్ వి ఆరట్స్ కళాశాల ప్రిన్సిపల్ నారాయణమ్మ, ప్రొఫెసర్ సుబ్రమణ్యం, స్పెషల్ బ్రాంచ్ ఎస్సై చంద్రశేఖర్, విద్యుత్ శాఖ ఏఈ శంకర్ రెడ్డి, డిటి లక్ష్మీనారాయణ , రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

భక్తులతో కిటకిటలాడిన నిత్యపూజకోన

సిద్ధవటం పిబ్రవరి 18, మనం న్యూస్: పవిత్ర మహా శివరాత్రి పర్వదినాన హర హర మహాదేవ శంభోశం కర..ఆపద మొక్కులవాడ నిత్యపూజయ్య..నిజమైన దేవుడా నిత్యపూజయ్య అంటూ భక్తుల శివనామస్మ రణాలతో నిత్యపూజకోన మార్మోగింది. ప్రతి ఏటా ట్రాఫిక్ సమస్యలు తలెత్తి భక్తులు ఇబ్బంది పడడంతో పోలీసులు ఈద్గా వద్దనే లారీలు, కార్లు, ద్విచక్రవా హనాలు పార్కింగ్ స్థలంలో నిలిపివేశారు. అక్కడి నుంచి భక్తులు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారు. పోలీసులు ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా అక్కడక్కడా ట్రాఫిక్ సమస్యలు తలెత్తి భక్తులు ఇబ్బంది పడ్డారు. మరికొందరు భక్తులు ఎండను సైతం లెక్కచేయకుండా కాలినడకన నడుచుకుంటూ వెళ్లి నిత్యపూజయ్యను దర్శించుకున్నారు. నిత్యపూజకొనలోని కొలను వద్ద జాలువారే జలపాతంలో భక్తులు పవిత్ర స్నానమాచ రించి నిత్యపూజయ్యను దర్శించుకున్నారు. దేవాదాయ ధర్మాదాయ శాఖా ఆధ్వర్యంలో దేవాదాయశాఖ పర్య వేక్షణలో ఈఓ మోహన్ రెడ్డి, ఛైర్మెన్ కొండారెడ్డిల ఆ ధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణమహోత్సవం జరిగిం ది.పండితులు ప్రదీప్ శర్మ, అర్చకులు సుబ్రమణ్యం శర్మ లు గణపతి పూజ, పుణ్యాహవాచనం, కంకణధా రణ, జీలకర్రబెల్లం, మాంగళ్యధారణ, తలంబ్రాలు, ఆశీర్వచనం వంటివి నిర్వహించి శివపార్వతులకు కళ్యాణోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. కళ్యాణోత్సవానికి చదివింపులు వచ్చాయి.

నిత్యపూజస్వామిని దర్శించుకున్న ఎస్పీ అన్బురాజన్

మహా శివరాత్రి మహోత్సవాల్లో భాగంగా జిల్లా ఎస్పీ అన్బురాజన్ శ్రీ నిత్యపూజ స్వామిని దర్శించుకున్నా రు. వచ్చే మార్గంలో ట్రాఫిక్ సమస్య తలెత్తడంతో స్వ యన జిల్లా ఎస్పీ ట్రాఫిక్ సమస్యను నియంత్రించారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలని, అదనంగా మరో 20 మంది పోలీసు సిబ్బందిని పంపడం జరుగుతుందన్నారు. అదనపు ఎస్పీ కృష్ణారావు, ఫ్యాక్షన్ జోన్ డీఎస్పీ చెంచు బాబు ఆధ్వర్యంలో ఒంటిమిట్ట సిఐ పురుషోత్తం రాజు పర్యవేక్షణలో సీఐలు, సిద్ధవటం, ఒంటిమిట్ట ఎస్సైలు తులసి నాగ ప్రసాద్, మధుసూదన్, పోలీసులు బందో బస్తు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అడుగడుగునా దాతలు అన్నదాన కార్యక్ర మాలు, మజ్జిగ ప్యాకెట్లు అందజేశారు. అటవీశాఖ నిత్యపూజయ్యను సందర్శించే భక్తులకు, కపర్థీశ్వర స్వామి ఆలయం వద్ద మజ్జిగను పంపిణీ చేశారు.

శివనామస్మరణాలతో మార్మోగిన శైవక్షేత్రాలు..

మండలంలోని కడప-చెన్నై జాతీయ రహదారిపై కనుములోపల్లి సమీపంలో ఉన్న నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి సంధర్భంగా భక్తుల శివనా మస్మరణాలతో మార్మోగింది. శివపార్వతుల కళ్యాణమ హోత్సవాన్ని ఆలయ అర్చకులు నిర్వహించారు.రాత్రి లింగోద్భవ కాలంలో అష్టోత్తర మహాలింగేశ్వరస్వామికి లింగోద్భవ కాలంలో మహాన్యాసకపూర్వక రుద్రాభి షేకం నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు సామా బాబు తెలిపారు. సిద్ధవటం పెన్నానది ఒడ్డున వెలసిన ప్రాచీన మైన శ్రీశైలానికి దక్షిణ ద్వారమైన శివాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే సిద్ధవటం-బద్వేలు మార్గమధ్యంలో లంకమల అభయారణ్యంలో వెలసిన కపర్థీశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

తొట్టంబేడులో శివ నామస్మరణ

తొట్టంబేడు, ఫిబ్రవరి 18, మనం న్యూస్: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని తొట్టంబేడు గ్రామంలోని, కొత్తూరులో వెలసిన రామలిం గేశ్వర స్వామి వారికి గ్రామ ప్రజలు అభిషేక పూజాదికాలు నిర్వహించి, అనంతరం అన్నప్రసాదాన్ని భక్తాదులకు పంచి పెట్టారు. వేకువజామున శివ నామస్మరణతో కార్యక్రమాలు ప్రారంభించిన గ్రామంలోని భక్తులు, రామలింగేశ్వర స్వామికి ప్రకాష్, భువన, ముని, శీను మరియు వెంకటాచలపతి ల ఆధ్వర్యంలో విశేష అభిషేకాలు నిర్వహించారు. గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరూ ప్రత్యేకమైన ప్రసాదాలను తీసుకొచ్చి స్వామి వారికి నివేదించారు.ఉదయం నుండి ఉపవాస దీక్షలో ఉన్న 500 మందికి పైగా భక్తజన కోటికి పూజా కార్యక్రమాల అనంతరం అన్నప్రసాదాన్ని గ్రామానికి చెందిన భక్త కమిటీ సభ్యులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరధాచారి, వన్నెకుల క్షత్రియ సాధికార కమిటీ సభ్యులు మరియు శ్రీకాళహస్తి పురపాలక సంఘం మాజీ వైస్ ఛైర్మన్ మిన్నల్ రవి, మాజీ కౌన్సిలర్ డా. నివేదిత మోరె, తెలుగుదేశం పార్టీ బిసి విభాగం సీనియర్ నాయకులు చిల్లకూరు బాలసుబ్రహ్మణ్యం, బీమాల భాస్కర్, డివి. నారాయణ, చిల్లకూరు రామ్మూర్తి, చిల్లకూరు దశరధయ్య, తెలుగు నాడు విద్యార్థి సమాఖ్య మాజీ రాష్ట్ర కార్యదర్శి డా. యం.ఉమేష్ రావు, మునిరాజా యాదవ్, వీరాస్వామి, మణి, శ్రీనివాస యాదవ్, గోపి యాదవ్, పోలూరు గోపాల్, వెంకటేష్, భార్గవ్, చలపతి, భాస్కర్, బాలు, భూపాల్, సాయి, వంశీ, చంద్రయ్య, రవితేజ, శరత్ కుమార్, వెంకటరమణయ్య తదితరులు పాల్గొన్నారు.

సికింద్రాబాద్-తిరుపతి మధ్య వందేభారత్ ఎక్స్‌ప్రెస్

- పరిశీలనలో ప్రయాణ మార్గాలు

తిరుపతి, ఫిబ్రవరి 18, మనం న్యూస్: రైలు ప్రయాణికులు ఎదురుచూస్తున్న సికింద్రాబాద్- తిరుపతి మధ్య వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలుకు దక్షిణ మధ్య రైల్వే త్వరలో పచ్చజెండా ఊపనుంది. ఇందుకు సంబంధించి సన్నాహాలు జరుగుతున్నాయి. ఇప్పటికే రైలు ప్రయాణ మార్గం, టికెట్ ధర, రైలు నంబర్లు వంటి వాటిపై కసరత్తు ప్రారంభించారు. సికింద్రాబాద్- తిరుపతి- సికింద్రాబాద్ మధ్య వందేభారత్ ఎక్స్ప్రెస్ రైలు త్వరలోనే పరుగులు పెట్టనుంది. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో మొదటి రైలు సికింద్రాబాద్- విశాఖపట్నం మధ్య నడుస్తుండగా.. రెండోది సికింద్రాబాద్- తిరుపతి మధ్య పట్టాలెక్కనుంది. అందుకు సంబంధించి ద.మ.రైల్వే ప్రణాళిక సిద్ధం చేస్తోంది. ప్రస్తుతం రైలు ప్రయాణ మార్గాలను అన్వేషిస్తున్నారు. మూడు మార్గాలు.. బీబీనగర్, నడికుడి, మిర్యాలగూడ మీదుగా, మరొకటి వరంగల్, ఖాజీపేట, కడప మీదుగా.. ఇంకొకటి బీబీనగర్ నుంచి గుంటూరు, నెల్లూరు, గూడూరు మీదుగా నడపాలని సర్వే చేపట్టారు. వీటితో పాటు పిడుగురాళ్ల జంక్షన్ నుంచి శావల్యపురం మీదుగా ఒంగోలు, సింగరాయకొండ, కావలి, నెల్లూరు, గూడూరు, శ్రీకాళహస్తి, రేణిగుంట మీదుగా సర్వే నిర్వహించారు. వీటిల్లో తక్కువ దూరం ఉన్న మార్గాన్ని పరిశీలించి, గంటకు 130 నుంచి 150 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్లేలా ట్రాక్ల పటిష్ఠత, వంతెన నిర్మాణాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి ఆ తర్వాత మార్గాన్ని ఖరారు చేసి అధికారికంగా ప్రకటించనున్నారు. వందేభారత్ రైలు టికెట్ ధర జీఎస్టీ, తత్కాల్ సర్ఛార్జితో కలిపి రూ.1150 నుంచి ప్రారంభం కానుంది. టికెట్ ఛార్జి, రైలు నంబర్లు ఖరారు కాగానే ప్రయాణికుల అధికారిక ఐఆర్సీటీసీ వెబ్సైట్లో పొందపరచనున్నారు. సాధారణంగా తిరుపతి- సికింద్రాబాద్ నారాయణాద్రి ఎక్స్ప్రెస్ సమయం 12 గంటలు పడుతుండగా, వందేభారత్ రైలు ప్రయాణం ఆరేడు గంటలు పడుతుందని అధికారుల అంచనా. దీంతో తిరుమల, తిరుపతి పర్యాటకులు, భక్తులు వందేభారత్ రైలును ఆశ్రయించే అవకాశం ఎక్కువ గానే ఉంది. ఫిబ్రవరి నెలాఖరులోగా రైలు ప్రయాణికులకు అందు బాటులోకి రానున్నట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి.

ప్రవీణ్ రెడ్డిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

పాకాల,ఫిబ్రవరి 18, మనం న్యూస్: ప్రవీణ్ రెడ్డి పై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి జిల్లా సంయుక్త కార్యదర్శి మధుసూదన్ రావు డిమాండ్ చేసారు. శనివారం ఆయన మాట్లాడుతూ దళిత జెడ్పిటిసీ శీనయ్య కూర్చోవాల్సిన కుర్చీపై మూత్రం పోసి అవమానించిన ప్రవీణ్ రెడ్డి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. శీనయ్య కు న్యాయం చేయాలన్నారు.ఈ నెల12 వ తేదీ ఈ సంఘటన జరిగిందని ఇంత వరకు జిల్లా స్థాయి అధికారులు,ప్రజా ప్రతినిధులు స్పందించక పోవడం శోచనీయం అన్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి శీనయ్య కు న్యాయం చేయాలని డిమాండ్ చేసారు.

శ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి మహాశివరాత్రి ఉత్సవాలు

చంద్రగిరి, ఫిబ్రవరి 18, మనం న్యూస్: తిరుపతి రూరల్ లక్ష్మీశ్రీనివాస నగర్ లోని టీటీడీకాలనీ లో శ్రీశైలం తరహాలో శ్రీ భ్రమ రాంబిక మల్లికార్జున దేవస్థానమునందు శనివారం ఉదయం 3:30 పంచామృ తాభిషేకం గావిం చి, విశేషాలంకరణ నిర్వహించి, భక్తులకు సర్వదర్శనం ఏర్పా ట్లు చేశారు. మధ్యాహ్నం సుమారు 1000 మంది కి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్య క్రమానికి ఉభయ దారులుగా వి. మునికృష్ణమాచారి ఎం. నితిన్ కళ్యాణ్ వ్యవహరిం చురి. వీరికి ఆలయ ధర్మకర్తలు ఎ. చెంగారెడ్డి ,ఎ. ఉమాపతి, ఆలయ అర్చకులుజె.దివాకర్ శర్మ.జె. ధర్మేంద్ర శర్మ, డి. కె. వంశీకృష్ణ శర్మ ఉభయ దారులకు తీర్థప్రసాదాలు ఇచ్చి సత్కరించిరి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.సాయంత్రం స్వామివారికి, నందీశ్వర స్వామికి ఏకకాలమున రుద్రాభిషేకము నిర్వహించిరి. ఆలయ ధర్మకర్త చెంగారెడ్డి మాట్లాడుతూ 11:30 నుండి 1:00 గంటల వరకు కలస ఉద్వాసన, లింగోద్భవ కాల అభిషేకము నిర్వహించి, అనంతరం ఏకాంత సేవ నిర్వహించబడునని తెలిపారు.

వైభవోపేతం వీరభద్రుడి మహాశివరాత్రి బ్రహ్మోత్సవం

రాయచోటి, ఫిబ్రవరి 18, మనం న్యూస్: భద్రకాళి సమేత వీరభద్రుడి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయంలో స్వామి అమ్మవార్లకు ప్రత్యేకంగా మహాశివరాత్రి అభిషేకాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ పోలంరెడ్డి విజయమ్మ,మున్సిపల్ వైస్ చైర్మన్ దశరధరామిరెడ్డి,ఆలయ ఈఓ రమణారెడ్డి ల ఆధ్వర్యంలో నందుల మఠం శశిభూషణ సిద్ధాంతి శిష్య బృందంచే వీరశైవ ఆగమ ఆచారత్వమున అఘోర లింగేశ్వరుడి ఆలయంలో ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించి, వివిధ రకాల పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు.అనంతరం రుద్రహోమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అలాగే శివరాత్రి పండుగను పురస్కరించుకుని వీరభద్రాలయంలో పూనం జగదీష్ పాటిల్ దాతృత్వంతో ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు.అలాగే పురుష మృగ వాహనం,మయూర వాహనోత్సవాల పైన భద్రకాళి సమేత వీరభద్రుడు మాడ వీధుల్లో ఊరేగి భక్తులకు దర్శనమిచ్చారు.వాహన సేవల సందర్భంగా టీటీడీ హిందూ ధర్మ ప్రచార పరిషత్ వారిచే ఏర్పాటు చేసిన చెక్కభజన కార్యక్రమం,సంగీత కళారత్న యర్రొల్ల శ్రీనివాస యాదవ్ హైదరాబాద్ వారిచే నిర్వహించిన భజే శివోహం సంగీత కచేరి భక్తులను అలరించాయి.మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా నాలుగవ రోజు భద్రకాళి సమేత వీరభద్రాలయం జరిగిన కార్యక్రమాలకు హాజరైన భక్తజనం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాదాన్ని అందించారు.

నిత్యపూజ కోనలో బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్‌పి

కడప, ఫిబ్రవరి 18, మనం న్యూస్ : నిత్య పూజ కోనలో వేలాదిగా భక్తులు తరలివచ్చిన నేపథ్యంలో భక్తుల క్షేమమే లక్ష్యంగా పోలీసు అధికారు లు, సిబ్బందికి దిశానిర్దేశం చేసిన జిల్లా ఎస్.పి భక్తుల రాకపోకలకు ఎలాం టి ఇబ్బంది లేకుండా కాలి నడకన స్వయంగా అటవీ ప్రాంతంలో తిరుగు తూ బందోబస్తుపై పోలీసు అధికారులు, సిబ్బందికి సూచనలు చేయడం. వాహనాలలో భక్తులు భారీగా తరలి రావడంతో ట్రాఫిక్ జామ్...స్వయంగా రంగంలోకి దిగి ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించిన జిల్లా ఎస్.పి కే.కే.ఎన్ అన్బు రాజన్ ఐ.పి.ఎస్,అన్నదాన పరిసరాలు, క్యూ లైన్లు, బారికేడ్లు, పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించి పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు.

నిత్యపూజయ్య సన్నిధిలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్

సిద్ధవటం, ఫిబ్రవరి 18, మనం న్యూస్: లంకమల అభయారణ్యంలో వెలసిన శ్రీ నిత్యపూజయ్య స్వామి కోన లో మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని సిద్ధవటం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏకుల రాజేశ్వరి రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ నిర్వాహకులు ఆమెకు ప్రసాదం పంపిణీ చేశారు ఆమె వెంట జీవని వృద్ధాశ్రమం నిర్వాహకులు సుబ్బారెడ్డి దంపతులు, వైసీపీ యువ నాయకులు శివారెడ్డి పాల్గొన్నారు

ఘనంగా శశి విద్యాసంస్థలు ప్రథమ వార్షికోత్సవం

- దృఢమైన సంకల్పం ఉంటే ఏదైనా సాధించగలరు
- జాయింట్ కలెక్టర్ డీకే బాలాజీ
- చైర్మన్ బురుగుపల్లి రవికుమార్

తిరుపతి ప్రెస్ క్లబ్, ఫిబ్రవరి 18, మనం న్యూస్: స్థానిక తిరుపతి రూరల్ తన పల్లిలో ఉన్న శశి విద్యాసంస్థల ప్రథమ వార్షికోత్సవాన్ని అత్యంత ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ డీ.కే.బాలాజీ,తిరుపతి ఇంటెలిజెన్స్ ఎస్పి డాక్టర్ కేవీ శ్రీనివాసరావు,జాతీయ సంస్కృతి విశ్వ విద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ జిఎస్ఆర్ కృష్ణమూర్తి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైంటిస్ట్ దగ్గర అటెండర్ గా పనిచేస్తూ పీహెచ్ డి పూర్తిచేసుకుని బ్యూటీ క్రీములు తయారీ కంపెనీ పెట్టి మిలినియర్గా మారిన చేతన్ సిన్హా అనే ఆమె, అలాగే దూర విద్య ద్వారా డిగ్రీ పూర్తి చేసుకొని రాత్రిపూట బ్యాంక్ ఎటిఎంలో సెక్యూరిటీ గార్డ్గా పని చేస్తూ, పగటిపూట కోచిం గ్ తీసుకొని ఐఏఎస్ సాధించారు. నా బ్యాచ్ మెంట్ బాలగురు.అన్ని సౌకర్యాలు కలిగిన పాఠశాలలో చదువుతున్న మీరు దృఢమైన సం కల్పం ఉంటే ఏదైనా సాధించగలరని విద్యార్థు లను ప్రోత్సహిం చారు. అనంతరం తిరుపతి ఇంటెలిజెన్స్ ఎస్పి డాక్టర్ కేవీ శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులకు శ్రమించడం తమ పనులు తామే చేసుకోవడం అలవర్చుకోవాలని బాధ్యతలు, విలువలను నేర్పాలని తల్లిదం డ్రులకు సూచిం చారు. ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసిన జాతీయ సంస్కృతి విశ్వవిద్యాలయం ఉప కులపతి ప్రొఫెసర్ జిఎస్ఆర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ ఉన్నత శిఖరాలను అధిరోహిం చాలని తల్లిదండ్రులకు ఉంటే సరిపోదని విద్యార్థులకు సైతం ఉండాలని, విలువలతో కూడిన విద్య అందించాలని తెలియజేశారు. విద్యాసంస్థల చైర్మన్ బురుగుపల్లి రవికుమార్ మాట్లాడుతూ మనం పని చేయడం, పిల్లలతో పని చేయించడం చాలా ముఖ్యమని,మన పిల్లల దృష్టిలో మనం హీరోలుగా,ఆదర్శవ ంతులుగా ఉండాలని కోరారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్క ృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి, శ్రీరామరాజ్యం నృత్య రూపకాన్ని చూసి అతిథులు సైతం తన్మయం చెందారు చివరగా డైరెక్టర్ బురుగుపల్లి కిరణ్ కుమార్ అతిథిలకు కళాశాల బృందానికి విద్యార్థిని విద్యార్థులకు తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బురుగుపల్లి లక్ష్మి సుప్రియ, బురుగుపల్లి కిరణ్ కుమార్,డాక్టర్ మన్నెం వెంకటేశ్వరావు, డీన్ హరినాద్ రెడ్డి,సి.ఈ.ఓ ఎన్ వి జి ప్రసాద్,ప్రిన్సిపల్ బేబీ మల్లిక,తదితరులు పాల్గొన్నారు.

సాయికృష్ణ యాచేంద్ర సంగీత గేయధార కార్యక్రమం

శ్రీసిటీ, ఫిబ్రవరి 18, మనం న్యూస్: ప్రముఖ పండితులు, గాయకులు, విఖ్యాత వెంకటగిరి వెలుగోటి రాజ వంశీకులు, శ్రీ వెంకటేశ్వర భక్తి చానెల్ (ఎస్వీబిసి) చైర్మన్ డా. వెలుగోటి భాస్కర సాయికృష్ణ యాచేంద్ర సంగీత గేయధార' కార్యక్రమం, శ్రీసిటీ ఆధ్యాత్మిక సాహితీ వేదిక శ్రీవాణి ఆధ్వర్యంలో శనివారం శ్రీసిటీలో జరిగింది. ఇది సాయికృష్ణ యాచేంద్ర నిర్వహించిన 403వ గేయధార.డా. యాచేంద్రకు, ప్రుచ్చకులకు, కార్యక్రమానికి విచ్చేసిన అతిథులకు శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి సాదర స్వాగతం పలికారు. కార్యక్రమానికి సమన్వయ కర్తగా కందనూరు మధు వ్యవహరించగా, ప్రుచ్చకు లుగా పాల్గొన్న శ్రీమతి శోభా రాజా, శ్రీమతి కుసుమ కుమారి, పణతుల సుబ్రమణ్యం, జేకే రెడ్డి, వెంకట రామజోగి, కామేశ్వర రావులను శ్రీసిటీ ప్రతినిధి పల్లేటి బాలాజీ సభకు పరిచయం చేశారు. సంగీత సాహిత్య ప్రధానం గా సాగిన ఈ కార్యక్రమం అష్టావధానం లాంటి ప్రక్రియ. పృచ్చకులు సూచనలకు అనుగుణంగా గేయ అవధాని డా. యాచేంద్ర అప్పటికప్పుడే ఆశువుగా రాగతాళ యుక్తంగా గేయాలను ఆలపించారు. ఆది దంపతులైన శివపార్వతుల దాంపత్య వైశిష్ట్యాన్ని, ఆర్ధ నారీశ్వర తత్వాన్ని వస్తువుగా శ్రీమతి శోభా రాజా సూచించగా, పాటని కల్యాణి రాగంలో చతురస్ర గతిలో పాడమని సుబ్రమణ్యం నిర్దేశించారు. సావిత్రి, జమున, భానుమతి, కాంచన పదాలను ఉపయోగిస్తూ పార్వతీ దేవిని కీర్తిస్తూ పాటను రచించి గానం చేయమని శ్రీమతి కుసుమ కుమారి కోరగా, ఆ పాటను షణ్ముఖ ప్రియ రాగంలో, తిశ్రగతిలో పాడమని సుబ్రమణ్యం సూచించారు. శివరాత్రిని పురస్కరించుకుని గిరిజా కల్యాణం ఇతివృత్తంగా, 'జరుగుతున్న, విచ్చేసిన, గణనాధుడు, దేవతులు' వంటి పదాలను నిషేధిస్తూ గానం చేయమని కామేశ్వర రావు కోరగా, ఆ పాటను మధ్యమావతి రాగంలో చతురస్ర గతిలో పాడమని సుబ్రమణ్యం నిర్దేశించారు. గేయావధాని ఆలోచనా స్రవంతికి అంతరాయం కల్గిస్తూ మధ్య మధ్యలో జేకే రెడ్డి ప్రస్తావించిన మంచి ముచ్చట్లు రక్తి కట్టించాయి. శ్రీసిటీ సృష్టి కర్త రవీంద్ర సన్నారెడ్డి సాధించిన విజయాన్ని మెచ్చుకుంటూ, ఆయన తండ్రి ఇచ్చే ఆశీస్సులను గేయ రూపంలో గానం చేయమని, 'మానవుడే మహనీయుడు' అన్న పల్లవిని వెంకట రామజోగి సూచించారు. వేలమందికి ఉపాధిని కల్పిస్తూ ఆధునిక దేవాలయంగా పిలువబడుతున్న శ్రీసిటీని కీర్తిస్తూ ఒక మనోహర గేయాన్ని ఆలపించారు. చివర్లో తరిగొండ వెంగమాంబ రచించిన లాలి పాటను పాడారు. భావసౌందర్యం, గాన మాధుర్యం జట్టు కడుతూ, సంగీత సాహిత్యాలు చెట్టా పట్టాలు వేసుకుంటూ మనోహరంగా సాగిన 'సంగీత గేయధార', రసజ్ఞులను, సాహితీ ప్రియులను ఎంతగానో మెప్పించింది.

అనపర్తిలో చంద్రబాబును అడ్డుకోవడంపై నిరసన

- సైకో ముఖ్యమంత్రికి మంచి బుద్ధి ప్రసాదించాలంటూ అంబేద్కర్ విగ్రహానికి టీడీపీ నేతల వినతి

శాంతిపురం, ఫిబ్రవరి 18, మనం న్యూస్: శనివారం మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి మండల కేంద్రంలోని ఎన్టీఆర్ విగ్రహం వరకు వారు నిరసన వ్యక్తం చేస్తూ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు సైకో పోవాలి సైకిల్ రావాలిఇదేమి రాజ్యం దోపిడి రాజ్యం దొంగల రాజ్యం అంటూ నినాదాలు చేశారు. స్వాతంత్రం వచ్చిన ప్పటి నుంచి ఇటువంటి సైకో పాలన చూడలేదని రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తున్న జగన్ మోహన్ రెడ్డి ని ప్రజలు ఇంటికి పంపించే రోజులు దగ్గర పడ్డాయన్నారు. తూర్పుగోదావరి జిల్లా అనపర్తిలో తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పర్యటనకు అనుమతి ఇచ్చిన పోలీసులు అనంతరం ఆ అనుమతిని రద్దు చేయడం రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాయడమేనని మండల తెలుగు దేశం పార్టీ నేతలు అన్నారు. స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్నా ఇంకా బ్రిటిష్ వారి రాజ్యాంగాన్ని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అమలుపరుస్తున్నారని వారు విమర్శించారు. గత నెల 27న నారా లోకేష్ పాదయాత్రకు అడుగడుగునా అడ్డంకులు సృష్టించిన పోలీసులు తాజాగా తూర్పుగోదావరి జిల్లా అనపర్తి లో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన బహిరంగ సభకు తొలుత అనుమతించిన పోలీసులు అనంతరం ఆ అనుమతిని నిరాకరించడం రాజ్యాంగ ఉల్లంఘనే అన్నారు. తమ నేత సభను అడ్డుకొని బారికేడ్లను, పోలీసుల వాహనాలను అడ్డంపెట్టి పోలీసుల రోడ్డుపై బైఠాయించడం దారుణం అన్నారు. చంద్రబాబు బహిరంగ సభను అడ్డుకోవాలని చూసినా తమ నాయకుడు టార్చిలైట్ ల వెలుతురులో నడిచి వెళ్లి సభను జయప్రదం చేయడం చరిత్రలో నభూతో న భవిష్యత్ అన్న రీతిలో మిగిలిపోతుందన్నారు. ఇది రాచరిక పాలనా లేక ప్రజాస్వామ్య పాలనా తమకు అర్థం కావడం లేదన్నారు.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో తమ నిరసనలు తెలియజేస్తూ ఉంటామని వారు అందులో పేర్కొన్నారు. ముఖ్యమంత్రికి, పోలీసు శాఖకు మంచి బుద్ధిని ప్రసాదించాలంటూ మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు తమ కళ్లకు నల్ల ఇబ్బందులు ధరించి జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు, శాంతిపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు విశ్వనాథ్ నాయుడు ఆ పార్టీ మాజీ అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శి పివి నాగరాజు మాజీ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ మణి, నేతలు నాగరాజు,గోపాల్,రమేష్, శేఖర్, మాజీ కో ఆప్షన్ వాజిద్ , బసవరాజు కుప్పం నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు అనసూయ, మహిళా నేతలు సుగుణమ్మ, కళావతి, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

చంద్రబాబు నాయుడు రోడ్ షోను అడ్డుకోవడం దుర్మార్గపు చర్య

- రాష్ట్ర టీడీపీ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి చెల్లి అశోక్
- డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం

ముమ్మిడివరం, ఫిబ్రవరి 18, మనం న్యూస్: మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా మూడు రోజులు పర్యటనలో భాగంగా అనపర్తి విచ్చేయు చున్న చంద్రబాబు నాయుడు రోడ్ షోను అడ్డుకోవడం దుర్మార్గపు చర్య అని రాష్ట్ర టిడిపి ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి చెల్లి అశోక్ తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో ప్రభుత్వం రాక్షస పాలన కొనసాగిస్తూ నియంతల వ్యవహరిస్తున్నారని విమర్శించారు 14 సంవత్సరాల ముఖ్యమంత్రి చేసిన వ్యక్తిని సుమారు 7 కిలోమీటర్లు నడి పించడం చాలా దారుణం అని ఈ ప్రభుత్వానికి అసలు సిగ్గుందా అని ప్రశ్నించారు, ఆరోజు చంద్రబాబు నాయుడు తలుసుకుంటే మీరు పాదయాత్ర చేయగలిగేవారా, ప్రజాస్వామ్య స్వేచ్ఛ హక్కులను హరించే విధంగా వైయస్సార్ ప్రభుత్వం వ్యవహరిస్తుంది వైసిపి ప్రభుత్వం ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని విమర్శించారు 2024 లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావడం తధ్యమని చెప్పారు ,ఆయన వాహనాలు నిలిపివేశారు పోలీసులు క్రింద కూర్చుని నిరసన తెలపడం ఇంతవరకు ఎక్కడా చూడలేదు మీరు రాజ్యాంగాన్ని కించపరుస్తున్నారు రహదారిలో వాహనాలు అడ్డుపెట్టడం కరెంటు తీసివేయడం పిరికిపంద చర్యగా పేర్కొంటున్నాను అని మీరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా మా పోరాటమాగదు ప్రజలు పక్షాన తెలుగుదేశం పార్టీ ఎప్పుడు పోరాడుతూనే ఉంటుంది రేపు రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ 175 సీట్లలో విజయ కేతనం ఎగరవేస్తుందని పేర్కొన్నారు. అలాగే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలం చిర్రాయానం గ్రామంలో ఒక మైనర్ బాలికని 5 గురు వ్యక్తులు బలాత్కరించడం చాలా దుర్మార్గమని ఆ వైసిపి నాయకుని కుమారుడిని మిగతా నలుగురిని కఠినంగా శిక్షించాలని తెలుగుదేశం పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నానన్నారు.

దళారీ వ్యవస్థకు ప్రభుత్వ రంగసంస్థకు తేడా ఏముంది

- గాలికొండ ఎంపిటిసి అంపురంగి బుజ్జి బాబు



గూడెం కొత్తవిధీ, ఫిబ్రవరి 18, (మనం న్యూస్): కాఫీ కొనుగోలుల్లో దళారీవ్యవస్థకు ప్రభుత్వరంగసంస్థ అయిన జి సి సి మధ్య తేడా ఏముందని అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరు నియోజకవర్గం, గూడెం కొత్తవిధీ మండలం గాలికొండ ఎంపిటిసి అంపురంగి బుజ్జి బాబు ఆరోపించారు. ఈ ఏడాది జి సి సి ముందస్తుగా కాఫీ చెర్రీకి కేజి 135రూపాయల మద్దతుధర ప్రకటిచడంతో సంతోష పడ్డారు. తీరా విక్రయసమయంలో ఓ ప్రైవేట్ దళారిలాగే 30 కేజీల బస్తాకు (గోనె తరుగు 1కేజీ, తేమశాతం పేరుతో 1కేజి 300గ్రాములు) మొత్తంగా 2కేజీల 300గ్రాములు తిసేస్తుంటే కాఫీ రైతులకు మేలు జరుగతుందని ఎలా అనుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ విధంగా కొనుగోలు గూడెం కొత్తవీధి మండలంలోనే జరుగుతుందా, మిగతా మండలాలలో కూడా ఇలానే జరుగుతుందా అనే విషయం జి సి సి డిఎం, మేనేజర్ వద్దకు తీసుకుని వెళ్ళినా స్పందన రాలేదన్నారు. దీనిపై జి సి సి ఎండి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ విషయం పై జిల్లా కలక్టర్ దృష్టికి తీసుకువెళ్ళటం జరుగుతుందని తెలిపారు.

హర హర మహాదేవ.. శంభో శంకర

కె గంగవరం, ఫిబ్రవరి 18, మనం న్యూస్: హర హర మహాదేవ శంభో శంకర అంటూ ఆలయాలు శివ నామస్మరణతో మార్మోగాయి కె గంగవరం మండలం లోని పుణ్యక్షేత్రం కోటిపల్లి శ్రీ ఛాయా సోమేశ్వర స్వామి వారి ఆలయం వద్ద మహాశివరాత్రి ఉత్సవం ఘనంగా జరిగింది. శనివారం ఉదయం 3 గంటల నుండి కోటపల్లి గౌతమి గోదావరి నదిలో భక్తులు పుణ్యస్నానమాచరించి పెద్దలకు పిండ ప్రదానాలు చేసి అరటి తెప్పలపై దీపాలను వెలిగించి గౌతమి గోదావరి నదిలో వదిలినారు అనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులకు ఏ అసౌకర్యం కలగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినారు ఆలయ ఈవో రామలింగేశ్వరరావు స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు ఏ అసౌకర్యం కలవకుండా క్యూలైన్లు ఏర్పాటు చేసి భక్తులను క్యూలైన్ల పంపి స్వామివారి దర్శనం చేయించారు అదేవిధంగా క్యూలైన్ లో ఉండే భక్తులకు తాగునీటి సౌకర్యం కల్పించారు అదేవిధంగా మహా శివరాత్రికి వచ్చే భక్తులకు పులిహోర అన్నదాన కార్యక్రమాలు నిర్వహించినారు. ఆలయ అర్చకులు స్వామి వారికి పాలతో అభిషేకం నిర్వహించి స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేశారు.

స్వామివారిని దర్శించుకున్న ప్రముఖులు

మహాశివరాత్రి సందర్భంగా సోమేశ్వర స్వామి వారిని మంత్రివర్యులు చెల్లుబోయిన శ్రీనివాస వేణు గోపాలకృష్ణ కుటుంబ సభ్యులు స్వామి వాని దర్శించు కున్నారు. ఆలయ ఈవో రామలింగేశ్వరరావు మంత్రి వేణు దంపతులకు బట్టల సమర్పించారు. డి.ఎస్.పి బాలచంద్ర రెడ్డి, ఆర్డీవో సింధు, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు తనయుడు తోట పృథ్వీరాజ్ శ్రీ ఛాయ సోమేశ్వర స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ఈవో రామలింగేశ్వరరావు, నాయకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. పప్పుల శ్రీనుబాబు (రేవు శ్రీను),సర్పంచ్ పెమ్మాడి బేబీ సత్తిబాబు, ఉపసర్పంచ్ తమ్మా చిన్న, డి.ఎస్.పి బాలచంద్రారెడ్డి, సీఐ దుర్గారావు, ఎంపీడీవో శ్రీనివాస్,తాసిల్దార్ శర్మ , ఎస్సై కె చిరంజీవి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు స్వామివారిని దర్శించుకున్నారు.

ప్రసాదాలు పంపిణీ చేసిన స్వచ్ఛంద సంస్థలు.

స్వామివారిని దర్శించుకోవడానికి కోటిపల్లి వచ్చిన భక్తులకు చెల్లూరు శ్రీ రాజరాజేశ్వరి మోడల్ రా అండ్ బాయిల్ రైస్ మిల్ అధినేత సత్తి గంగిరెడ్డి (దత్తుడు) పులిహోర పంపిణీ చేశారు. వెల్ల గ్రామస్తులు భక్తులకు భోజనాలు పంపిణీ చేశారు. పాతకోట గ్రామం యువత పాతకోట మెయిన్ రోడ్డు సెంటర్లో మహాశివరాత్రి కి వచ్చి భక్తులకు మజ్జిగ, పులిహోర పంపిణీ చేశారు అదే విధంగా కె గంగవరం సెంటర్లో కె గంగవరం యువత మహాశివరాత్రికి వచ్చే భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. కోటిపల్లి రేవులో పప్పుల శీను బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పులిహోర పంపిణీ చేశారు.

గూడెంకొత్తవీధిలో.....

మహాశివరాత్రి సందర్భంగా కీర్తిశేషులు జీకే వీధి మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు ముక్కలి కామేశ్వరరావు, పలాస కొండలరావు, పూజారి సంజీవ రావు, మత్స్యరాస లింగరాజు, వంటేద్దు అప్పారావు గార్ల జ్ఞాపకార్థం మాజీ మంత్రి శ్రీమతి మత్స్యరాస మణి కుమారి గారు పెద్ద అగ్రహారం, చిన్న అగ్రహారం ,జీకే వీధి నూతులు పలు గ్రామాల యువతకు వాలీబాల్ కిట్స్ పంపిణీ చేయడం జరిగినది.

అనకాపల్లిలో.....

గొలుగొండ మండలం లో శ్రీదారమల్లేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో దర్శనానికి విచ్చేశారు. భక్తులకు దార మల్లే శ్వర స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని భక్తులు కోరుకుంటున్నారు. శివరాత్రి సందర్భంగా భక్తులకు ఎటువంటి ఆ సౌకర్యాలు కలవకుండా ప్రత్యేకంగా నర్సీపట్నం డిఎస్పి ప్రవీణ్ కుమార్ , సీఐ రమణయ్య, ఎస్సై నారాయణరావు, ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉన్నారు. అలాగే భక్తులు ఆరోగ్య సమస్యలు వల్ల ఇబ్బంది పడకుండా ఉండేందుకు ముందస్తు చర్య లో భాగంగా గొలుగొండ పీ.హెచ్.సి డాక్టర్ శ్యామ్ కుమార్ వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. అలాగే క్యూలైన్లో ఉన్న భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కమిటీ వారు పర్యవేక్షిస్తున్నారు. అలాగే నర్సీపట్నం ఆర్టీసీ డిఎం మహాశివరాత్రి సందర్భంగా దారమటం వెళ్ళే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా 8 బస్సు లను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేటలో....

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జగ్గయ్యపేట పట్టణంలోను మండలంలోని ప్రఖ్యాత సైవక్షేత్రాలైన కోటిలింగాల హరిహర క్షేత్రం భవాని ముక్తేశ్వర స్వామి వారి ఆలయాల్లో అలానే మండ లంలోని పలు గ్రామాలలో శివాలయాల్లో ప్రత్యేక పూజ లను నిర్వహించారు. మండలంలోని ముక్త్యాల వద్దగల కృష్ణానది లో వేకువ జాము నుంచే భక్తులు నదిలో స్నానాలు ఆచరించి పెద్దలకు పిండప్రదాన కార్యక్రమా లను నిర్వహించుకున్నారు అనంతరం భవాని ముక్తేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఇలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నంది గామ ఎసిపి నాగేశ్వరరావు రెడ్డి ఆధ్వర్యంలో జగ్గయ్య పేట సిఐ అడప నాగ మురళి ఆధ్వర్యంలో జగ్గయ్యపేట చిల్లకల్లు వత్సవాయి పెనుగంచిప్రోలు ఎస్ఐలు సిబ్బంది ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లను నిర్వహించారు. ఆలయం వద్ద భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దేవా దాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లను నిర్వహించారు. అలానే ప్రఖ్యాత పుణ్యక్షేత్రం కోటిలింగాల హరిహర క్షేత్రంలో వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించా రు. పట్టణంలోని చంద్రమౌళీశ్వర స్వామి ఆలయం మఠం శివాలయం కాశీ విశ్వేశ్వర స్వామి వారి ఆలయం నాగలింగేశ్వర స్వామి వారి ఆలయం తదితర ఆల యాలలో బేకువజామునిచే భక్తులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక అభిషేకాలు పూజలను నిర్వహిం చారు. పట్టణంలోని ప్రధాన వీధుల్లో భక్తుల కోసం పలు స్వచ్ఛంద సంఘాల ఆధ్వర్యంలో అన్నప్రసాదాలను మంచినీళ్లను ఏర్పాటు చేశారు. ఆర్టీసీ వారు ప్రత్యేక బస్సులను ముక్త్యాల మేళ్లచెరువు కూడలి గ్రామాలకు ప్రత్యేక బస్సులు నడిపారు.

తిరుమలలో.....

తిరుమలలోని గోగర్భం సమీపంలో గల రుద్రుని రూపమైనక్షేత్రపాలకుడికి శనివారం నాడు వేడుకగా అభిషేకం జరిగింది. తిరుమల క్షేత్రానికి పాలకునిగా ఉన్న రుద్రునికి మహాశివరాత్రి సందర్భంగా ప్రతి ఏటా అభిషేకం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ సందర్భంగా శ్రీవారి ఆలయం నుండి ఆలయ మర్యాదలతో అధికారులు, అర్చకులు క్షేత్రపాలక శిల వద్దకు చేరుకున్నారు. పాలు, పెరుగు, చందనం, పన్నీరు, కొబ్బరినీళ్లు తదితర ద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేశారు. ఆ తర్వాత నైవేద్యం సమర్పించారు. భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ పేష్కార్ శ్రీహరి, ఇతర సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట నియోజకవర్గంలోని పలు శివాలయాలలో....

మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా జగ్గయ్య పేట నియోజకవర్గంలోని పలు శివాలయాలలో ప్రభుత్వ విప్ జగ్గయ్యపేట శాసనసభ్యులు సామినేని ఉదయభాను ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని స్వయంగా వడ్డించారు. జాతీయ రహదారిపై ఉన్న కోనగిరి మల్లికార్జున స్వామి (కొంగర మల్లయ్య గట్టు) వారి దేవస్థానంలో స్వామిని దర్శించి న సామినేని ఉదయభాను ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి వేద పండితులు ఆశీర్వచనాలను అందించి తీర్థప్రసాదాలను అంద జేశారు. ఈ సందర్భంగా జరిగిన అన్నదాన కార్యక్ర మంలో పాల్గొని స్వయంగా వడ్డించారు.

ఆలయాల్లో మార్మోగిన శివనామస్మరణ

- ఆలయాల్లో మంత్రి విశ్వరూప్ దంపతులు, కలెక్టర్ లు హిమాన్షు శుక్లా, కృతికా శుక్లా దంపతులు, ఎమ్మెల్యే సతీష్ దంపతులు ప్రత్యేక పూజలు

కాట్రేనికొన, ఫిబ్రవరి 18 మనం న్యూస్: మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం శైవ క్షేత్రాలు ఎక్కడ చూసినా శివనామస్మరణతో మార్మోగాయి. ఓం నమఃశివాయ హరహర మహాదేవ శంభో శంకర అంటూ భక్తులు భక్తి శ్రద్ధలతో ఆది దేవుడిని పూజించారు కాట్రేనికోన, నడవపల్లి, మగసాని తిప్ప, పల్లంకుర్రు మొల్లేటి మొగలలో ఆలయంలు భక్తులతో మారు మోగాయి. ప్రసిద్ధి గాంచి న దక్షిణ కాశీగా పేరుపొందిన కుండలేశ్వరం క్షేత్రంలో తెల్లవారు జాము నుండే విశేష సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలి వచ్చి వృద్ధ గౌతమీ నదిలో స్నానం చేసి అనంతరం ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహిం చారు. స్వామి వారికి అర్చకులు కాళ్ళకూరి కామేశ్వరరావు ఆధ్వ ర్యంలో పంచామృతాలతో అభిషేకాలు, రుద్రాభిషేకాలు, పూజలు నిర్వహించారు. వేలాది సంఖ్యలో భక్తులు తరలిరావడంతో దేవస్థానం వారు ఏర్పాటు చేసిన ప్రత్యేక క్యూలైన్లు ద్వారా స్వామి వారిని దర్శించుకున్నారు. మంత్రి పినిపే విశ్వరూప్, మీనాక్షి దంపతులు, జడ్పీటీసీ నేల కిషోర్ దంపతులు, జనసేన నాయకులు పితాని బాలకృష్ణ. ఆర్డీవో బి వసంత రాయుడు తాసిల్దార్ మృత్యుంజయరావు, ఎంపీడీఓ కే కామేశ్వరరావు దంపతులు ఎలక్ట్రికల్ ఏ ఈ బి నాగేశ్వరరావు దంపతులు స్వామి వారిని దర్శించుకున్నారు మగసాని తిప్ప గ్రామంలో మహా శివరాత్రిని పురస్కరించుకొని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, కాకినాడ జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా దంపతులు, ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ కుమార్ దంపతులు మగసాని తిప్ప గ్రామం లోని కాలభైరవ స్వామి ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం పూజారి స్వామి వారి విశిష్టతను కలెక్టర్ దంపతులకు వివరించారు. ఆలయ ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో భక్తులకు ఏవిధమైన అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేశారు. తహసీల్దార్ బి మృత్యంజయరావు, సర్పంచ్ గోకరకొండ వివి గౌరీ సుబ్బలక్ష్మి, ఆధ్వర్యం లో సెక్రటరీ సాగర్ పర్యవేక్షణలో పుష్కరాలు రేవు వద్ద, ఆలయం వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు రెవిన్యూ సిబ్బంది,సచివాలయం సిబ్బంది, పోలీస్ సిబ్బంది, హెల్త్ సిబ్బంది తదితరులు సేవలు సేవలు అందించారు. మగ సాని తిప్ప గ్రామంలో భారీ అన్న సమారాధన నిర్వహిం చారు. కుండలే శ్వరంలో పులిహోర భక్తులు కు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మల్లాడి ఏడుకొండలు,మాజీ సర్పంచ్ ఇసుకపట్ల శ్రీనిబాబు, వ్యవసాయ సలహా మండలి సభ్యుడు నడింపల్లి సూరిబాబు, రైతు భరోసా కేంద్రాలు చైర్మన్ నాతి సత్యనారాయణ, సర్పంచ్ ల సమైక్య అధ్యక్షుడు గంటి వెంకట సుధాకర్, కాట్రేనికోన ఎస్ ఐ శ్రీనివాస్, గ్రామ పెద్దలు చిన్ని, పాల్గొన్నారు.

అతి తక్కువ ధరలో టెక్నో పాప్ 7 ప్రో

గాంధీనగర్, ఫిబ్రవరి 18, మనం న్యూస్: పూర్తి సరికొత్త టెక్నో పాప్ 7 ప్రో ధర 4జీబీ, 64ఈబీ వేరియంట్కు రూ. 6799ల ప్రవేశ ధర స్మార్ట్ఫోన్ మార్కెట్లో సంచలనాలను సృష్టిస్తుందని టెక్నో నమ్ముతోంది. ఫ్యూజన్ మెమరీతో, 6జీబీ కలిగిన మరో వేరియంట్ రూ. 7299 ధరతో అందుబాయిలోకి వస్తోంది. టెక్నో యొక్క పాప్ సిరీస్లో నూతన ప్రవేశంగా వస్తోన్న ఈ స్మార్ట్ఫోన్ 10వాట్ టైప్ సీ చార్జర్, 5000ఎంఏహెచ్ బ్యాటరీతో వస్తుంది. ఇది 29 రోజుల స్టాండ్బై టైమ్, 156 గంటల మ్యూజిక్ ప్లేబ్యాక్ సమయాన్ని సౌకర్యవంతమైన అనుభవాల కోసం అందిస్తుంది. ఇది అత్యాధునిక 12 మెగా పిక్సెల్ ఏఐ ఆధారిత డ్యూయల్ రియర్ కెమెరా సెటప్పు అత్యున్నత ఫోటోగ్రఫీ అనుభవాల కోసం అందిస్తుంది. ఈ స్మార్ట్ఫోన్లో పరిశ్రమలో అత్యున్నత 6జీబీ ర్యామ్, మెమరీ ఫ్యూజన్ టెక్నాలజీతో కలిగి ఉండటంతో పాటుగా 64 జీబీ రోమ్తో అత్యున్నత నిల్వ సామర్థ్యమూ అందిస్తుంది.

చంద్రబాబు పర్యటన అడ్డుకోవడం ప్రజాస్వామ్యాన్ని కాలరాయటమే

- తెలుగుదేశం జాతీయ కోశాధికారి శ్రీరామ రాజగోపాల్

జగ్గయ్యపేట, ఫిబ్రవరి 18, మనం న్యూస్: అనపర్తి నియోజకవర్గంలో ఇదేమి కర్మ రాష్ట్రాన్ని కార్యక్రమాల్లో పాల్గొనటానికి వెళ్లిన మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ని అనుమతులు లేవంటూ ఆపటం డెత్ ఆఫ్ డెమోక్రసీ అని మాజీ శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి శ్రీరామ్ రాజగోపాల్ అన్నారు. చంద్రబాబు పర్యటనను అడ్డుకోవడాన్ని నిరసిస్తూ తన నివాసంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటం వద్ద తెలుగుదేశం నేతలతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాజగోపాల్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం అమలు కాకుండా రాజారెడ్డి రాజ్యాంగం అమలు చేస్తున్నారని అన్నారు. రాజ్యాంగం కల్పించినటువంటి స్వేచ్ఛ స్వాతంత్రపు హక్కులను జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం హరించి వేస్తోందని ఆరోపించారు. వనపర్తి లో జరిగే కార్యక్రమాలకు అనుమతులు ఇవ్వాలని లేదా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసనల కార్యక్రమాలు చేపడ తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి మైనేని రాధా కృష్ణ కౌన్సిల్ సభ్యులు సామినేని మనోహర్ నకరికంటి వెంకట్ కంచేటి గీతారాణి ఎంపీటీసీ చావా నాగేశ్వరరావు నేతలు మల్లెబోయిన జ్వాలా గాలం శీను దేవన బోయిన బాల గద్దె రాజ్యలక్ష్మి నాయని రజిని సర్వేపల్లి శ్రీను ఆరేపల్లి సత్యనారాయణ ఇక్బాల్ తదితర నేతలు పాల్గొన్నారు.

స్వామివారిని దర్శించుకున్న భక్తులు

మామిడికుదురు, ఫిబ్రవరి 18, మనం న్యూస్ : అప్పనపల్లి, శ్రీ బాల బాలాజీ స్వామి వారి దేవస్థానం నందు శనివారం లడ్డు ప్రసాదం విక్రయం, దర్శనము టిక్కెట్లు విక్రయం ద్వారా రూ.1,29,865/-లు నిత్య అన్నదాన ట్రస్ట్ నకు రూ.58,456/-లు. వెరశి మొత్తం రూ.1,88,321/-లు ఆదాయం వచ్చింది. శ్రీ స్వామి వారిని 3,569మంది దర్శించుకుని 2,984మంది అన్నప్రసాదం స్వీకరించారని దేవస్థానం కార్యనిర్వహణాధికారి, ఆలయ చైర్మన్ చిట్టూరి రామకృష్ణ, ధర్మ కర్తల మండలి సభ్యులు భక్తులకు కావలసిన ఏర్పాట్లు పర్యవేక్షించారని ఆలయ కార్యనిర్వహ ణాధికారి ఎంకేటీఎన్వర ప్రసాద్ తెలియచేసారు.

ఐటీసీ లిమిటెడ్‌కు చెందిన ఆశీర్వాద్ ఇన్స్టంట్ మీల్స్ అల్పాహారం కేటగిరిలో తమ తాజా ఉత్పత్తిగా ప్రవేశపెడుతోంది

- ఇన్స్టంట్ సాంబార్

గాంధీనగర్, ఫిబ్రవరి 18, మనం న్యూస్: రెడీ-టు-ఈట్ కేటగిరీలో అత్యంత ఆదరణ పొందిన ఉత్పత్తుల్లో ఒకటైన ఐటీసీ లిమిటెడ్.'కు చెందిన ఆశీర్వాద్ ఇన్స్టంట్ మీల్స్ ఇన్స్టంట్ సాంబార్ ను అందుబాటులో కి తీసుకువచ్చిందని ఐటీసీ లిమిటెడ్. ఎస్సీయూ చీఫ్ ఎగ్జిక్యూటివ్, గణేష్ సుందరరామన్ చెప్పారు.దీనిని ఎంతో సులువుగా, వేగంగా సిద్ధం చేసేయొచ్చు.

కాస్తంత వేడి నీళ్లు కలిపితే చాలు సాంబారు తయారు అవుతుందన్నారు. ఈ ఉత్పత్తి ఎంతో రుచికరమైనది. వెంటనే తయారు చేయొచ్చున న్నారు. నిరంతరం బిజీగా ఉండే మిలీనియల్ తరం నేటి విద్యార్థులంతా ఓవైపు వంట సులభంగా పూర్తి కావాలని మరోవైపు ఇంటి తరహా భోజనం కావాలని తహతహలాడుతుంటారు. వారందరికీ ఇదెంతో అనువైనదని, 30 గ్రా. ప్యాక్ రూ. 25కే లభిస్తుందని, ఒక ప్యాక్ 12 నెలల కాల పరిమితిలో 2సార్లు వినియోగించుకునే అవకాశం ఉంటుందని చెప్పారు.

డ్రోన్ స్ప్రే సేవలను పరిచయం చేస్తోన్న ఎఫ్ఎంసీ

గాంధీనగర్, ఫిబ్రవరి 18, మనం న్యూస్: భారతీయ రైతుల కోసం ఎఫ్ఎంసీ కార్పొరేషన్ డ్రోన్ స్ప్రే సేవలను విడుదల చేసిందని ప్రకటించింది. డైరెక్టర్ జెనరల్ ఆఫ్ సివిల్ యేవియేషన్, భారతదేశంలో వాయు రవణా సేవల రెగ్యూలేషన్ ఒరకు బాధ్యత ఉన్న ప్రభుత్వ శాఖ ద్వారా ఆమోదించబడి, కూలీల అవసరాన్ని తగ్గిస్తుండగా పంట ఉత్పాదకతను మెరుగుపరుస్తుందని డ్రోన్ సేవ నుండి ఆశించబడుతోంది. ఎఫ్ఎంసీ యొక్క డ్రోన్ స్ప్రే సేవను భారతదేశ రైతు యాప్ ద్వారా ప్రాప్తి చేసుకోవచ్చు. ఇది ఏడు ప్రాంతీయ భారతీయ భాషలకు మద

ఐడిపీఎస్ ప్రొద్దుటూరులో ఘనంగా మహాశివరాత్రి ఉత్సవాలు

కడప, ఫిబ్రవరి 18, మనం న్యూస్ : ప్రొద్దుటూరు పట్టణం లోని ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లో మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారులు ప్రదర్శించిన పరమశివుని నృత్యాలు, పార్వతి పరమేశ్వరుల వేషధారణ అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. శివరాత్రి పండుగను ఎందుకు జరుపుకోవాలి అందుకు గల కారణాలేమిటి అనే విషయాలపై విద్యార్థులకు చక్కని అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల చైర్మన్ డాక్టర్ బి జయచంద్ర రెడ్డి మాట్లాడుతూ సృష్టికి ఆది దంపతులైన పార్వతి పరమేశ్వరుల అన్యోన్యత వారి మధ్య ఉన్నటువంటి అవగాహన ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని పార్వతీ పరమేశ్వర తత్వం అద్వైతానికి ప్రతీక అని,ప్రతి ఒక్కరి మధ్య అవగాహన ఉంటే ఏ పనినైనా విజయవంతంగా చేసుకోగలుగుతామని అన్నారు,. పాఠశాల డైరెక్టర్ శ్రీ వి. లోహిత్ రెడ్డి మాట్లాడుతూ శివరాత్రి రోజు చేసే జాగరణ, ఉపవాసం మనిషి ఆరోగ్యానికి చాలా మంచిదని సైన్స్ పరంగా కూడా ఇది నిరూపితమైందని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి రాధా ఎం కె నాయర్, ఉపాధ్యాయ ఉపాధ్యాయినీ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సర్వాంతర్యామి పరమశివుడు

రాయచోటి, ఫిబ్రవరి 18, మనం న్యూస్: పరమశివుడు సర్వాంతర్యామి అని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. రామాపురం మండలం హసనాపురంలోని మూల స్థానేశ్వర స్వామి ఆలయంలో జరిగిన మహాశివరాత్రి ఉత్సవాలలోనూ, కళ్యాణోత్సవంలో శ్రీకాంత్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు గావించారు. ఆలయానికి విచ్చేసిన శ్రీకాంత్ రెడ్డి కి కార్యక్రమ నిర్వాహకులు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికి ఆయన చేత పూజా కార్యక్రమాలు నిర్వహింపచేశారు. ఆలయ పూజారులు తీర్థ ప్రసాదాలు అందచేసి దుస్సాలువతో శ్రీకాంత్ రెడ్డి ని సన్మానించి ఆశీర్వదించారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ బహుళ చతుర్దశి నాడు శివుడు లింగోద్భవుడైన శుభ సమయమే మహాశివరాత్రి పర్వదినమన్నారు.శివనామ స్మరణం సకల పాపహరణమన్నారు. పంచాక్షరి పఠనం శ్రేయోదాయకమన్నారు. శివ పార్వతుల కళ్యాణం లోకానికి శుభాలు అందించడంతో పాటు చక్కని ఆదర్శాన్ని చాటుతుందన్నారు. శివుడు అర్ధనారీశ్వరుడని,ఆదర్శ దాంపత్యానికి నిదర్శనమన్నారు. మహాశివరాత్రి నాడు పాటించే జాగరణ నిరంతర చైతన్యానికి సంకేతమన్నారు.శివ పార్వతుల కృపవల్ల ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని శ్రీకాంత్ రెడ్డి ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి నాయకులు పప్పిరెడ్డి మహేశ్వర రెడ్డి, చలమారెడ్డి నాగేంద్ర రెడ్డి, సర్పంచ్ అంజనేయులు, గూటాల చంద్ర, వైఎస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ నేత పొట్రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, చీకటి చంద్ర,చిన్న సిద్దయ్య, మాజీ కో ఆప్షన్ హాజీమ్, పప్పిరెడ్డి రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శివపార్వతుల కళ్యాణంలో మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు

రాయచోటి, ఫిబ్రవరి 18, మనం న్యూస్: రాయచోటి పట్టణం పాత రాయచోటి శ్రీదాక్షాయణి సమేత శ్రీఅగస్తేశ్వర స్వామి దేవాలయంలో ఈరోజు మహాశివరాత్రి సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు రాయచోటి తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీసుగవాసి ప్రసాద్ బాబు గారు,ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికి స్వామివారికి ప్రసాద్ బాబు చేత ప్రత్యేక పూజలు జరిపించారు,తరువాత శివపార్వతుల కళ్యాణంలో పూజలు చేసి అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు,ప్రసాద్ బాబుకి ఘాజ మాల వేసి శాలువ తో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు, ఆలయ కమిటీ సభ్యులు విశ్రాంత ఉపాధ్యాయులు భక్తాసార్,మట్టే సుబ్బయ్య,,మంజుస్వామి, మండ్ల నరేష్, మండ్ల మహేష్,రూపేష్,దుర్గ ప్రసాద్, సుదర్శన్, సాయి తేజ,చీఖీ శివ, మన్నేరు రామాంజనేయులు,బడిశెట్టి రవి,ఖ ప్రసాద్,కోటి తదితరులు పాల్గొన్నారు.

శివాలయాలకు పోటెత్తిన భక్తులు

వేలేరుపాడు ఫిబ్రవరి18(మనం న్యూస్) : మండలంలోని శివకాశీపురం, కట్కూరులో గల శివాలయాల్లో మహాశివరాత్రి సందర్భంగా శనివారం భక్తులు పోటెత్తారు. మండలంలోని వివిధ ప్రాంతాల భక్తులతో పాటు పక్క రాష్ట్రం తెలంగాణ నుండి కూడా ఆలయాలకు భక్తులు చేరుకుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాలకు వచ్చిన భక్తులకు ఇబ్బందులు కలగకుండా పలు వసతులను అధికారులు ఏర్పాటు చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా వివిధ శాఖల అధికారులు అక్కడే ఉండి భక్తులకు సూచనలు చేశారు.

రామాలయంలో శివరాత్రి ఉత్సవాలు

తాళ్లపూడి, 18 ఫిబ్రవరి (మనం న్యూస్) : శివరాత్రి సందర్భంగా శివ కేశవ ఆరాధన తాళ్లపూడి మండలం వేగేశ్వర పురం గ్రామం పెట్టావారి వీధి రామాలయంలో మహా శివరాత్రి వేడుకలను విన్నూత్న రీతిలో నిర్వహించారు .టిటిడి హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉపన్యాసకులు పరస రాధాకృష్ణ ఆధ్వర్యంలో మహిళా భక్తులు శివకేశవ పూజను నిర్వహించారు. మట్టితో తయారు చేసిన ద్వాదశజ్యోతిర్లింగాలకు, స్ఫటిక రజిత లింగాలకు అభిషేకాలు సీతారాములకు పుష్పార్చన చేయించారు. శని త్రయోదశి తో కూడిన శివరాత్రి తో పాటు విష్ణు ప్రీతికర శ్రవణా నక్షత్రం రావడం వల్ల రామాలయంలో శివరాత్రి వేడుకలు నిర్వహించినట్టు పరస రాధాకృష్ణ పేర్కొన్నారు.

బీజేపీ హయాంలో ప్రభుత్వ రంగ సంస్థలు నిర్వీర్యం

కుక్కునూరు, ఫిబ్రవరి 18 (మనం న్యూస్) : కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ, ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేయడంతో పాటు ఒక్కొక్కటిగా ప్రైవేటు పరం చేస్తూ అదానీ,అంబానీ వంటి కార్పోరేట్ శక్తులకు అప్పనంగా అప్పగిస్తున్నదని సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య విమర్శించారు. సిపిఐ కుక్కునూరు మండల కార్యవర్గ సమావేశం సిపిఐ నాయకులు మడిపల్లి రమణయ్య అధ్యక్షతన కుక్కునూరులోని అయితా శంకరయ్య భవన్ లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ విధానాలతో భారతదేశం తిరోగమంలో ఉందని ఆరోపించారు. దేశ ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా తయారైందని ఈ స్థితిలో ప్రజలను ఏ మార్చేందుకు మతాన్ని ఎజెండాలోకి తీసుకువచ్చారని ఆయన అన్నారు. మతం మాటున విధ్వంసం సృష్టిస్తున్నారని , దేశ ప్రజలను మతం పేరుతో చీల్చి లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు. దేశ సంపదను కొందరు సంపన్నులు కట్టబెట్టేందుకు మోడీ పరిపాలన సాగిస్తున్నారే, తప్ప దేశ ప్రజల కోసం కాదన్న వాస్తవం ప్రజలు గుర్తించే రోజు తొందరలోనే ఉందని ఆయన అన్నారు. మోడీ విధానాలను వ్యతిరేకించే వ్యక్తులను, సంస్థలను, ప్రతిపక్ష పార్టీలపై దాడులు చేయటం పరిపాటి అయిందని, ఇప్పుడు కొత్తగా మీడియాపై కూడా దాడులు చేయడం ప్రారంభించిందన్నారు. అందులో భాగంగానే ఇంటర్నేషనల్ మీడియా సంస్థ అయిన బీబీసీ కార్యాలయంపై ఐటి దాడులు వెనక మోడీ హస్తం ఉందని ఆయన ఆరోపించారు. ప్రజల సమస్యలను ప్రభుత్వ అవినీతిని బయటికి తెస్తున్న పత్రికలపై మీడియాపై పాలక ప్రభుత్వాలు కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నదని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో పత్రికల స్వేచ్ఛ హరిస్తున్న పాలకులపై ప్రజాస్వామ్యవాదులు ఐక్యంగా పోరాటం చేయాలని ఆయన అన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నేనేమి తక్కువ కాదన్నట్లు ప్రతిపక్షాల గొంతు నొక్కటంలో అగ్రభాగాన ఉంటుందని ఆయన అన్నారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక చర్యలకు ప్రతిపక్షాలు నిరసనలు తెలిపే ప్రాథమిక హక్కులు కూడా కాలరాస్తుందని ఆయన అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పోలవరం నిర్వాసితులు త్యాగదనులంటూ ఊకదంపుడు ఉపన్యాసాలు దంచి కొట్టి చివరికి నిర్వాసితులను నట్టేట ముంచారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అశాస్త్రీయ సర్వేల వల్ల మెరక ప్రాంతాలు ముంపులో, పల్లపు ప్రాంతాలు ముంపులో లేనట్లుగా సర్వే నివేదికలు చెబుతున్నాయని ఆయన అన్నారు. ఆ సర్వే ప్రకారమే ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ భూముల పరిహారం చెల్లించడం జరుగుతుందని అధికారులు వివరిస్తున్నారని , దీంతో నిర్వాసితులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన అన్నారు.

మండలం యాని ట్గా భూసేకరణ, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని మొదటి నుండి సీపీఐ డిమాండ్ చేస్తుందని, సిపిఐ డిమాండ్‌ను ప్రభుత్వాలు, అధికారు లు పెడచెవిన పెట్టటం వలన ఇప్పుడు నిర్వాసితులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా నిర్వాసితులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇంటి పరిహారం విలువల్లో భారీ స్థాయిలో హెచ్చుతగ్గులు ఉన్నాయని నిర్వాసితులు గగ్గోలు పెడుతున్నారని, నిర్వాసితుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, లేనిఎడల మరోసారి సీపీఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, అందుకు పార్టీ కార్యకర్తలతో పాటు నిర్వాసితులు కూడా ముందు బాగాన ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. మండలంలో కమ్యూనిస్టు పార్టీ సంస్థాగత నిర్మాణం పై దృష్టి సారించాలని కృష్ణ చైతన్య పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గ్రామ మండల స్థాయిలో పటిష్టమైన పునాదులు ఉంటేనే, ప్రజల పక్షాన నిలిచి ప్రజా ఆందోళన చేపట్టి ప్రజాసమస్యల పరిష్కారం కోసం పని చేయవచ్చునన్నారు. సిపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ కార్యదర్శి బండి వెంకటేశ్వరావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ రంగ సంస్థల నిర్వీర్యం చేయటం వల్ల భవిష్యత్తులో ప్రభుత్వ రంగ సంస్థ కార్మి కులు రోడ్డున పడే ప్రమాదం ఉందని, దీన్ని ప్రతిఘ టించేందుకు కార్మికులు, ప్రజలు ఐక్యంగా ముందుకు సాగి పోరాటాల్లో నిలవాలని ఆయన అన్నారు. అదేవిధంగా మండలంలో ఏఐటీయూసీ, మహిళా సమా ఖ్య, ఇతర ప్రజా సంఘాల మండల మహాసభలు నిర్వ హించి ఆయా ప్రజా సంఘాల ద్వారా వచ్చే సమస్యల పరిష్కారం కొరకు ప్రతి ఒక్కరు పాటుపడాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మైసాక్షి వెంకటాచారి, సీపీఐ జిల్లా సమితి సభ్యులు అయితా సురేష్, కొన్నె లక్ష్మయ్య,వరకా శ్యామల, మడిపల్లి రమణయ్య, వరసా పాపారావు, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

ఖబడ్దార్ నారా లోకేష్

రేణిగుంట ఫిబ్రవరి 18, మనం న్యూస్ ప్రతినిధి: శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి నియోజకవర్గం ప్రజల ఆర్యాద్దుడని అలాంటి వ్యక్తిపై అసత్యపు ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని వైయస్సార్సీపి పట్టణ ప్రధాన కార్యదర్శి జగన్ నారా లోకేష్‌పై ధ్వజమెత్తారు శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు యువగళం పేరిట టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేస్తున్న పాదయాత్రలో ఎమ్మెల్యే తనయురాలు రేణిగుంట మండల ఇంచార్జ్ పవిత్ర రెడ్డిపై విమర్శించడం చాలా బాధాకరణమని! ప్రజలందరూ దైవంగా కొలిచే మహానుభావుడు పేద ప్రజల గుండెల్లో తనకంటూ ఒక గొప్ప స్థానాన్ని ఏర్పరచుకున్న మహోన్నత నేత మ ఎమ్మెల్యే మధుదన్ రెడ్డి అని కొనియాడారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఎన్నో వేల ఉద్యోగాలు ఇచ్చిన మహానీయుడు! వెంకటాపురం గ్రామంలో 30 ఎకరాలు ప్రభుత్వ స్థలం అమ్ముకొని 100 కో ట్లు సంపాదించారని అసత్య పు ఆరోపణలు చేయడం నీ దుర్మార్గపు బుద్ధికి నిదర్శనం! వెంకటాపురం కు చెందిన ప్రముఖ న్యాయవాది రైతు మునిరెడ్డి వాళ్ల పూర్వీకుల సొత్తు 30 ఎకరాలని వాళ్లు అమ్ముకుంటే నీకు వచ్చిన బాధేమిటి ! మదన్న తనయురాలు పవిత్ర రెడ్డి ప్రజల శ్రేయస్సు కోరే ప్రజల మనసులని నిత్యం ప్రజా సంక్షేమం కోసం పాటు పడుతుంటారని అటువంటి గొప్ప నాయకులపై విమర్శలు చేయడం నీ నీచ బుద్ధికి నిదర్శనం ! శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రజల గురించి తన చదువునే త్యాగం చేసిన త్యాగశీలి మా పవిత్ర రెడ్డి! మరోసారి మాట్లాడితే రేణిగుంటలో అడుగుపెట్టనివ్వము కరోనా సమయంలో ఎక్కడికి వెళ్లారు లోకేష్ ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బిక్కు బిక్కుమంటూ గడప దాటి బయటికి రాని నీచపు వ్యక్తి కరోనా సమయంలో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా గడప గడపకు వెళ్లి ప్రజలకు మేమున్నా మంటూ ధైర్యం చెప్పిన మహో న్నత వ్యక్తి మదన్న పవిత్రరెడ్డి! పవిత్రమ్మ ఆదేశిస్తే రేణిగుంట మండలంలో అడుగు పెట్టగలవా అని హెచ్చరించారు. నారా లోకేష్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని మరోసారి ఇలా మాట్లాడితే వైకాపా సైనికులు ఏంటో చూస్తారని మా సహనాన్ని పరీక్షించవద్దని ఇదే మా సవాల్ విసురుతున్నామని తెలియజేశారు.

భక్తుల మనోరథాన్ని అధిరోహించిన దేవదేవుడు

చంద్రగిరి, ఫిబ్రవరి 18, మనం న్యూస్: శ్రీనివాసమంగాపురంలో శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో 8వ రోజైన శనివారం ఉదయం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారు రథాన్ని అధిరోహించి భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం 7.10 నుండి 8.30 గంటల వరకు ఉభయదేవేరులతో కూడి శ్రీవారు రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి రథాన్ని లాగారు. భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఉత్సవం కోలాహలంగా జరిగింది. భక్తులు కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు.బ్రహ్మోత్సవాలలో ఎనిమిదో రోజు ఉదయం రథోత్సవం జరుగుతుంది. శరీరం – రథం, ఆత్మ– రథికుడు, బుద్ధి – సారథి, మనస్సు – పగ్గాలు, ఇంద్రియాలు – గుర్రాలు. ఇంద్రియ విషయాలు రథం నడిచే త్రోవలు. రథం రథికుణ్ణి చూడమంటుంది. రథికుడు పగ్గాల సాయంతో గుర్రాలను అదిలిస్తూ, దారుల వెంబడి పరుగులు తీయించినట్లే ఇంద్రియాలతో, మనస్సుతో కూడిన ఆత్మవిషయాల్ని అనుభవిస్తూ ఉంటుంది. రథోత్సవం ఒక ఉత్సవం మాత్రమే కాదు. భక్తుల హృదయక్షేత్రాలలో తాత్త్వికబీజాలు విత్తే ఒక యజ్ఞం. సింగారించిన స్వామివారి రథాన్ని దర్శించిన వారికి జన్మాదిదుఃఖాలు నశించి, మోక్షం లభిస్తుంది. రథస్తుడైన మాధవుడిని దర్శిస్తే పునర్జన్మ ఉండదన్నారు పెద్దలు. అనంతరం సాయంత్రం 5 నుండి 6 గంటల వరకు ఊంజల్ సేవ వైభవంగా జరగనుంది. రాత్రి 7 నుండి 8 గంటల వరకు అశ్వ వాహనంపై స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు.అశ్వవాహనంపై కల్కి అవతారంలో శ్రీ కల్యాణ శ్రీనివాసుడు రాత్రి 7 నుండి 8 గంటల నడుమ శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామికల్కి అలంకారంలో అశ్వవాహనంపై విహరించి భక్తులను అనుగ్రహించారు. ఉపనిషత్తులు ఇంద్రియాలను గుర్రాలుగా వర్ణిస్తున్నాయి. అందువల్ల అశ్వాన్ని అధిరోహించిన పరమాత్మ ఇంద్రియనియామకుడు.

పరమాత్మను అశ్వ స్వరూపంగా కృష్ణయజుర్వేదం తెలియజేసింది. స్వామి అశ్వవాహనాదిరూఢుడై కల్కి స్వరూపాన్ని ప్రకటిస్తూ కలిదోషాలకు దూరంగా ఉండాలని, తన సంకీర్తనలు చేసి తరించాలని ప్రబోధిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈఓ గురుమూర్తి, కంకణ బట్టర్, బాలాజీ రంగాచార్యులు, సూపరింటెండెంట్ చెంగల్రాయులు, టెంపుల్ అధికారి కిరణ్ కుమార్ రెడ్డి, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

శివాలయాలకు పోటెత్తిన భక్తజనం

కుక్కునూరు, ఫిబ్రవరి 18 (మనం న్యూస్) : మహాశివరాత్రి పర్వదినాన కుక్కునూరు మండలం లోని పలు శివాలయాలు శనివారం తెల్లవారు జాము నుంచి భక్తులతో కిటకిటలాడాయి. కౌండిన్యముక్తి గ్రామంలో స్వయంభుగా వేంచేసి ఉన్న శ్రీ కౌండిన్య ముక్తేశ్వర స్వామి ఆలయం వద్ద ఉదయం నుంచి భక్తులు పోటెత్తారు.అదే విధంగా పెద్దరావిగూడెం గ్రామంలోని కేదారేశ్వర ఆలయంలో, కుక్కునూరులోని కుక్కుటేశ్వరాలయంలో భక్తులు తెల్లవారుజాము నుండే పోటేత్తారు శని త్రయోదశితో కూడిన మహాశివరాత్రి 144 సంవత్సరాల కొకసారి వస్తుందని పండితులు చెబుతున్నారు. దీంతో భక్తులు ఈ రోజున పరమాత్మ శివునికి అభిషేకం, బిల్వార్చన, తైలాభిషేకాలు నిర్వహించారు. భక్తులు శివనామ స్తోత్రాలు పఠించుతూ ఎంతో భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శని త్రయోదశి కూడిన మహాశివరాత్రి రోజున చేసే దానధర్మాలకు వ్రతాలకు జాగారాలకు ఉపవాస దీక్షలకు ఎంతో ఫలితం ఉంటుందని భక్తుల భావన. అదేవిధంగా గతించిన పితృదేవతల పేరుతో పిండ ప్రధానాలు చేయడం, పండితులకు స్వయంపాక దానాలు ఇవ్వడం స్పష్టంగా కనిపించింది. దీనివలన గతించిన పితృదేవతలకు మరింత ఆత్మ శాంతి కలుగుతుందని భక్తుల భావన.

ఆయా శివాలయాల్లో పూజారులు ఎంత ప్రాముఖ్యమైన మహాశివరాత్రి నాడు ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావాలతో వ్యవహరించాలనీ, తద్వారా విశేష ఫలితాలు ఉంటాయని వివరించారు. మండలం లోని శివాలయాలన్ని గోదావరి పరివాహ ప్రాంతం కావడంతో భక్తులు నదీ స్నానాలు చేయడం జరుగుతుందని భావించిన ఆలయ కమిటీలు, పోలీసులు ఎటువంటి అసౌకర్యాలు జరగకుండా గోదావరి నదిలో స్నాన ఘట్టాలకు బారికేడ్లను ఏర్పాటు చేశారు.

ఘనంగా కోటి దీపారాధన మహోత్సవం

కె గంగవరం, మనం న్యూస్ : కె మండలం కోటిపల్లి శ్రీ ఛాయా సోమేశ్వర స్వామి ఆలయం వద్ద మహాశివరాత్రి సందర్భంగా స్వామివారి ఆలయం మండపంపై సాయంత్రం 7 గంటల నుండి కోటి దీపారాధన మహోత్సవం ఘనంగా జరిగింది ఈ కోటి దీపరాదన మహోత్సవానికి ముఖ్య అతిథులుగా మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ హాజరై కోటి దీపారాధన మహోత్సవంలో పాల్గొన్నారు. మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ ,మంత్రి తనయుడు గౌరి శంకర్ దంపతులు, పప్పుల శ్రీనిబాబు, ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం , మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ మొదటి దీపం వెలిగించారు. అనంతరం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కోటి దీపాలను వెలిగించారు అదేవిధంగా భక్తులు కోటి దీపాల దర్శించుకుంటే కోటి ఫలితాలు లభిస్తాయని భక్తుల నమ్మకం అందుకే చుట్టుపక్కల గ్రామాలనుంచి ఈ కోటి దీపాలను దర్శించుకోవడానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కోటి దీపాలను దర్శించుకుంటారు.ఆలయ ఈవో రామలింగేశ్వరరావు , సి.ఐ దుర్గారావు , సర్పంచ్ పెమ్మాడి బేబీ సత్తిబాబు, దేవదాయ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పొన్నాడ

కాట్రేనికోన, ఫిబ్రవరి 18 మనం న్యూస్ : మండల పరిధిలోని చిర్రాయానం గ్రామంలో అత్యాచారానికి గురైన బాధితురాలు వారి కుటుంబ సభ్యులను స్థానిక శాసనసభ్యులు పొన్నాడ వెంకట సతీష్ కుమార్ శనివారం సాయంత్రం పరామర్శించారు నిందితులపై చట్టపకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు కుటుంబాన్ని ప్రభుత్వం పరంగా ఆదుకోవడం జరుగుతుందని 5 లక్షలు రూపాయలు ఎక్స్గ్రేసీయా అందించడం జరుగుతుందని తెలియజేశారు. కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామన్నారు.మండల వైసీపీ కన్వీనర్ నల్లా నర్సింహమూర్తి నడింపల్లి సూరిబాబు, కాట్రేనికోన సర్పంచ్ గంటి వెంకట సుధాకర్, వైసీపీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కుండలేశ్వరం క్షేత్రంలో ఆర్‌టిసి అధికారులు

కాట్రేనికోన, ఫిబ్రవరి 18 మనం న్యూస్ : మహాశివరాత్రి పర్వదినాన్ని పుష్కరించుకొని దక్షిణ కాశీగా పేరు పొందిన కుండలేశ్వరం ఆలయానికి భక్తుల సౌకర్యార్థం శనివారం అమలాపురం నుండి కుండలే స్వామి గ్రామానికి ఏపీఎస్ఆర్టీసీ అమలాపురం డిపో నుండి ప్రత్యేక బస్సు సర్వీసు లను నడిపారు రీజనల్ మేనేజర్ ఆర్ విఎస్ నాగేశ్వరరావు, అమలాపురం డిపో మేనేజర్ సిహెచ్ఎస్ ఎన్ మూర్తి బస్సు సర్వీసు పర్యవేక్షణ కుండ లేశ్వరం ఆలయం వద్ద పరిశీలించారు అనంతరం ఆలయం నందు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో వరాహల బాబు,అమలాపురం డిపో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పాతకోటలో మహాశివరాత్రి ఉత్సవం

కె గంగవరం, మనం న్యూస్ : కె గంగవరం మండలం పాతకోట గ్రామంలో శ్రీ లోపాముద్రబా సమేత అగస్త్యేశ్వరస్వామి ఆలయం లో మహాశివరాత్రి ఉత్సవం ఘనంగా జరిగింది. అదేవిధంగా శనివారం మహాశివరాత్రి సందర్భంగా శ్రీ లోపాముద్రబా సమేత అగస్త్యేశ్వర స్వామి ఆలయం వద్ద తృతీయ సప్తహ మహోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా శ్రీ లోపముద్రబా సమేత అగస్త్యేశ్వరస్వామి ఆలయం వద్ద సాయంత్రం 7 గంటల నుండి దీపారాధన మహోత్సవము నిర్వహించారు. ఆలయ అర్చకులు ప్రమిదలతో జ్యోతిర్లింగార్చన కార్యక్రమం నిర్వహించారు అదే విధంగా ఆలయం చుట్టూ దీపాలు పెట్టారు ఈ కార్యక్రమంలో గ్రామంలోని ప్రజలందరూ పాల్గొన్నారు.

అత్యాచారానికి పాల్పడ్డ నిందితులు అరెస్ట్

కాట్రేనికోన, ఫిబ్రవరి 18 మనం న్యూస్ : కాట్రేనికోన మండలం, చిర్రయానాం గ్రామంలో మైనర్ బాలికపై సామూహిక అత్యాచారానికి పాల్పడిన నిందితుల అరెస్ట్, 14 రోజుల రిమాండ్ విధించిన కోర్టు. వివరాల్లోకి వెళితే, మండలంలోని చిర్రయానం గ్రామంలో ఈ నెల 6వ తారీఖున మైనర్ బాలికను అయిదుగురు వ్యక్తులు సామూహిక అత్యాచారానికి పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి రావడంతోఅమలాపురం డి.ఎస్.పి మాధవ రెడ్డి మరియు ముమ్మిడివరం సిఐ జానకిరామ్ విచారణ చేపట్టి, 16 వ తేదీన బాధిత బాలిక తండ్రి ఇల్లంగి కామేశ్వరరావు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన కాట్రేనికోన ఎస్సై టి.శ్రీనివాస్ కేసును విచారణ చేపట్టిన అమలాపురం డిఎస్పీ వై.మాధవరెడ్డి, 17 వ తేదీన ఈ కేసులో నిందితులైన 1ఓలేటి బ్రహ్మతేజ, 20సం.లు.2 ఓలేటి తులసీరావు, 21 సం.లు3. ఓలేటి ధర్మారావు, 21 సం.లు4. మాల్లాడి వంశీ, 20సం.లు5. అర్దాని వీరబాబు, 21సం.లు అయిదుగురిని అరెస్ట్ చేసి, ముమ్మిడివరం కోర్టు ముందు హాజరుపర్చిన పోలీసులు నిందితులకు 14 రోజులు రిమాండ్ విధించినట్లు ఎస్ ఐ తెలిపారు

వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌కు విశేష స్పందన

గాంధీనగర్, ఫిబ్రవరి 18, మనం న్యూస్: భారతీయ రైల్వే యొక్క అత్యంత ప్రతిష్టాత్మక రైలు – వందే భారత్ ఎక్స్ప్రెస్ ఈ రైలును 15 జనవరి 2023 న సికింద్రాబాద్ – విశాఖపట్నం మధ్య ప్రవేశపెట్టారు. ఈ నెల వ్యవధిలో రైలు వినియోగదారుల నుండి భారీ ఎత్తున మంచి స్పందన లభించింది .ఈ రైలు మధ్యంతర స్టేషన్ లు అనగా వరంగల్, ఖమ్మం, విజయవాడ మరియు రాజమండ్రి నాలుగు మధ్యంతర స్టేషన్లలో ఆగుతుంది. ఈ రైలుకు ఈ స్టేషన్లలో కూడా మంచి ఆదరణ మరియు చాలా ఆశాజనక స్పందన పొందింది ఆంధ్ర ప్రదేశ్లో విజయవాడ చాలా పెద్ద మరియు ముఖ్యమైన నగరం. ఇక్కడి ప్రజలు వివిధ ప్రయోజనాల కోసం వివిధ దిశలలో ప్రయాణిస్తారు. ఈ ప్రీమియర్ ఎక్స్ప్రెస్ రైలును పగటిపూట ప్రవేశపెట్టడం వల్ల ఈ ప్రాంత ప్రజలకు మంచి ప్రయాణ అవకాశం. గత నెల వ్యవధిలో విజయవాడ నుంచి ఖమ్మం, వరంగల్, సికింద్రాబాద్లకు 8613 మంది ప్రయాణికులు రాగా, మరో 9,883 మంది రాజమండ్రి, విశాఖపట్నం వైపు ప్రయాణించారు.మరోవైపు విశాఖపట్నం వైపు నుంచి 9,742 మంది ప్రయాణికులు విజయవాడకు రాగా, మరో 10,970 మంది సికింద్రాబాద్ వైపు నుంచి విజయవాడకు రాకపోకలు సాగించారు. మరో మాటలో చెప్పాలంటే, విజయవాడ స్టేషన్ నుండి ప్రతిరోజూ సగటున 638 మంది వ్యక్తులు వందే భారత్ ఎక్స్ప్రెస్ ఎక్కుతున్నారు మరో 714 మంది ప్రయాణికులు విజయవాడ స్టేషన్లో ప్రతిరోజూ రైలు దిగుతున్నారు ఈ ప్రతిష్టాత్మక రైలును ప్రవేశపెట్టినప్పటి నుండి, రైలు ప్రయాణీకుల నుండి విశేషమైన ఆదరణ ఉంది .ఈ రైలు ఇరువైపులా పూర్తి సామర్థ్యంతో నడుస్తోంది. 16 జనవరి 2023 నుండి, ఈ రైలు సర్వీసు ప్రవేశపెట్టినప్పటి నుండి రైలు రెండు దిశలలో దాదాపు 140% సగటు ఆక్యుపెన్సీ (ప్రయాణికులు కూర్చునే సామర్థ్యం) తో నడుస్తోంది. విజయవాడ నుండి రైలు ప్రయాణీకులు కూడా ఈ సెమీ హై–స్పీడ్ రైలులో ప్రయాణించడానికి ఎంతో ఆసక్తిని కనబరుస్తున్నారు. ప్రయాణీకుల నుండి అందిన స్పందన కుడా చాలా సంతృప్తికరంగా ఉంది. ఈ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ మాట్లాడుతూ, వందే భారత్ ఎక్స్ప్రెస్ అందిస్తున్న వేగం మరియు సౌకర్యాన్ని బట్టి, ఈ రైలు విజయవాడ మరియు సమీప ప్రాంతాల రైలు ప్రయాణీకుల కోసం ఇష్టపడే రైలు సర్వీస్లలో ఒకటిగా నిరూపించబడిందని చెప్పారు. ఈ రైలు ప్రపంచ స్థాయి రైలు సౌకర్యాలను కలిగివుండటమే కాకుండా రైలు ప్రయాణీకుల ఆకాంక్షలను తీర్చగలిగిందన్నారు.

ఏపీ క్రియేటివిటీ అండ్ కల్చర్ కమిషన్ క్రియేటివ్ హెడ్‌గా ఎల్. జోగినాయుడు నియామకం

విజయవాడ టౌన్, ఫిబ్రవరి 18 మనం న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రియేటివిటీ అండ్ కల్చర్ కమిషన్ క్రియేటివ్ హెడ్ గా ఎల్. జోగి నాయుడును నియమిస్తూ రాష్ట్ర ప్రత్యేక ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.రజత్ భార్గవ 17 ఫిబ్రవరి, 2023న జీవో నంబర్ 46 జారీ చేశారు. జోగినాయుడు నియామకానికి సంబంధించి ఏపీ స్టేట్ క్రియేటివిటీ అండ్ కల్చర్ కమిషన్ విజయవాడ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ తదుపరి చర్యలు చేపట్టనున్నారు.

కోన కన్వాశ్రమంలో ఘనంగా మహాశివరాత్రి ఉత్సవం

చెన్నేకొత్తపల్లి ఫిబ్రవరి 18 మనం న్యూస్: మహాశివరాత్రి పండుగను పురస్కరించుకుని ఆహ్లాదకరమైన వాతావరణంలో శ్రీ కోన కన్వాశ్రమం నందు మల్లేశ్వర స్వామి సన్నిధిలో మహాశివరాత్రి జాగారణ పండుగ కార్యక్రమాలు ఆశ్రమ అధ్యక్షులు గోపీచంద్రా స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా గోపూజ, ధ్వజారోహణం, మల్లేశ్వర స్వామి మహా రుద్రాభిషేకము, కోన మల్లేశ్వర స్వామికి భక్తుల చేతుల మీదుగా జలాభిషేకము, గోపి చంద్ర స్వామి, స్వరూపానంద స్వామి అనంతపురం ,శివానంద స్వామి కర్ణాటక బళ్ళారి వివిధ ఆధ్యాత్మిక గురువుల ఉపన్యాసములు రాత్రి 12 గంటలకు శివపార్వతుల కళ్యాణ మహోత్సవము, భాజా భజంత్రీల నడుమ ఉత్సవమూర్తుల ఊరేగింపు తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.భక్తి గీతాలతో వెంకటగిరిపాలెం, చెన్నే కొత్తపల్లి, వెంకటంపల్లి, ధర్మవరం, కురాకులపల్లి ,గొల్లపల్లి తదితర గ్రామాల భజన బృందాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ విష్ణు స్వామి , గోపి చంద్ర స్వామి ల శిష్య బృందము మరియు భక్త బృందము, కోన కన్వాశ్రమం పరిసర గ్రామాల్లోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భారత రాజ్యాంగం కాపాడండి



బ్రహ్మసముద్రం, ఫిబ్రవరి18 (మనం న్యూస్): కళ్యాణదుర్గం నియోజకవర్గం బ్రహ్మసముద్రం మండల కేంద్రం నందు తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు కళ్యాణదుర్గం నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ మాదినేని ఉమమహేశ్వర్ నాయుడు సూచనలతో బ్రహ్మసముద్రం టిడిపి మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు ఆధ్వర్యంలో నిన్నటి రోజు రాష్ట్ర పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ను అనపర్తి సభకు పోలీసులు అనుమతి ఇచ్చి మళ్లీ రద్దు చేసి చంద్రబాబు గారిని అనపర్తి పర్యటన అడ్డుకున్నందుకు నిరసనగా రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశ వైఖరిని నిరసిస్తూ మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు. మాజీ కన్వీనర్ కేశవరెడ్డి .ఉపసర్పంచ్ తలారి పరమేష్. క్లస్టర్ ఇంచార్జ్ మాజీ ఇంచార్జ్ నాగరాజు. టీడీపీ సీనియర్ నాయకులు పి లక్ష్మీపతి .మాజీ జెడ్పిటిసి చెన్నప్ప .తెలుగు యువత నాయకులు శివ యాదవ్.. మండల అధ్యక్షుడు ఎం లోకేష్. మాజీ డీలర్ ఈశ్వర్ రెడ్డి .ఈ కృష్ణ షఫీ. ఐ టి డి పి గ్రామ కో ఆర్డినేటర్ బ జ్జన్న. కే చంద్ర ఎం అనిల్ కుమార్.వడ్డే శివ.రామకృష్ణ.సిద్దప్ప.కుమార్.పల్లెక్కి. లక్ష్మన్న. సముద్రం బ్రహ్మసముద్రం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

ఓట్ల లెక్కింపునకు పటిష్టమైన ఏర్పాట్లు

జేఎన్టీయూలో ఎమ్మెల్సీ కౌంటింగ్

సెంటర్ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

అనంతపురము, ఫిబ్రవరి,18 మనం న్యూస్ ప్రతినిధి : కడప– అనంతపురం– కర్నూలు జిల్లాల పట్టభద్రుల, ఉపాధ్యాయ,అనంతపురం స్థానిక సంస్థల నియోజకవర్గ శాసనమండలి ఎన్నికల ఓట్ల లెక్కింపుకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాల్సిందిగా సంబంధిత అధికారులను ఎన్నికల ఆర్.ఓ,ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ కేతన్ గార్గ్ ఆదేశించారు. శనివారం ఉదయం స్థానిక జేఎన్టీయూలో కౌంటింగ్ సెంటర్ ఏర్పాటుకు సంబంధిత అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కడప– అనంతపురం– కర్నూలు జిల్లాల పట్టభద్రుల,ఉపాధ్యాయ అనంతపురం స్థానిక సంస్థల నియోజకవర్గ శాసనమండలి ఎన్నికలకు సంబంధించి బ్యాలెట్ బాక్స్ల భద్రత, స్ట్రాంగ్ రూమ్ల ఎంపిక, ఓట్ల లెక్కింపుకు అవసరమయ్యే గదులు, వసతుల ఏర్పాట్లు, బ్యారికేడింగ్ తదితర అంశా లపై ఆయన అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. ఎన్నికలకు సంబంధించి మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ , దానికి తగిన ఏర్పాట్లు వెహికల్ పార్కింగ్ కు సంబంధించి, స్థల పరిశీలన చేసి సరైన బారికేట్లతో ఏర్పాట్లు చేపట్టాలన్నారు. అదేవిధంగా స్ట్రాంగ్ రూమ్ లో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసి ఓట్ల లెక్కింపు పూర్తయ్యేదాకా సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉంచాలని, వీడియోగ్రఫీని కూడా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కౌంటింగ్ హాల్లో సరైన క్రమంలో టేబుల్స్, ఫెన్సింగ్, రెండు వైపులా రాకపోకలు ఉండేలా ఏర్పాటు చేయాలన్నారు.చీఫ్ ఎలక్షన్ కమిషన్ జారీ చేసిన సూచనలు మేరకు కౌంటింగ్ సక్రమంగా నిర్వహించాలన్నారు. కౌంటింగ్ కేంద్రముల బందోబస్తు, వెహికల్ పార్కింగ్ విష యంలో అయన పోలీసు అధికారులతో చర్చిం చారు. దానితో పాటుగా రెవెన్యూ అధికారులకు కౌంటింగ్ కేంద్రములలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు తగిన చర్యలు గైకొనవలసినదిగా ఆదేశించారు. జేఎన్టీయూలో కౌంటింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ కు లేఖను పంపాల్సిందిగా డి. ఆర్. ఓ. కు సూచించారు. కార్యక్రమంలో డి ఆర్ ఓ గాయత్రి దేవి, అనంతపురము రెవెన్యూ డివిజినల్ అధికారి మధుసూదన్, జేఎన్టీయూ ప్రొఫెసర్ చంద్రమోహన్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ ఈ ఓబుల్ రెడ్డి, ఈఈ ప్రసాద్ రెడ్డి, డిఈ బాలకాటమయ్య, నోడల్ అధికారులు నాగేశ్వర్ రెడ్డి ,హరికుమార్ ,స్థానిక తహశీల్దార్ శ్రీధర్ మూర్తి, పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

వెలుగులోకి వచ్చిన అరుదైన వీరగల్లు

గోరంట్ల, ఫిబ్రవరి 18 మనం న్యూస్ : విజయనగర కాలం నాటి అత్యంత అరుదైన వీరగల్లు శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల మండలం వాన వానవోలు గ్రామంలోవద్ద వెలుగు చూసినట్టు ప్రముఖ చారిత్రక పరిశోధకుడు మైనా స్వామి ఒక ప్రకటనలో తెలిపారు. వానవోలులోని రంగనాథ స్వామి గుడిని పరిశీలించాలన్న గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు మైనా స్వామి శనివారం గ్రామంలో పర్యటిస్తుండగా ఒక చెత్తకుప్ప పక్కన పడి ఉన్న రాతి స్తంభం ఆకర్షించింది. దానిపై చెత్తాచెదారం ఉండడమే కాకుండా కట్టెలు కూడా ఉన్నాయి. గ్రామస్తుల సహకారంతో వాటిని తొలగించి, బండను చూడగా అరుదైన అద్భుతమైన వీరగల్లు వెలుగులోకి వచ్చింది. వీరగల్లు క్రీస్తుశకం 1405 సంవత్సరం నాటిదిగా మైనా స్వామి గుర్తించారు. వీరగల్లు నాలుగు విభాగాలుగా ఉంది. రెండో భాగంలో ఒక శాసనం చివరి భాగంలో మరో శాసనం ఉంది.వీరగల్లు సుమారు 8 అడుగుల పొడవు 4 అడుగుల వెడల్పు రెండు అడుగుల మందంతో ఉంది. మొదటి భాగంలో వీరుడు శివుని పక్కగా ఉండగా శివుని మరోవైపు నంది వాహనం కూర్చొని ఉంది. దిగువ భాగంలో వీరుడు వీరుని భార్య సతి సహగమనం చేయడానికి ముందు వీడ్కోలు తీసుకుంటున్నట్టుగా శిల్పాన్ని మలిచారు. వారు ఒక వేదికపై కూర్చున్నారు. వారికి కుడివైపునున్న ఒక స్తంభం చాలా అరుదుగా ఉంది.అందులో ఒక చేయి శాసనాన్ని చూపిస్తున్నది. కింది భాగంలో వీరుడు నిలబడుకుని ఉండగా మరోవైపు గుర్రాన్ని నిలువరిస్తున్నాడు. శిల్పాల కింద శాసనంలో సతీసహగమనానికి సంబంధించినటువంటి వివరాలు ఉన్నాయి. స్వస్తిశ్రీ జయ అభ్యుదయ శకవర్ష 1327 పార్థివ సంవత్సరం అని శాసనం మొదలవుతుంది. శాసనం కన్నడ భాషలోఇది ఉంది. ఇంగ్లీషు తేదీ ప్రకారం క్రీస్తుశకం 1405లో వీరుడు వీర మరణం పొందినందుకు గుర్తుగా ఈ వీరశిలను ఏర్పాటు చేశారు. విజయనగర సామ్రాజ్యాన్ని రెండో హరి హర రాయలు పరిపాలిస్తున్న కాలంలో వినుకొండలో జరిగిన ఒక యుద్ధంలో రామచంద్ర దేవా నాయకరు అనే ఒక వీరుడు వీరమరణం పొందాడు. రామచంద్ర దేవా భార్య గంగసాని భర్తతోపాటు సతీసహ గమనం చేసినట్టు శాసనం చెబుతున్నది. గంగసాని పామిడి కి చెందిన వ్యాపారి బయన్న శెట్టి కుమార్తె రామచంద్ర దేవా నాయకునిది బహుశా వానవోలు స్వస్థలం అయి ఉంటుంది. అందువల్లనే అరుదైన వీరగల్లు ఆయన స్మారకార్థం వానవోలులో వెలసినట్టు చారిత్రక పరిశోధకుడు మైనా స్వామి పేర్కొన్నారు. ఇటు వంటి అరుదైన వీరజల్లులను సమీప ప్రాంతం లోని పురావస్తు ప్రదర్శనశాలకు తరలించి పరిర క్షించాలని ఆయన విజ్ఞప్తి చేశారు మైనాస్వామి వివరించిన వీరగల్లు విశేషాలను మైనాస్వామి ద్వారా తెలుసుకొని వానవోలు గ్రామస్తులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

చంద్రబాబుకు విశేష ప్రజాధరణ.. వైసిపి ప్రభుత్వానికి వణుకు

దర్మవరం. ఫిబ్రవరి 18 మనం న్యూస్ తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సభలకు లభిస్తున్న విశేష ప్రజాదరణ చూసి వైసిపి ప్రభుత్వానికి వణుకు పుట్టిందని ధర్మవరం దేశం నాయకులు పేర్కొన్నారు. శనివారం స్థానిక కళాజ్యోతి సర్కిల్ వద్ద తెలుగుదేశం శ్రేణులు నల్ల బ్యాడ్జిలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేశం నాయకులు మాట్లాడుతూ తమ తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు అనపర్తి సభకు పోలీసులు అనుమతి మంజూరు చేసి తిరిగి రద్దు చేశారని ఇది చాలా అన్యాయమన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చంద్రబాబు నాయుడు కనుసైగా చేసి ఉంటే వైయస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర ఒక్క అడుగు కూడా భూమి మీద పడేది కాదన్నారు. వై సి పి ప్రభుత్వ పాలకులు గతం మరిచి నేడు చంద్రబాబు పర్యటనను అడుగడుగునా అడ్డుకోవడం దుర్మార్గమైన చర్యయన్నారు. నారా చంద్రబాబు నాయుడు తూర్పుగోదావరి జిల్లా పర్యటనను అడ్డుకోవడం వైసిపి ప్రభుత్వ అసమర్థ చర్యయని తెదేపా నాయకులు ముక్తకంఠంతో ఖండించారు. ప్రతిపక్షాలపై వైసీపీ ప్రభుత్వం పోలీసుల ద్వారా విధిస్తున్న నిర్బంధాలను వెంటనే ఉపసంహరించు కోవాలన్నారు. అనపర్తి సభకు పోలీసులు మంజూరు చేసిన అనుమతులను వెంటనే రద్దు చేయడం వంటి చర్యలను వైసిపి ప్రభుత్వ తుగ్లక్ చర్యగా అభివర్ణించారు.గతంలో వై.యస్. జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర చేసేటప్పుడు చంద్రబాబు నాయుడు కనుసైగా చేసి ఉంటే జగన్మోహన్ రెడ్డి భూమి మీద కాలు కూడా మోపే వారు కాదన్నారు. చంద్రబాబుకు లభిస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక వైసీపీ ప్రభుత్వం పోలీసులు ద్వారా సభలను అడ్డుకోవడం జరుగుతోందన్నారు. ఇది ప్రభుత్వానికి సిగ్గుచేటన్నారు.వై.సి.పి.కూడా ప్రజాక్షేత్రంలో నిలిచి ప్రజల మెప్పు పొందాలన్నారు. అంతేగాని అధికారులు, పోలీసుల ద్వారా చంద్రబాబు సభలను అడ్డుకోవడం పిరికితనం అన్నారు.రాబోవు కాలంలో వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమే నని అప్పుడు న్యాయ విచారణ జరిపించి చట్టం ముందు దోషులుగా నిలబెట్టాల్సి వస్తుందని తెదేపా నాయకులు హెచ్చరించారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కమతం కాటమయ్య, నీలయ్యగారి ఫణికుమార్,పరిసే సుధాకర్, చారుగుండ్ల ఓబిలేసు,పురుషోత్తం గౌడ్,వెంకటేష్ బాబు,పోతుకుంటలక్ష్మన్న,తెలుగుమహిళలు సాహెబ్బి,ముత్తుకూరు బీబీ పాల్గొన్నారు.

ఉరుసు, మహాశివరాత్రి ఉత్సవాలకు రూ.30 వేలు అందజేత

తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు

సింగనమల, (మనం న్యూస్) : సింగనమలలోని హజరత్ సయ్యద్ సాలార్ మసూద్ వలి ఘాజి ఉరుసు సందర్భంగా లైటింగ్ వేయడానికి 20వేల రూపాయలు,సలకం చెరువు గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా డ్రామా కార్యక్రమానికి 10వేల రూపాయలు తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు నిర్వాహకులకు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగనమల మండల కేంద్రంలో హిందూ ముస్లిమ్, ప్రతి ఒక్కరు దైవంగా భావించే మసూద్ స్వామి ఉరుసు అంగరంగ వైభవంగా జరుపుకోవడం ఆనవాయితీ కావస్తుంది. కావున ప్రతిఒక్కరిపైన అస్వామిఆశీస్సులు కలగాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో దాసరి గంగాధర్, మాజీ ఎంపిటిసి కుల్లాయప్ప, పార్లమెంట్ కోశాధికారి శ్రీనివాసులు గౌడ్, యం.ఆది నారాయణ, బీసీ సెల్ అధికార ప్రతినిధి బండి పరుశురాం, బీసీ సెల్ అధ్యక్షులు బెస్త నారాయణస్వామి, కాయల సురేష్ యాదవ్, మైనార్టీ సెల్ కార్యనిర్వహక కార్యదర్శి మహ్మద్ గౌస్, నార్పల మండల నాయకులు, రంగాపురం శ్రీరాములు, శివరామకృష్ణ, తిప్పన్న, శింగనమల గ్రామ కమిటీ అధ్యక్షుడు బండి వెంకటనారాయణ,ముంతావెంకటేష్,గడ్డం నారాయణ, రాజుబాబు, జడేజా, శంకర్ నారాయణ,డ్రీప్ సుదర్శన్, ఐటిడిపి చాంపియన్ ముని, కాయల బాలక్రిష్ణ, మెండెంశివ బాబా వలి, సర్పయాజ్, తదితరులు పాల్గొన్నారు.

నందివాహనంపై కైలాసనాథుడు

తిరుపతి (టీటీడీ), ఫిబ్రవరి 18, మనం న్యూస్: తిరుపతిలోని శ్రీ కపిలేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మహాశివరాత్రి పర్వదినం రోజైన శనివారం రాత్రి శ్రీ కామాక్షి సమేత కపిలేశ్వరస్వామినందివాహనంపై అభయమిచ్చారు. భజనమండళ్ల కోలాటాలు, భజనలు, మంగళవాయిద్యాల నడుమ పురవీధుల్లో సాయంత్రం 6 గంటల నుండి వాహనసేవ కోలాహలంగా జరిగింది. విశేషంగా భక్తులు వాహన సేవకు విచ్చేసి కర్పూర హారతులు సమర్పించారు. మహావిష్ణువుకు గరుడవాహనం ఎంత ప్రీతికరమైనదో పరమేశ్వరునికినందివాహనం అంత విశిష్టమైనది. లింగోద్భవకాల అభిషేకం... ఫిబ్రవరి 19వ తేదీ ఆదివారం తెల్లవారు జామున 12 నుండి ఉదయం 4 గంటల వరకు లింగోద్భవకాల అభిషేకం నిర్వహిస్తారు.ఉదయం 7 గంటల నుండి భక్తులను సర్వదర్శనానికి అనుమతిస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈఓదేవేంద్ర బాబు, ఏఈఓపార్థసారధి, సూపరింటెండెంట్భూపతి, టెంపుల్ ఇన్స్ పెక్టర్లు రవికుమార్, బాలకృష్ణ, విశేషంగా భక్తులు పాల్గొన్నారు.

లేపాక్షి ఆలయాన్ని సందర్శించిన హైకోర్టు న్యాయమూర్తి

లేపాక్షి ఫిబ్రవరి 18 మనం న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా లేపాక్షి మండలం లో వెలసిన ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన శ్రీ దుర్గాపాపనాశేశ్వర వీరభద్రస్వామి ఆలయం ను రాష్ట్ర హైకోర్టు జడ్జి భట్టు దేవానందం దంపతులు శివరాత్రి పండుగ సందర్భంగా శనివారం ఉదయం సందర్శించారు.ఈ సందర్భంగా వారికి జిల్లా ఎస్పీ రాహుల్ దేవ్ సింగ్ ఐ.పి.ఎస్. ,పెనుకొండ ఇంఛార్జి సబ్ కలెక్టర్ తిప్పేనాయక్ పుష్పగుచ్ఛం తో స్వాగతం పలికారు.అనంతరం ఆలయ కార్యనిర్వహణాధికారి ఎం హెచ్ నరసింహ మూర్తి, అర్చకులు శ్రీనివాసకుమార్ ,లక్ష్మీనరసింహ శర్మ వారికి పూర్ణకుంభ స్వాగతం పలికారు.ఈ సందర్భంగా అర్చకులు వారికి ఆలయ ప్రాశిష్యత గురించి వివరించారు. ఏడు పడగల నాగేంద్రుడు,వినాయక విగ్రహం ,అసంపూర్తి మంటపం ,సీతాదేవి పాదం మరియు శిల్పకళా ప్రాచుర్యం గూర్చి అర్చకుల ద్వారా తెలుసుకున్నారు.అనంతరం వేలాడే స్తంభం చూసి హైకోర్టు జడ్జి దంపతులు ఆశ్చర్యచకితులైనారు. ఆలయ శిల్పకళా చాలా అద్భుతంగా ఉందని జడ్జి దంపతులు తెలిపారు . అనంతరం దుర్గాదేవి వీరభద్ర స్వామికి అర్చకులు ప్రత్యేక పూజలు జరిపి ప్రసాద వినియోగం గావించారు.అదే విధంగా మధ్యాహ్నం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రలా సెక్రటరీ సత్య ప్రభాకరరావు ఆలయాన్ని దర్శించుకుని పూజా కార్యక్రమ ములో పాల్గొన్నారు.అనంతరం కార్యనిర్వహణాధికారి ఆలయ మర్యాదలతో వారిని సత్కరించి నంది జ్ఞాపికను అందజేశారు.ఈ కార్యక్రమం లో డి .ఎస్పీ .యశ్వంత్ ,జిల్లా జడ్జి శ్రీనివాసులు,న్యాయమూర్తులు శైలజ ,వందన ,రాజ్యలక్ష్మి,శ్రీధర్ ,హిందూపురం రూరల్ సీఐ వేణుగోపాల్ ,లేపాక్షి తహశీల్దార్ కే.బాబు,డిప్యూటీ తహశీల్దార్ కుమార్ స్వామి రెడ్డి,లేపాక్షి ఎస్ ఐ మునీర్ అహ్మద్, సిబ్బంది ,చిలమత్తూరు ఎస్ ఐ శ్రీనివాసులు వారి వెంట ఉన్నారు.

టిడిపి ఆధ్వర్యంలో బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి

చెన్నేకొత్తపల్లి, ఫిబ్రవరి 18 మనం న్యూస్: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయం మరియు మాజీ మంత్రి పరిటాల సునీత ఆదేశాల మేరకు చెన్నేకొత్తపల్లి మండలం కేంద్రము తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో సమావేశం నిర్వహించి తూర్పుగోదావరి జిల్లా అనపర్తి పర్యటనలో జరిగిన సంఘటన కు మద్దతుగా వైసిపి ప్రభుత్వానికి వ్యతిరేక నినాదాలు చేస్తూ నల్ల బ్యాజి లు ధరించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హిందూపురం పార్లమెంటు ఉపాధ్యక్షులు దండు ఓబులేసు, మండల కన్వీనర్ ముత్యాల రెడ్డి, మాజీ ఎంపీపీ అంకే అమరేంద్ర, బీసీ సెల్ అధికార ప్రతినిధి యజ్ఞే శంకర్, తెలుగు యువత బెస్త నాగార్జున, ప్రధాన కార్యదర్శి ముత్యాలు, టీఎన్ఎస్ఎఫ్ భార్గవ, రామకృష్ణారెడ్డి,ముప్టి కోవెల నరసింహులు, న్యామద్దల భాస్కర, కిష్టప్ప, కాన శివ, ఓబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విలేకరుల నుండి మామూళ్లకు ఒత్తిడి

ఎమ్మెల్యే ఆరోపణ

బళ్ళారి, ఫిబ్రవరి 18 మనం న్యూస్ : కొంతమంది విలేకరులు, తనను మామూళ్ల కోసం ఒత్తిడి చేసినట్టు బళ్లారి సిటీ ఎమ్మెల్యే గాలి సోమశేఖర్ రెడ్డి ఆరోపించారు. శనివారం పత్రిక భవనంలో విలేకరుల సమావేశంలో ముగింపులో సోమశేఖర్ రెడ్డి నిలబడి మాట్లాడుతూ, ఈ సమావేశంలో చెప్పాలో, వద్దో నాకు తెలియదు గానీ, కొంతమంది విలేకరులు మంత్లీ మామూళ్ల కోసం తనను డిమాండ్ చేశారని, ఇందుకు తాను వ్యతిరేకించడంతో తనపై లేనిపోని ఆరోపణలతో వార్తలు రాస్తున్నట్టు తెలిపారు. వాస్తవాలు ప్రజలకు తెలుసు కాబట్టి ఇలాంటి విలేకరులు వార్తలు రాసినా తనకు ఒరిగేదేమీ లేదని స్పష్టం చేశారు ఇటీవల బళ్ళారి నగరంలో చోటు చేసుకున్న కొన్ని పరిణామాల కారణంగా సోమశేఖర్ రెడ్డి ఆరోపణలు చేసినట్టు తెలుస్తోంది.

కర్ణాటక మద్యాన్ని తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

– నిందితుని నుండి మద్యం, ద్విచక్ర వాహనం స్వాధీనం...

నిందితుడిని కోర్టుకు తరలింపు.... సిఐ సుబ్బరాయుడు



గోరంట్ల ఫిబ్రవరి 18 మనం న్యూస్ : మండల పరిధిలో అక్రమంగా కర్ణాటక మద్యం తరలిస్తున్న వ్యక్తిని ద్విచక్ర వాహనాన్ని మద్యాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు సీఐ సుబ్బరాయుడు తెలిపారు. స్థానిక సి ఐ సుబ్బరాయుడు తెలిపిన వివరాల మేరకు.... మండల పరిధిలోని గుంతపల్లి వద్ద నిషా గార్మెంట్ వద్ద కరావులపల్లి గ్రామానికి చెందిన లేట్ చందే నాయక్ కుమారుడు బాలకృష్ణ నాయక్(39) అను వ్యక్తి ఏపీ 02 ఏ పి 1872 నంబరు గల వాహనంపై 'ప్రెస్ ' (మీడియా)అని రాయబడిన ద్విచక్ర వాహనంపై (90 మీ లీ టెట్రా పాకెట్స్) 96 హై వాట్స్ చీర్స్ విస్కీ పాకెట్స్ ను తరలిస్తుండగా అతనిని పట్టుకొని అరెస్టు చేసి అతని వద్ద నుండి మద్యాన్ని ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి పెనుగొండ జే పి సి యం కోర్టులో హాజరు పరచడం జరిగిందని సిఐ సుబ్బరాయుడు తెలిపారు.ముఖ్యంగా తెలిసిన విషయమేమంటే ముద్దాయి ద్విచక్ర వాహనాల మీద ప్రెస్ అనగా మీడియా అని వ్రాయబడిందని, ప్రెస్, పోలీస్ అని ద్విచక్ర వాహనాల మీద రాయించుకొని కొందరు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, వర్కింగ్ జర్నలిస్టు మాత్రమే ప్రెస్ అని, వర్కింగ్ జర్నలిస్టులు మరియు పోలీసు వారు తప్ప ఇతరులు ఎవరైనా తమ వాహనములకు ప్రెస్ మరియు పోలీసు అని వ్రాసుకొని చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారి పై చట్ట పరంగా చర్య తీసుకొనబడునని మరియు వాహనాలను సీజ్ చేయబడునని సిఐ సుబ్బరాయుడు తెలిపారు.

మహిళల ఆర్సీబీ కెప్టెన్ మంధాన.. ప్రకటించిన కోహ్లీ, డుప్లెసిస్!

మహిళల ఐపీఎల్ కోసం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు గట్టిగానే సిద్ధం అవుతోంది. వుమెన్స్ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) కోసం టీమిండియా వైస్ కెప్టెన్ స్మృతి మంధానకు భారీ మొత్తం చెల్లించి జట్టులోకి తీసుకుంది. ఆమె కోసం ఏకంగా రూ.3.4 కోట్లు ఖర్చు పెట్టింది. దీంతో తొలి డబ్ల్యూపీఎల్ వేలంలో అందరి కన్నా ఎక్కువ మొత్తానికి అమ్ముడుపోయిన క్రీడాకారిణిగా రికార్డు సృష్టించింది. వచ్చే నెలలో జరిగే డబ్ల్యూపీఎల్ టోర్నీలో ఆర్సీబీ జట్టుకు ఆమెనే కెప్టెన్ చేస్తారని కూడా వార్తలు వచ్చాయి. అయితే ఆమెతోపాటు ఎలీస్ పెర్రీని కూడా ఆర్సీబీ కొనుగోలు చేసింది.దీంతో వీళ్లిద్దరిలోనే ఒకరిని కెప్టెన్ చేస్తారని ఫ్యాన్స్ అనుకున్నారు. ఇప్పుడు ఫ్యాన్స్కు ఈ విషయంపై ఒక క్లారిటీ వచ్చింది. పురుషుల ఐపీఎల్లో ఆర్సీబీ కీలక ప్లేయర్, మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీతోపాటు ప్రస్తుతం ఆర్సీబీ కెప్టెన్ ఫాఫ్ డుప్లెసిస్ ఇద్దరూ కలిసి.. స్మృతిని ఆర్సీబీ కెప్టెన్ చేస్తున్నట్లు ప్రకటించారు. దీంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుల్ అవుతున్నారు. అదే సమయంలో మరికొందరు మాత్రం కెప్టెన్ ఎవరు అయినా సరే తాము మాత్రం ఎలీస్ పెర్రీనే చూస్తామని తేల్చి చెప్పారు. ఆమెకు కూడా ఆర్సీబీ భారీ మొత్తమే చెల్లించింది. డబ్ల్యూపీఎల్ వేలంలో స్మృతి మంధాన కోసం గట్టిపోటీ నెలకొంది, చివరకు ముంబై ఇండియన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లు ఆమె కోసం చివరి వరకు పోరాడారు. కానీ కనీ వినీ ఎరుగని రితీలో భారీ మొత్తాన్ని చెల్లించిన ఈ ఫ్రాంచైజీ.. తమ జట్టులోకి ఆమెను తీసుకుంది. ఈ క్రమంలోనే తాజాగా ఆమెను జట్టు కెప్టెన్గా ఎంపిక చేసినట్లు వెల్లడించిన ఆర్సీబీ.. మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ, ప్రకటించారు. దీనికి సంబంధించిన వీడియో ఒకటి నెట్టింట తెగ వైరల్ అవుతోంది. మరి ఆమె అయినా ఆర్సీబీకి కప్పు అందిస్తుందేమో వేచి చూడాలి.

బాపు హాఫ్ సెంచరీ.. గట్టెక్కిన టీమిండియా!

న్యూఢిల్లీ: బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న రెండో టెస్టో టీమిండియా స్టార్ ఆల్రౌండర్ అక్షర్ పటేల్(115 బంతుల్లో 9 ఫోర్లు 3 సిక్సతో 74) 'బాంచత్' ఇన్నింగ్స్ ఆడాడు.139 పరుగులకే ఏడు వికెట్లు కోల్పోయి ఆలౌట్ దిశగా సాగిన భారత ఇన్నింగ్స్కు అసాధారణ బ్యాటింగ్తో ఊపిరి అందించాడు. మరో స్పిన్ ఆల్రౌండర్ రవిచంద్రన్ అశ్విన్(71 బంతుల్లో 5 ఫోర్లతో 37)తో కలిసి 8వ వికెట్కు 114 పరుగుల భాగస్వామ్యాన్ని అందించాడు. ఈ సిరీస్లోనే టీమిండియాకు ఇది అతిపెద్ద భాగస్వామ్యం. ఈ సూపర్ ఇన్నింగ్స్తో టీమిండియా ఆస్ట్రేలియా స్కోర్కు ఒక్క పరుగు దూరంలో నిలిచిపోయింది.21/0 ఓవ్నట్ స్కోర్తో రెండో రోజు తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన టీమిండియా.. అక్షర్ పటేల్ సూపర్ బ్యాటింగ్తో 262 పరుగులు చేసింది. దాంతో ఆసీస్కు ఒక్క పరుగు ఆధిక్యం లభించింది. భారత ఇన్నింగ్స్లో విరాట్ కోహ్లీ(84 బంతుల్లో 4 ఫోర్లతో 44), రవీంద్ర జడేజా(74 బంతుల్లో 4 ఫోర్లతో 26) రాణించారు. ఆస్ట్రేలియా బౌలర్లలో నాథన్ లయన్ ఐదు వికెట్లు తీయగా.. టాడ్ మర్ఫీ, మాథ్యూ రెండేసి వికెట్లు పడగొట్టారు. కమిన్స్ ఓ వికెట్ దక్కింది.

రాహుల్, పుజారా విఫలం..

రెండో రోజు ఆట ప్రారంభంలోనే టీమిండియాకు నాథన్ లయన్ షాకిచ్చాడు. వరుస ఓవర్లలో కెప్టెన్ రోహిత్(32) శర్మతో పాటు కేఎల్ రాహుల్(17), పుజారా(0), శ్రేయస్ అయ్యర్(4)లను పెవిలియన్ చేర్చాడు. దాంతో భారత్ 66 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ పరిస్థితుల్లో విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజా మరో వికెట్ పడకుండా 88/4 స్కోర్తో తొలి సెషన్ ముగించారు. రెండో సెషన్లోనూ నిదానంగా ఆడిన ఈ జోడీ.. ఐదో వికెట్కు 59 పరుగులు జోడించింది. ప్రమాదకంగా మారిన ఈ జోడీని మర్ఫీ విడదీసాడు. జడేజా(26)ను ఎల్బీగా పెవిలి యన్ చేర్చాడు. రివ్యూ తీసుకున్నా ఫలితం దక్కలేదు.

కోహ్లీ వికెట్పై దుమారం..

ఆ కొద్ది సేపటికే వివాదాస్పద రీతిలో విరాట్ కోహ్లీ ఎల్బీగా వెనుదిరిగాడు. యువ స్పిన్నర్ మాథ్యూ కున్నేమన్ బౌలింగ్లో విరాట్ వికెట్ల ముందు దొరికిపోగా... ఫీల్ అంపైర్ ఔటిచ్చాడు. ఈ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ విరాట్ కోహ్లీ రివ్యూ తీసుకున్నాడు. రిప్లేలో బంతి.. బ్యాట్, ప్యాడ్ను ఒకేసారి తాకినట్లు కనిపించింది. కానీ థర్డ్ అంపైర్ మాత్రం ఫీల్ అంపైర్ నిర్ణయానికి కట్టుబడి వివాదాస్పద రీతిలో ఔటిచ్చాడు. ఈ నిర్ణయంపై టీమిండియా హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్, బ్యాటింగ్ కోచ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. కోహ్లీ సైతం ఆగ్రహంగానే మైదానం వీడాడు.

బాపు బాంచెత్ ఇన్నింగ్స్..

ఆ తర్వాత వచ్చిన కేఎస్ భరత్(6)ను ఔట్ చేసిన లయన్ ఐదు వికెట్ల ఘనతను అందుకున్నాడు. ఈ పరిస్థితుల్లో క్రీజులోకి వచ్చిన అశ్విన్, జడేజా అసాధారణ ఇన్నింగ్స్ ఆడారు. మంచి బంతులను గౌరవిస్తూ.. వీలు చిక్కిన బాల్స్ను ఈ జోడీ బౌండరీకి తరలించింది. ముఖ్యంగా అక్షర్ పటేల్ 9 ఫోర్లు, 3 సిక్సర్లతో ఆసీస్ బౌలర్లపై ఎదురు దాడికి దిగాడు. అతను కొట్టిన మూడు సిక్స్ మ్యాచ్కే హైలైట్గా నిలిచాయి. 94 బంతుల్లో భారీ సిక్సర్తో అక్షర్ పటేల్ హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఈ సిరీస్లో అక్షర్కు ఇది వరుసగా రెండో హాఫ్ సెంచరీ.

అక్షర్ ఔటవ్వడంతో..

ఓ దశలో టీమిండియా 200 పరుగులైనా చేస్తుందా? అనిపించింది. కానీ అక్షర్-అశ్విన్ అసాధారణ బ్యాటింగ్తో జట్టును గట్టెక్కించారు. ఈ కీలక భాగస్వామ్యాన్ని కొంత బంతి సహకారంతో కమిన్స్ విడదీసాడు. అశ్విన్ను క్యాచ్ ఔట్గా పెవిలియన్ చేర్చాడు. ఆ తర్వాత కూడా అక్షర్ పటేల్ తన షాట్లతో అలరించాడు. టాడ్ మర్ఫీ బౌలింగ్లో కమిన్స్ సూపర్ క్యాచ్కు వెనుదిరిగాడు. షమీని మాథ్యూ బౌల్ చేయడంతో భారత్ ఇన్నింగ్స్కు తెరపడింది.

ఆస్ట్రేలియా కొంపముంచిన స్టీవ్ స్మిత్.. ఆ క్యాచ్ పట్టుంటే!

న్యూఢిల్లీ: బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ఆస్ట్రేలియా స్టార్ బ్యాటర్ స్టీవ్ స్మిత్ వైఫల్యం కొనసాగుతోంది. అటు బ్యాటింగ్లోనూ ఇటు ఫీల్డింగ్లోనూ స్మిత్ తడబడుతున్నాడు.తొలి మ్యాచ్లో రెండు కీలక క్యాచ్ల నేలపాలు చేసిన స్టీవ్ స్మిత్.. రెండో టెస్టో అక్షర్ పటేల్ ఇచ్చిన లాలిపాప్ క్యాచ్ను వదిలేసి ఆసీస్ కొంపముంచాడు. ఈ అవకాశాన్ని అందుకున్న అక్షర్ పటేల్.. హాఫ్ సెంచరీతో భారత్ను పటిష్ట స్థితిలో నిలబెట్టాడు.ఈ మ్యాచ్లో అక్షర్ పటేల్(115 బంతుల్లో 9 ఫోర్లు 3 సిక్సతో 74) ఫైటింగ్ ఇన్నింగ్స్ ఆడాడు. 139 పరుగులకే ఏడు వికెట్లు కోల్పోయి ఆలౌట్ దిశగా సాగిన భారత ఇన్నింగ్స్కు అసాధారణ బ్యాటింగ్తో ఊపిరి అందించాడు. మరో స్పిన్ ఆల్రౌండర్ రవిచంద్రన్ అశ్విన్(71 బంతుల్లో 5 ఫోర్లతో 37)తో కలిసి 8వ వికెట్కు 114 పరుగుల భాగస్వామ్యాన్ని అందించాడు. ఈ సిరీస్లోనే టీమిండియాకు ఇదే అతిపెద్ద భాగస్వామ్యం. ఈ సూపర్ ఇన్నింగ్స్తో టీమిండియా తొలి ఇన్నింగ్స్లో 262 పరుగులు చేసింది.ఆసీస్ స్పిన్నర్ల ధాటికి 139 పరుగులకే ఏడు వికెట్లు కోల్పోయిన టీమిండియా కనీసం 200 పరగులైనా చేస్తుందా? అనిపించింది. కానీ అక్షర్ అసాధారణ బ్యాటింగ్తో టీమిండియాను గట్టెక్కించాడు. అయితే లయన్ వేసిన 64వ ఓవర్ చివరి బంతికి అక్షర్ పటేల్ ఇచ్చిన సునాయస క్యాచ్ను స్లిప్లో ఉన్న స్మిత్ నేలపాలు చేశాడు. అప్పుడు అక్షర్ పటేల్ 28 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద ఉన్నాడు. ఈ క్యాచ్ పట్టి ఉంటే టీమిండియా ఇన్నింగ్స్ 220లోపే ముగిసేది. ఆ కొద్దిసేపటికే లయన్ వేసిన 70వ ఓవర్లో అశ్విన్ ఇచ్చిన క్యాచ్ను స్లిప్లో మ్యాట్ రేన్ షా నేలపాలు చేశాడు. అప్పుడు అశ్విన్ స్కోర్ 20. ఈ అవకాశాలతో చెలరేగిన ఈ ఇద్దరూ భారీ భాగస్వామ్యంతో జట్టును పోటీలో నిలబెట్టారు. ఒక్క పరుగు ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆసీస్.. ఆదిలోనే ఓపెనర్ ఉస్మాన్ ఖవాజా(6) ఔటయ్యాడు. జడేజా బౌలింగ్లో షార్ట్ లెగ్ ఫీల్డర్ అయ్యర్కు సునాయస క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు.

టీమిండియాలో వేస్ట్.. తెలుగు కుర్రాడిపై నెటిజన్ల ఆగ్రహం!

ఆస్ట్రేలియాతో జరుగుతున్న టెస్టు సిరీస్లో తెలుగు కుర్రాడు కేఎస్ భరత్ అరంగేట్రం చేసిన సంగతి తెలిసిందే. నాగ్పూర్ వేదికగా జరిగిన తొలి టెస్టులో బ్యాటింగ్లో భరత్ విఫలమయ్యాడు. అయితే తొలి ఇన్నింగ్స్ కదా టెన్షన్ పడి ఉంటాడని అంతా అనుకున్నారు. ఈ క్రమంలోనే ఢిల్లీ వేదికగా జరుగుతున్న రెండో టెస్టులో అతను రాణిస్తాడని అంతా ఆశించారు. కానీ అది జరగలేదు. టీమిండియా స్టార్ ఆల్రౌండర్ రవీంద్ర జడేజా అవుటైన తర్వాత భరత్ క్రీజులోకి వచ్చాడు. కోహ్లీతో కలిసి అతను కూడా మంచి ఇన్నింగ్స్ ఆడతాడని అంతా అనుకున్నారు. కానీ కాసేపటికే అంపైర్ వివాదాస్పద నిర్ణయానికి విరాట్ కోహ్లీ అవుటయ్యాడు. అప్పటికి అతని స్కోరు కేవలం 44 పరుగులు మాత్రమే. దీంతో భరత్ తప్పనిసరిగా భారీ ఇన్నింగ్స్ ఆడతాడని అంతా అనుకున్నారు. కానీ భరత్ మాత్రం తన వైఫల్యానని కొనసాగించాడు. వ్యక్తిగత స్కోరు 6 పరుగుల వద్ద లియాన్ బౌలింగ్లో పెవిలియన్ చేరాడు. స్వీప్ షాట్ ఆడేందుకు అతను ప్రయత్నించాడు. అతని షాట్ మిస్ అవడంతో ఎడ్జ్ తీసుకున్న బంతి గాల్లోకి లేచింది. దాన్ని స్టీవ్ స్మిత్ అద్భుతంగా పట్టేశాడు. దీంతో భరత్ మరోసారి నిరాశగా పెవిలియన్ చేరాడు. ఇంత మంది కీలకమైన ఆటగాళ్ల మధ్యలో అవకాశం రావడమే ఎక్కువ అయితే.. దాన్ని భరత్ ఇలా నేలపాలు చేయడంపై అభిమానులు మండపడుతున్నారు. భరత్ కన్నా మెరుగైన కీపర్ బ్యాటర్లు మన వద్ద చాలానే ఉన్నారని, వాళ్లందర్నీ కాదని ఇలాంటి ఫెయిల్యూర్కు అవకాశం ఇవ్వడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఇషాన్ కిషన్కు అవకాశం ఇవ్వొచ్చు కదా అంటున్నారు. కిషన్ వద్దని అనుకుంటే సంజూ శాంసన్ను జట్టులోకి తీసుకోవాలని ఫ్యాన్స్ అంటున్నారు. కిషన్, సంజూ వంటి ఆటగాళ్లను ఇలాంటి మ్యాచుల్లో ఆడించాలని డిమాండ్ చేస్తున్నారు.

ధోనీ కాదు.. ఐపీఎల్ బెస్ట్ కెప్టెన్ రోహిత్ శర్మనే: వీరేంద్ర సెహ్వాగ్

న్యూఢిల్లీ: ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్) అత్యుత్తమ సారథి రోహిత్ శర్మనేనని టీమిండియా మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ అన్నాడు.అప్కమింగ్ ఐపీఎల్ 2023 సీజన్ నేపథ్యంలో స్టార్ స్పోర్ట్స్ షోలో సహచర ఆటగాడు హర్భజన్ సింగ్తో కలిసి సెహ్వాగ్ మాట్లాడాడు. ఐపీఎల్లో అత్యుత్త సారథి ఎవరు అనే అంశంపై చర్చించాడు. ధోనీ కంటే రోహిత్ శర్మనే ఐపీఎల్ బెస్ట్ కెప్టెన్ అని సెహ్వాగ్ చెప్పగా.. హర్భజన్ సింగ్ మాత్రం తన ఓటు ధోనీకేనని స్పష్టం చేశాడు.

రోహితే నా బెస్ట్ కెప్టెన్..

ముందుగా సెహ్వాగ్ మాట్లాడుతూ.. తన అభిప్రాయం ప్రకారం రోహిత్ శర్మనే అత్యుత్తమ ఐపీఎల్ కెప్టెన్ అన్నాడు. రోహిత్ శర్మ ఎక్కువ ట్రోఫీలు గెలవడమే ఇందుకు కారణమని స్పష్టం చేశాడు. 'గణంకాలే అన్నీ చెబుతాయి. భారత జట్టుకు కెప్టెన్గా వ్యవహరించిన తర్వాత చెన్నై సూపర్ కింగ్స్ టీమ్కు ధోనీ కెప్టెన్గా మారాడు. అయితే రోహిత్ శర్మ మాత్రం ముంబై ఇండియన్స్ జట్టుతోనే కెప్టెన్గా ఎంపికయ్యాడు. ముంబై కెప్టెన్గా తన విజయ యాత్రను ప్రారంభించాడు. అందుకే అతను ఐపీఎల్ అత్యుత్తమ కెప్టెన్ అనేది నా అభిప్రాయం.' అని సెహ్వాగ్ చెప్పుకొచ్చాడు.

నా ఓటు ధోనీకే..

అయితే సెహ్వాగ్ వ్యాఖ్యలతో హర్భజన్ సింగ్ విభేదించాడు. ఐపీఎల్లో ఉత్తమ సారథిగా తన ఓటు మహేంద్ర సింగ్ ధోనీకేనని తెలిపాడు. 'నా అభిప్రాయం ప్రకారం ఐపీఎల్ అత్యుత్తమ కెప్టెన్ ధోనీనే. ఎందుకంటే ఆరంభం నుంచి అతను ఒకే ఫ్రాంచైజీకి ఆడుతున్నాడు. చెన్నై సూపర్ కింగ్స్ను విజయవంతమైన జట్టుగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించాడు. అతను జట్టును నడిపించిన తీరు కూడా అమోఘం. ఇతర కెప్టెన్లు కూడా బాగానే రాణిస్తున్నారు. టైటిళ్లు కూడా గెలుచుకుంటున్నారు. అయితే.. ఓవరాల్గా చూస్తే మాత్రం నా ఓటు కచ్చితంగా ధోనీకే'అని హర్భజన్ సింగ్ చెప్పుకొచ్చాడు.

రెండు జట్లలో ఆడాను..

ఐపీఎల్లో రోహిత్ శర్మ ఐదు ట్రోఫీలు గెలవగా.. ధోనీ సారథ్యంలో చెన్నై నాలుగు ట్రోఫీలు కైవసం చేసుకున్న విషయం తెలిసిందే. ఇక తాను రెండు జట్లలో ఆడానని, 10 ఏళ్లు ముంబై ఇండియన్స్కు ఆడటంతో అటు వైపే మనసు లాగుతున్నప్పటికీ.. చెన్నైతో రెండేళ్ల బంధంలో జట్టు నుంచి ఎంతో నేర్చుకున్నానని హర్భజన్ సింగ్ చెప్పుకొచ్చాడు. ఐపీఎల్ 2023 సీజన్కు సంబంధించిన షెడ్యూల్ను స్టార్ స్పోర్ట్స్ శుక్రవారం సాయంత్ర విడుదల చేసింది.

మార్చి 31 నుంచి ఐపీఎల్ 2023..

మార్చి 31న ప్రారంభం కానున్న భారత క్యాష్ రిచ్ లీగ్.. మే 28న ముగియనుంది. పాత పద్దతిలో హోమ్ అవే ఫార్మాట్లో ఐపీఎల్ 2023 సీజన్ను నిర్వహించనున్నారు. మొత్తం 70 మ్యాచ్లో 18 డబుల్ హెడర్స్ను షెడ్యూల్ చేశారు. ప్రతీ జట్టు సొంతమైదానంలో 7 మ్యాచ్లు.. అవే వేదికల్లో మరో 7 మ్యాచ్లు ఆడనున్నాయి. తొలి మ్యాచ్ డిఫెండింగ్ చాంపియన్ గుజరాత్ టైటాన్స్, మాజీ చాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్ మధ్య మార్చి 31న అహ్మదాబాద్ వేదికగా జరగనుంది. ఇక 10 జట్లను రెండు గ్రూప్లుగా విభజించారు. గ్రూప్-ఏలో ముంబై ఇండియన్స్, కోల్కతా నైట్రైడర్స్, రాజస్థాన్ రాయల్స్, లక్నో సూపర్ జెయింట్స్ గ్రూప్-ఏలో ఉండగా.. చెన్నై సూపర్ కింగ్స్, సన్రైజర్స్ హైదరాబాద్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు, పంజాబ్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్ గ్రూప్-బిలో ఉన్నాయి.

'రామబాణం'లా దూసుకొస్తున్న గోపీచంద్

ఆకట్టుకుంటున్న 'విక్కీస్ ఫస్ట్ యారో'

మహాశివరాత్రి కానుకగా 'రామబాణం' తొలి ప్రచార చిత్రం విడుదల

మాచో స్టార్ గోపీచంద్, డైరెక్టర్ శ్రీవాస్ కాంబినేషన్ లో 'లక్ష్యం', 'లౌక్యం' వంటి సూపర్ హిట్ల తర్వాత వస్తున్న హ్యాట్రిక్ ఫిల్మ్ 'రామబాణం'. వరుస సంచలన విజయాలతో దూసుకుపోతున్న ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ లో ఈ చిత్రం రూపొందుతోంది. టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిభొట్ల సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇందులో గోపీచంద్ సరసన నాయికగా డింపుల్ హయతి నటిస్తుండగా, జగపతి బాబు, కుష్బూ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. 'రామబాణం'లో విక్కీ అనే పవర్ పుల్ పాత్రలో గోపీచంద్ కనిపించనున్నారు. మహా శివరాత్రి కానుకగా శనివారం సాయంత్రం ఫస్ట్ లుక్ ని విడుదల చేశారు. 'విక్కీస్ ఫస్ట్ యారో' పేరుతో విడుదల చేసిన ప్రత్యేక వీడియో విశేషంగా ఆకట్టుకుంటోంది. కథానాయకుడిది రామబాణంలా దూసుకుపోయే స్వభావమని తెలిపేలా చేతికి బాణం లాకెట్ ధరించి అదిరిపోయే ఫైట్ తో గోపీచంద్ ఎంట్రీ ఇచ్చారు. ఆయనకు సరైన యాక్షన్ సినిమా పడితే ఏ రేంజ్ లో చెలరేగిపోతారో కేవలం కొన్ని సెకన్ల వీడియోతోనే చూపించారు దర్శకుడు శ్రీవాస్. అలా అని ఇది పూర్తి యాక్షన్ ఫిల్మ్ కాదు.. తమ గత చిత్రాల తరహాలో ఎంటర్టైన్మెంట్ కూడా ఉంటుందని తెలిపేలా కొసమెరుపుతో ముగించారు. చిన్నోడా అనే వాయిస్ రాగానే కథానాయకుడు సౌమ్యంగా అమృత నిలయంలోకి ప్రవేశించడం ఆకట్టుకుంది. వీడియోలో కథానాయకుడి పాత్రలో చూపించిన వ్యత్యాసానికి తగ్గట్లుగా మిక్కీ జే మేయర్ అందించిన నేపథ్య సంగీతం మెప్పించింది.

మనం సినిమా

మనసున్న ప్రతి మనిషికి నచ్చే సినిమా 'సార్'

- దర్శకుడు వెంకీ అట్లూరి

ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంయుక్తంగా తెలుగు, తమిళ భాషల్లో నిర్మించిన ద్విభాషా చిత్రం 'సార్'(తెలుగు)/ 'వాతి'(తమిళం). శ్రీకర స్టూడియోస్ సమర్పించిన ఈ చిత్రానికి సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మాతలు. స్టార్ యాక్టర్ ధనుష్, సంయుక్త మీనన్ జంటగా వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం ఫిబ్రవరి 17న విడుదలై విమర్శకుల ప్రశంసలు అందుకోవడంతో పాటు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. షో షోకి వసూళ్ళు పెంచుకుంటూ ఈ చిత్రం భారీ విజయం దిశగా దూసుకుపోతోంది. ఈ నేపథ్యంలో తాజాగా విలేకర్లతో ముచ్చటించిన దర్శకుడు వెంకీ అట్లూరి సినిమా విజయం పట్ల ఆనందం వ్యక్తం చేయడమే కాకుండా.. సినిమాకి సంబంధించిన మరిన్ని ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.

అలరించే మాస్ బీట్తో ఆకట్టుకుంటున్న 'రావణాసుర' 'ప్యార్ లోన పాగల్' సాంగ్

మాస్ మహారాజ రవితేజ ఇటీవల త్రినాధరావు నక్కిన దర్శకత్వంలో తెరకెక్కిన ధమాకా మూవీ ద్వారా ప్రేక్షకాభిమానుల ముందుకి వచ్చి పెద్ద సక్సెస్ అందుకున్న విషయం తెలిసిందే. శ్రీలీల హీరోయిన్ గా నటించిన ఈమూవీ రవితేజ కెరీర్ లో అత్యధిక కలెక్షన్ సొంతం చేసుకుంది. ఇక ప్రస్తుతం రవితేజ పాన్ ఇండియన్ మూవీ టైగర్ నాగేశ్వరరావు తో పాటు రావణాసుర అనే యాక్షన్ థ్రిల్లింగ్ మూవీ కూడా చేస్తున్నారు. సుధీర్ వర్మ తెరకెక్కిస్తున్న రావణాసుర మూవీని రవితేజ తో కలిసి అభిషేక్ నామా గ్రాండ్ లెవెల్లో నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ మూవీ నుండి రిలీజ్ అయిన ఫస్ట్ లుక్ టీజర్, థీమ్ సాంగ్ అందరినీ ఆకట్టుకోగా నేడు ఈ మూవీ నుండి ప్యార్ లోన పాగల్ అనే పల్లవితో సాగె మంచి మాస్ బీట్ సాంగ్ ని యూట్యూబ్ లో రిలీజ్ చేసారు మేకర్స్.రవితేజ స్వయంగా పాడిన ఈ సాంగ్ ని హర్షవర్ధన్ రామేశ్వర్ కంపోజ్ చేయగా కాసర్ల శ్యామ్ ఆకట్టుకునే లిరిక్స్ అందించారు. మంచి బీట్ తో ఆదరిపోయిన ఈ సాంగ్ కి యూత్ తో పాటు మాస్ రాజా ఫ్యాన్స్ నుండి మంచి రెస్పాన్స్ లభిస్తోంది. కాగా రావణాసుర మూవీలో అను ఇమ్మానుయేల్, దక్ష నాగర్కర్, ఫరియా అబ్దుల్లా, మేఘా ఆకాష్ హీరోయిన్స్ గా నటిస్తుండగా సుశాంత్, రావు రమేష్, మురళి శర్మ, సంపత్ రాజ్ తదితరులు ఇతర కీలక పాత్రలు చేస్తున్నారు. ఇక ఈ మూవీని అన్ని కార్యక్రమాలు ముగించి సమ్మర్ కానుకగా ఏప్రిల్ 7 న విడుదల చేయనున్నారు.

ప్రాజెక్ట్ కే రిలీజ్ డేట్ ఫిక్స్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా దీపికా పదుకొనె హీరోయిన్ గా దర్శకుడు నాగశ్విన్ తెరకెక్కిస్తున్న ఓ మాసివ్ పాన్ వరల్ సినిమా ప్రాజెక్ట్ కే కోసం అందరికీ తెలిసిందే. ప్రభాస్ ఇప్పటి వరకు చేసిన ఇప్పుడు చేస్తున్న సినిమాల్లో ఇదే భారీ బడ్జెట్ సినిమా. దీనితో ఈ సెన్సేషనల్ ప్రాజెక్ట్ పై స్పెషల్ అంచనాలు నెలకొనగా భారీ విజువల్స్ తో కూడిన ఈ సినిమాని అయితే ఓ స్కై ఫై ఫాంటసీ డ్రామాగా తెరకెక్కిస్తున్నారు. మరి ఈ సినిమాపై ఈరోజు చిత్ర యూనిట్ అయితే మహా శివరాత్రి కానుకగా రిలీజ్ డేట్ని అనౌన్స్ చేయడం కేజ్రీగా మారింది. మరి ఈ సినిమాని అయితే అప్పుడు ప్రభాస్ ఆదిపురుష్ కి లాక్ చేసిన జనవరి 12 నే రిలీజ్ చేస్తున్నట్టుగా మేకర్స్ తెలిపారు. అంటే వచ్చే ఏడాది 2024లో సంక్రాంతి కానుకగా ఈ అవైటెడ్ సినిమా వరల్ వైడ్ గా అనేక భాషల్లో పడనుంది. ఇక ఈ అనౌన్సమెంట్ పై రిలీజ్ చేసిన పోస్టర్ కూడా మంచి ఆసక్తిగా కనిపిస్తుండగా హాలీవుడ్ లెవెల్ ట్రీట్ ఈ సినిమా ఇస్తుందని అనిక్ చెప్పాలి. ఇక ఈ భారీ సినిమాలో బాలీవుడ్ బిగ్ బి అమితాబ్ కీలక పాత్రలో నటిస్తుండగా వైజయంతి మూవీస్ వారు ఈ సినిమాని నిర్మాణం వహిస్తున్నారు.

ఏజెంట్ నుంచి సాలిడ్ అప్డేట్

మన టాలీవుడ్ యంగ్ టాలెంటెడ్ హీరోస్ లో మంచి క్రేజ్ ఉన్న వారిలో అఖిల్ అక్కినేని కూడా ఒకరు. మరి అఖిల్ నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ భారీ యాక్షన్ థ్రిల్లర్ చిత్రం ఏజెంట్ కోసం వారు చాలా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మరి ఈ సినిమా నుంచి ఇప్పటివరకు వచ్చిన అప్డేట్ ప్రతీది మంచి ఎగ్జైటెడ్ గా మారాయి. ఇక ఇప్పుడు మేకర్స్ అయితే ఈ మహా శివ రాత్రి కానుకగా ఓ ఇంట్రెస్టింగ్ పోస్టర్ తో సాలిడ్ అప్డేట్ ని అందించారు. మరి సినిమా రిలీజ్ దగ్గరకి పడుతుండడంతో ఇక సినిమా నుంచి మ్యూజికల్ ట్రీట్ కి మేకర్స్ రంగం సిద్ధం చేస్తున్నారు. సినిమా నుంచి మ్యూజికల్ బ్లాస్ట్ అతి త్వరలోనే వస్తుంది అని కన్ఫర్మ్ చేశారు. అంటే మరికొన్ని రోజుల్లో ఏజెంట్ ఫస్ట్ సింగిల్ ని అయితే మనం వినబోతున్నాం అని చెప్పొచ్చు. ఇక ఈ సినిమాకి హిప్ హాప్ తమీజా సంగీతం అందించగా ఏకే ఎంటర్టైన్మెంట్స్ వారు భారీ బడ్జెట్ తో పాన్ ఇండియా లెవెల్లో నిర్మిస్తున్నారు అలాగే ఈ సినిమా ఈ ఏప్రిల్ 28న గ్రాండ్ గా రిలీజ్ కి రెడీ గా ఉంది.

సూర్య 42 టైటిల్ వచ్చేది అప్పుడే

కోలీవుడ్ వెర్సటైల్ హీరోస్ లో ఒకరైన స్టార్ హీరో సూర్య హీరోగా నటిస్తున్న లేటెస్ట్ భారీ పాన్ ఇండియా సినిమా కోసం తెలిసిందే. దర్శకుడు శివతో అయితే సూర్య తన కెరీర్ లో 42వ సినిమాని చేస్తున్నాడు. మరి దీనిని సూర్య కెరీర్ లోనే బిగ్గెస్ట్ ప్రాజెక్ట్ గా ప్లాన్ చేస్తుండగా ఈ మాసివ్ ప్రాజెక్ట్ షూటింగ్ ఇప్పుడు ఫుల్ స్వింగ్ లో నడుస్తుంది. మరి ఈ సినిమా షూటింగ్ కంటిన్యూ అవుతుండగా ఈ సినిమా టైటిల్కి సంబంధించి ఇప్పుడు ఇంట్రెస్టింగ్ బజ్ ఇప్ప